ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం, డిసెంబర్ 30, 2025 | సంపుటి - 22 | సంచిక 98 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## అమెరికాలో రోడ్డు ప్రమాదం

### గార్లకు చెందిన ఇద్దరు యువతుల దుర్మరణం



**మహబూబాబాద్, నినాదం:**

అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదం రెండు కుటుంబాల్లో విషాదం నింపింది. ఘాట్‌రోడ్డులో జరిగిన కారు ప్రమాదంలోఇద్దరు యువతులు దుర్మరణం చెందారు. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. తెలంగాణలోని మహబూబాబాద్ జిల్లా గార్లకు చెందిన పులఖండం మేఘనారాణి (25), ముల్కనూరుకు చెందిన కడియాల భావన (24) మూడేళ్ల క్రితం అమెరికా వెళ్లారు. అక్కడ ఎమ్మెస్ పూర్తిచేసి ప్రస్తుతం ఉద్యోగాన్వేషణలో ఉన్నారు.

2

## ఆరావాళిపై కమిటీ అధ్యయనానికి సుప్రీం ఆదేశం

### మౌంటెయిన్స్‌పై ఇచ్చిన ఉత్తర్వులపై స్టే



**న్యూఢిల్లీ, (నినాదం):**

ఆరావళి పర్వత శ్రేణుల్లో మైనింగ్ వివాదంపై సిజెఐ జస్టిస్ సూర్యకాంత నేతృత్వంలో సోమవారం విచారణ సందర్భంగా కీలక నిర్ణయం ప్రకటించింది. గతంలో ఇచ్చిన ఉత్తర్వులను వెనక్కు తీసుకుంది. ఇటీవల ఆరావళి కొండలకు ఆమోదించిన నిర్వచనాలకు సంబంధించిన కొన్ని వివరణలు అవసరమని సుప్రీం కోర్టు సోమవారం పేర్కొంది, అదే సమయంలో ఈ అంశంపై గత నెలలో జారీ చేసిన తీర్పుపై స్టే విధించింది.

2



## కుల్దీప్ సింగ్‌కు బెయిల్ రద్దు

### ఉన్నావ్ అత్యాచార కేసులో సుప్రీం ఉత్తర్వులు

**న్యూఢిల్లీ, (నినాదం):**



ఉన్నావ్ అత్యాచార కేసులో సుప్రీమ్ ధర్మాసనం కీలక నిర్ణయం తీసుకుంది. 2017లో దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ అత్యాచార కేసులో.. బీజేపీ బహిష్కృత నేత కుల్దీప్ సింగ్ సెంగార్‌కు ఢల్లీ హైకోర్టు ఇటీవల బెయిల్ మంజూరు చేసింది. దీన్ని సవాల్ చేస్తూ ఇద్దరు న్యాయవాదులు సుప్రీం కోర్టులో దాఖలు చేశారు. మరోవైపు ఇదే విషయమై.. సీబీఐ కూడా సర్వోన్న న్యాయ స్థానాన్ని ఆశ్రయిస్తూ స్పెషల్ లీవ్ పిటిషన్లు వేసింది. కుల్దీప్ బయటకు వస్తే కేసుపై ప్రభావం పడే అవకాశముందని సీబీఐ పేర్కొంది.

## 3న కొండగట్టుకు రానున్న పవన్ కళ్యాణ్

- ఏపీ డిప్యూటి సిఎం షెడ్యూల్ ఖరారు
- పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం



**జగిత్యాల, నినాదం:**

2

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టును సందర్శించనున్నారు. జనవరి మూడో తేదీన డిప్యూటీ సీఎం కొండగట్టుకు రానున్నారు.

# తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం

- హాజరైన సిఎం రేవంత్, విపక్షనేత కెసిఆర్
- కెసిఆర్‌కు నమస్కరించి ఆరోగ్యంపై సిఎం వాకబు
- కెసిఆర్‌ను కలిసి పలకరించిన మంత్రులు
- కెసిఆర్‌కు స్వాగతం పలికిన ఎమ్మెల్యేలు
- అసెంబ్లీ ముట్టడిని అడ్డుకున్న పోలీసులు

2

ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ముందుగా సంతాప తీర్మానాలు ప్రవేశ పెట్టారు. దివంగత నేత రాంరెడ్డి, దామోదర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొండా లక్ష్మా రెడ్డికి సభ సంతాపం ప్రకటించింది. మరోవైపు పెండిరగ్ బిల్లులు చెల్లించాలంటూ మాజీ సర్పంచ్‌లు అసెంబ్లీ ముట్టడికి యత్నించారు. వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అసెంబ్లీ ముట్టడికి మాజీ సర్పంచ్‌లు ముట్టడిస్తారనే సమాచారంతో ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టులు చేశారు. అలాగే అసెంబ్లీ పరిసర ప్రాంతాల్లో మూడంచెల భద్రత ఏర్పాటు చేశారు. దాదాపు వెయ్యి మంది సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

**హైదరాబాద్,డిసెంబర్ 29(నినాదం):**

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలకు సీఎం రేవంత్‌రెడ్డి, ప్రతిపక్ష నేత కేసీఆర్ తో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరయ్యారు. కేసీఆర్ వద్దకు రేవంత్‌రెడ్డి వెళ్లి బాగున్నారా అని పలకరించారు. ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేశారు. మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి, శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్, సీతక్క, ఎమ్మెల్యే నవీన్‌యాదవ్ ఆయనకు పలకరించి అభివాదం చేశారు. సంతాప తీర్మానాల అనంతరం కేసీఆర్ సభ నుంచి వెళ్లిపోయారు.జీహెచ్‌ఎంసీలో ఓఆర్ఆర్ పరిధిలోని మున్సిపాలిటీల విలీనం, జీహెచ్‌ఎంసీ పరిధి పెరిగినందున వార్డుల సంఖ్య 150 నుంచి 300కి పెంపు, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన తొలగింపు, తెలంగాణ జీఎస్టీ సవరణ, ఉద్యోగుల హేతుబద్ధీకరణ తదితర అంశాలకు చట్టబద్ధత కల్పించనున్నారు. తొలిరోజు సభ వాయిదా అనంతరం బీఏసీ సమావేశం నిర్వహించనున్నారు.



### కెసిఆర్ ఎందుకు వెల్లారో..ఆయననే అడగండి

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీ నుంచి ఎందుకు వెళ్లిపోయారో తెలీదని.. ఈ ప్రశ్న ఆయననే అడగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ లాబీలో మీడియా ప్రతినిధులకు సీఎం ఎదురుపడ్డారు. ఈ సందర్భంగా అసెంబ్లీ నుంచి కేసీఆర్ వెళ్లిపోవడంపై ముఖ్యమంత్రిని జర్నలిస్టులు ప్రశ్నించారు. అలాగే ప్రతిపక్ష నేత కేసీఆర్‌తో ఏం మాట్లాడారని వారు అడిగారు. దీనిపై సీఎం స్పందిస్తూ.. కేసీఆర్, తాను మాట్లాడుకున్నది మీకెందుకు చెబుతామని చమత్కరిస్తూ సమాధానం ఇచ్చారు.అంతే కాకుండా అసెంబ్లీకి వచ్చిన వెంటనే కేవలం 5 నిమిషాల్లోనే కేసీఆర్ ఎందుకు వెళ్లిపోయారో ఆయన్నే అడగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఇక.. అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో మంత్రులు, ప్రభుత్వ విప్‌లతో సీఎం రేవంత్ భేటీ అయ్యారు. అసెంబ్లీలో తమ స్టాటజ్రీపై నేతలకు ముఖ్యమంత్రి దిశానిర్దేశర చేయనున్నారు. మరికాసేపట్లో బీఏసీ సమావేశం జరుగనుంది. అసెంబ్లీ పనిదినాలను బీఏసీ ఖరారు చేయనుంది.



## ఎర్నాకుళం ఎక్స్‌ప్రెస్‌లో మంటలు

- సజీవదహనం అయిన చంద్రశేఖర్
- బ్యాగులో నోట్లకట్టలు, బంగారం లభ్యం
- పలు రైళ్ల రాకపోకల్లో ఆలస్యం

***అనకాపల్లి జిల్లా ఎలమంచిలి వద్ద ఎర్నాకుళం ఎక్స్‌ప్రెస్‌లో మంటలు చెలరేగాయి. ఈ నేపథ్యంలో విశాఖ నుంచి విజయవాడ వైపు వెళ్లే పలు రైళ్లతో పాటు విశాఖకు రావాల్సిన మరికొన్ని ఆలస్యంగా నడుస్తున్నాయి.***

5

## ఎపిలో తగ్గిన క్రైమ్ రేటు

- మహిళలకు రక్షణకు పెద్దపీట
- మత్తు పదార్థాల రవాణా, సెల్‌ఫోన్ల రికవరీలో పురోగతి
- సాంకేతిక పరిజ్ఞానంతో నేరాల అదుపునకు కృషి
- 2025 వార్షిక నేర నివేదిక విడుదలలో డిజిపి హరీష్ కుమార్

**అమరావతి, డిసెంబర్ 29(నినాదం):**

గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది ఏపీలో క్రైం రేటు బాగా తగ్గిందని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తెలిపారు. పోలీస్ శాఖ తీసుకున్న నిర్ణయాల వల్ల నేరాల సంఖ్య గణనీయంగా తగ్గిందన్నారు. 2025 సంవత్సరానికి గాను వార్షిక నేర నివేదికను సోమవారం ఏపీ డీజీపీ విడుదల చేశారు.

# ఫిరాయింపు ఎమ్మెల్యేలకు బీఆర్ఎస్‌లో డోర్స్ క్లోజ్

**తెలంగాణ తెచ్చిన నేతగా కెసిఆర్‌ను గౌరవించాలి | సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ**

- అందుకు ఎంపిటిసి, జడ్పిటిసిలపై వెనకడుగు
- ఆ ఎమ్మెల్యేలను పార్టీలోకి రానిచ్చే ప్రసక్తే లేదు..
- మీడియా చిట్‌చాట్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శ
- డబ్బుల కోసమే జీహెచ్ఎంసీ డీలిమిటేషన్
- అడ్డగోలుగా విభజించి పడేశారు : కెటిఆర్

2



**హైదరాబాద్,డిసెంబర్ 29(నినాదం):**

అసెంబ్లీ శీతాకాల సమావేశాల వేళ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఎటూ కాకుండా పోయారని విమర్శించారు. వారు ఏ పార్టీలో ఉన్నారో కూడా చెప్పుకోలేకపోతున్నారని అన్నారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు బీఆర్ఎస్‌లో డోర్స్ క్లోజ్ అయ్యాయని స్పష్టం చేశారు. ఫిరాయించిన ఎమ్మెల్యేల స్థానంలో కొత్తవారికి అవకాశమిస్తామని కేటీఆర్ తెలిపారు. గ్రౌండ్‌లో బీఆర్ఎస్‌కు మంచి పట్టు ఉందని అన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఎదురుదెబ్బ తగిలిందని పేర్కొన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు 40 శాతం ఫలితాలు వచ్చాయని గుర్తుచేశారు.

## పాలమూరుకు బీఆర్ఎస్ హయాంలో తీరని అన్యాయం

**సాగునీటి జలాలపై చర్చలో మండిపడ్డ మంత్రి ఉత్తమ్**

- పాలమూరు 'రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో నిర్లక్ష్యం
- డీపీఆర్ ఆమోదం పొందకముందే రూ. 20,641 కోట్లు ఖర్చు
- పైగా 90శాతం పనులు పూర్తయ్యాయనే దుష్ప్రచారం


2



## యువ ఫిల్మ్ మేకర్ల చేతుల్లో సంక్షేమ పథకాలు

- ప్రతి గడపకు చేరేలా బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్'
- అవార్డుల ప్రదానోత్సవంలో మంత్రి కోమటిరెడ్డి

# ఏపీలో 28 జిల్లాలు..



## జిల్లాల పునర్విభజనకు కేబినేట్ ఆమోదం

- మదనపల్లె కొత్త జిల్లాలో రాయచోటి విలీనం
- రాజంపేటను కడప జిల్లాకు కేటాయింపు
- రైల్వే కోడూరును తిరుపతి జిల్లాకు కేటాయింపు
- గూడూరును తిరుపతి నుంచి నెల్లూరులో విలీనం
- రాయచోటి మార్పుపై కన్నీరు పెట్టుకున్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి

**కొత్తగా మదనపల్లె, మార్కాపురం, రంపచోడవరం జిల్లాలు**



2 5 వివరాలు

## ప్రజాభీష్టం మేరకే జిల్లాల్లో మార్పులు, చేర్పులు

- 17 జిల్లాల్లో కొన్ని మార్పులు చేసినట్లు వెల్లడి
- సాంఘిక సంక్షేమ శాఖలో రుణ గ్రహీతలకు ఉపశమనం
- ప్రభుత్వ కార్యాలయాల్లో స్మార్ట్ మీటర్ల ఏర్పాటు
- రాజముద్రతో 21.8 లక్షల పాస్‌బుక్‌లు పంపిణీ
- కేబినేట్ నిర్ణయాలను వెల్లడించిన మంత్రులు

**అమరావతి,డిసెంబర్ 29(నినాదం):**

ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు జిల్లాల ఏర్పాటులో మార్పులు, చేర్పులు చేసినట్లు మంత్రులు తెలిపారు.క్యాబినెట్‌లో 24 అంశాలను చర్చించి ఆమోదం తెలిపినట్లు ఆంధ్రప్రదేశ్ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయాలను మంత్రులు నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ తో కలిసి అనగాని వెల్లడించారు.

## అమెరికాలో రోడ్డు ప్రమాదం

మేఘన, భావన సహా మొత్తం 8 మంది స్నేహితులు రెండు కార్లలో కాలి ఫోర్నియాలో టూర్‌కి బయల్దేరారు. ఈ క్రమంలో అలబామా హిల్స్ రోడ్డులో మలుపు వద్ద మేఘన, భావన ప్రయాణిస్తున్న కారు లోయలో పడిపోయింది. దీంతో వారిద్దరూ మృతిచెందారు. అమెరికా కాలమానం ప్రకారం ఆదివారం సాయంత్రం 4 గంటలకు ఈ ప్రమాదం చోటుచేసు కుంది. యువతుల మృతితో వారి కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది.

## ఆరావళిపై కమిటీ అధ్యయనానికి సుప్రీం ఆదేశం

గతంలో అధికారులతో కూడిన కమిటీ చేసిన సిఫార్సుల పర్యావరణ ప్రభావాన్ని అధ్యయనం చేయడానికి నిపుణుల కమిటీ ఏర్పాటు చేస్తామని కోర్టు పేర్కొంది. ఆరావళి కొండల నిర్వచనంపై దాఖలైన సమస్యపై సుమోటో కేసులో కోర్టు ఈ ఉత్తర్వులు జారీ చేసింది. 100 మీటర్లలోపు ఎత్తు ఉన్న ఆరావళి పర్వతాల వద్ద మైనింగ్‌కు గతంలో అనుమతులు ఇచ్చింది సుప్రీంకోర్టు. తాజాగా గతంలో ఇచ్చిన ఆదేశా లపై స్టే విధిస్తూ నేడు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. పర్యావరణపరంగా పలు రాష్ట్రాలకు రక్షణ కవచంగా ఉన్న ఆరావళి పర్వతాలపై కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిర్వచనానికి సుప్రీంకోర్టు ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. అయితే ఈ కొత్త నిర్వచనం జాతీయస్థాయిలో దుమారం రేపుతోంది. ఈ క్రమంలో తాజాగా సుప్రీంకోర్టు స్పందించింది. గత నెల తాను ఇచ్చిన ఆదేశాలను సోమవారం నిలిపివేసింది. 'కోర్టు ఆదేశాలు, కమిటీ సిఫార్సులు నిలిపివేయడం అవసరమని మేం భావిస్తున్నాం. కొత్త కమిటీ ఏర్పాటయ్యేవరకు ఈ స్టే అమల్లో ఉంటుంది' అని ధర్మాసనం పేర్కొంది. కొత్త నిపుణుల బృందాన్ని ఏర్పాటుచేయాలని ఆదేశించడంతో పాటు కేంద్ర ప్రభుత్వం, సంబంధిత రాష్ట్రాలకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను జనవరి 21కి వాయిదా వేసింది.దేశంలోనే అతిపురాతన పర్వతశ్రేణి ఆరావళి. ఇక్కడ అక్రమంగా పొందిన అనుమతులతో అడ్డగోలుగా మైనింగ్ జరుగుతోందని ఎప్పటి నుండో ఆందోళన ఉంది. ఇలాంటి సమయంలో 100 మీటర్లు... అంటే 328 అడుగుల కంటే ఎక్కువ ఎత్తున్నవి మాత్రమే పర్వతాలంటూ కేంద్రం కొత్త నిర్వచనం చెప్పింది. 100 మీటర్ల కంటే తక్కువ ఎత్తులో ఉన్న కొండల్లో మైనింగ్‌కు అనుమతించింది. దీనివల్ల హరియాణా, రాజస్థాన్, గుజరాత్, ఢిల్లీకి ముప్పు తప్పదని పర్యావరణవేత్తలు హెచ్చరి స్తున్నారు. ఈ నేపథ్యంలో ఆరావళి పర్వత శ్రేణులు ఉన్న రాష్ట్రాలు కొత్తగా మైనింగ్ లీజులేవీ ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం ఇటీవల నిషేధం విధించింది. గుజరాత్ నుంచి జాతీయ రాజధాని ప్రాంతం (ఎన్సీఆర్) వరకూ విస్తరించి ఉన్న ఆరావళి పర్వత శ్రేణుల సమగ్రతను పరిరక్షిం చేందుకు, గనుల అక్రమ తవ్వకాలను అడ్డుకునేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్న సంగతి తెలిసిందే. విచారణ సందర్భంగా తాత్కాలిక దరఖాస్తుదారుల ప్రవర్తనపై సీజేఐ తీవ్ర అసంతృప్తి చెందారు. ఆరావళి పర్వతాలపై క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని, పర్యావరణ ముప్పుకు పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని కమిటీకి సూచించింది. ఈ కేసును జనవరి 21న వివరణాత్మకంగా విచారణ చేపట్టాలని కోర్టు ఆదేశించింది. కేంద్ర ప్రభుత్వం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు.

## కుల్దీప్ సింగ్‌కు బెయిల్ రద్దు

ఈ వ్యాజ్యంపై సీజేఐ సూర్యకాంత్, న్యాయమూర్తులు జేకే.మహేశ్వరి, జస్టిస్ అగస్టీన్‌లతో కూడిన త్రిసభ్య ధర్మాసనం.. సోమవారం విచారణ చేపట్టింది. బాధితురాలి భద్రతకు సంబంధించిన అంశాలతో సీబీఐ ప్రస్తావించిన అంశాలను ధర్మాసనం పరిశీలించింది. ఈ మేరకు ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పు ఉత్తర్వులను నిలిపివేయడంతో పాటు నిందితుడు కుల్దీప్ సెంగార్‌కు నోటీసులు జారీ చేసింది. బెయిల్ రద్దు పిటిషన్‌పై నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని సెంగార్‌ను ఆదేశించింది. ఉత్తర్ ప్రదేశ్‌లోని ఉన్నావ్ జిల్లాలో 2017లో 17ఏళ్ల ఓ బాలికపై సామూహిక అత్యాచారం జరిగింది. మాజీ ఎమ్మెల్యే, నాటి బీజేపీ నేత కుల్దీప్ సెంగార్ ఈ కేసులో ప్రధాన నిందితుడిగా తేలాడు. అయితే.. ఈ కేసు విచారణలో నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. 2018లో ఈ కేసును సీబీఐ విచారణ చేపట్టింది. ఆ తర్వాత యూపీ ట్రయల్ కోర్టు, ఢిల్లీ కోర్టులకు మారింది. 2019 డిసెంబర్‌లో కుల్దీప్ దోషిగా తేలడంతో అతనిపై జీవితఖైదు విధించింది న్యాయస్థానం. అయితే.. తాజాగా ఈ కేసులో అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. సెంగార్‌కు పోక్సో చట్టం వర్తించదని.. ఢిల్లీ హైకోర్టు ఇటీవల షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది.

## యువ ఫిల్మ్ మేకర్ల చేతుల్లో సంక్షేమ పథకాలు

**హైదరాబాద్, నినాదం:**

ఇవాళ తెలంగాణ గర్వించదగ్గ రోజు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని 'ప్రజా ప్రభుత్వం' దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఒక అద్భుతమైన ప్రయోగానికి శ్రీకారం చుట్టిందని సినిమాటోగ్రఫీ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి గడపకూ ఎలా చేరుతున్నాయో ప్రపంచానికి చాటిచెప్పే బాధ్యతను మన యువ ఫిల్మ్ మేకర్ల చేతుల్లో పెట్టాం అన్నారు.తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నిర్వహించిన ఈ 'బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్' కేవలం ఒక పోటీ మాత్రమే కాదు.. ఇది మన యువత మేధస్సుకు, సృజనాత్మకతకు ఒక గొప్ప వేదికన్నారు. రాష్ట్రం నలుమూలల నుండి, ముఖ్యంగా మారుమూల గ్రామాల నుండి వచ్చిన ఎంట్రీలను చూస్తుంటే నాకు చాలా సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్' అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం సోమవారం రవీంద్ర భారతిలో అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి... రాష్ట్ర టూరిజం, కల్చరర్,ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై విజేతలను ప్రకటించి,అవార్డులు ప్రదానం చేశారు. మొదటి బహుమతి 3లక్షలు,రెండో బహుమతి 2లక్షలు,మూడో బహుమతి 1లక్ష.. షార్ట్ ఫిల్మ్,బతుకమ్మ వీడియో విభాగాలకు వేరు వేరుగా నగదు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ మీరంతా ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య ఒక చైతన్యవంతమైన వారధిలా నిలిచారు. పల్లెల్లో ఉన్న అపారమైన ప్రతిభను ఈ వేదిక ద్వారా ప్రపంచానికి పరిచయం చేయడం సినిమాటోగ్రఫీ మంత్రిగా నాకు ఎంతో గర్వకారణం. ఈ పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్క యంగ్ ఫిల్మ్ మేకర్ కు నా హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నాను. గెలుపొందిన విజేతలకు నా ప్రత్యేక శుభాకాంక్షలు. మీ ప్రయాణం ఇక్కడితో ఆగిపోకూడదు.. తెలంగాణ భవిష్యత్తును మీ కళాత్మక దృష్టితో మరింత గొప్పగా తీర్చిదిద్దాలని కోరుకుంటున్నానని మంత్రి పేర్కొన్నారు. తాను గతంలో దిల్ రాజు నిర్మించిన బలగం సినిమా చూసాను.. ఇటీవల వచ్చిన 'దండోరా' సినిమా చూసాను..సమాజానికి మంచి మెసేజ్ ఇచ్చేలా,హృదయానికి దగ్గరయ్యే విధంగా ఉన్నాయి అని అన్నారు. అదేవిధంగా తెలంగాణలో సినిమాలు తీసుకోవడానికి లోకేషన్స్ పరంగా కూడా టూరిజం డెవలప్మెంట్ చేస్తున్నామని, దక్షిణకాశీగా పేరుగాంచిన శ్రీశైలం మల్లన్న దర్శనానికి ఘాట్ రోడ్డు,అటవీ మార్గాన వెళ్లే బాధలు తప్పించేందుకు 8వేల కోట్లతో మన్ననూర్ `శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తున్నాం. ఇది సినిమా, షార్ట్ ఫిలిమ్స్ కు మంచి లొకేషన్ అవుతుంది' అని అన్నారు. కార్యక్రమంలో ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు, :ఎఫ్‌డిసి చైర్మన్ సీహెచ్.ప్రియాంక,దర్శకులు హరీష్ శంకర్,తనికెళ్ళ భరణి,దశరథ్,రాహుల్ సిప్లిగంజ్,అశోక్ కుమార్,శ్రీలక్ష్మి ,పీ.జీ. విందా,మంగ్లీ,సంగీత దర్శకుడు చరణ్ అర్జున్ తోపాటు పెద్ద సంఖ్యలో యువ దర్శకులు, కళాకారులు, సినీ ప్రముఖులు, అధికారులు పాల్గొన్నారు.



# అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం

శాసనసభ, మండలి ఎన్నిరోజులపాటు నిర్వహించాలనే దానిపై నిర్ణయం తీసుకోనున్నారు. మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అసెంబ్లీ నుంచి వెళ్లిపోయారు. సభ ప్రారంభమైన ఐదు నిమిషాల్లోనే బీఆర్ఎస్ అధినేత తిరుగుపయనం అయ్యారు. సంతాప తీర్మానాలు ముగిసిన వెంటనే కేసీఆర్ అసెంబ్లీ నుంచి వెళ్లిపోయారు. కాగా.. కేసీఆర్ సోమవారం ఉదయం నందినగర్‌లోని నివాసం నుంచి అసెంబ్లీకి చేరుకున్నారు. ఈ సందర్భంగా మాజీ సీఎంకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు. ఆపై కేసీఆర్‌ను ఎమ్మెల్యేలు సభలోకి తీసుకెళ్లారు. కేసీఆర్ వెళ్లిన కాసేపటికే తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. మిగతా సభ్యులు అందరికంటే ముందుగానే కేసీఆర్ వెళ్లి తన చైర్‌లో కూర్చున్నారు. సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ హాల్లోకి రాగానే కేసీఆర్ దగ్గరికి వెళ్లి కరచాలనం చేశారు. అలాగే సీఎం తర్వాత మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా కేసీఆర్ దగ్గరికి వెళ్లి కరచాలనం చేశారు. ఆపై సభ ప్రారంభం కాగానే కొద్దిసేపు మాత్రమే సభలో ఉన్నారు కేసీఆర్. తర్వాత మాజీ మంత్రి హరీష్ రావుతో పాటు బయటికి వచ్చారు. అనంతరం అసెంబ్లీ నుంచి తిరిగి నందినగర్ నివాసానికి గులాబీ బాస్ వెళ్లిపోయారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా కేసీఆర్ దగ్గరకు వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కేసీఆర్ దగ్గరికి వెళ్ళి బాగున్నారా అని సీఎం పలకరించగా.. తిరిగి బాగున్నాను అంటూ రేవంత్‌కు కేసీఆర్ సమాధానం ఇచ్చారు. అలాగే కేసీఆర్‌ను మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్‌లు బీర్ల ఐలయ్య, ఆది శ్రీనివాస్ పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, సీపీఐ ఎమ్మెల్యే కునమనేని సాంబశివరావు కలిసి కరచాలనం చేశారు. దక్షిణ తెలంగాణకు జీవనాడి అయిన పాలమూరు`రంగారెడ్డి ప్రాజెక్టు గురించి అసెంబ్లీలో ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని, అవసరమైతే పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వాలని ప్రధాన ప్రతిపక్షం డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో అధికార పక్షం అప్రమత్తమైనట్టు తెలిసింది. సాగునీటిపై షార్ట్ డిస్కషన్‌ను అనుమతించి సాధ్యమైనంత వరకు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరణతోనే నెట్టుకురావాలని నిర్ణయించినట్టు తెలిసింది. అసెంబ్లీ సమావేశాలను ఎక్కువ రోజులు సాగదీయకుండా రెండు, మూడు రోజుల్లోనే ముగించాలనే నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం. ఇదిలా ఉండగా, అసెంబ్లీ చరిత్రలో మొదటిసారిగా జ్యుడీషియరీ క్యాడర్ నుంచి వచ్చిన అధికారి ఆర్ తిరుపతి అసెంబ్లీ కార్యదర్శి హోదాలో శాసనసభను నడిపించబోవడం విశేషం. ఇప్పటి వరకు అసెంబ్లీ క్యాడర్ అధికారులే ఈ బాధ్యత నిర్వర్తించేవారు.

## 3న కొడగట్టుకు రానున్న పవన్ కళ్యాణ్

ఆయన కొండగట్టు ఆంజనేయస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఈ మేరకు పవన్ కళ్యాణ్ పర్యటన షెడ్యూల్ ఖరారైంది. తన పర్యటనలో భాగంగా కొండగట్టులో ఆలయ అభివృద్ధికి సంబంధించి కీలక కార్యక్రమాలను ఆయన చేపట్టనున్నారు. టీటీడీ నిధులతో సుమారు రూ.35 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు పవన్ కళ్యాణ్ శంకుస్థాపన చేయనున్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలు ఆలయ మౌలిక వసతులు, భక్తుల సౌకర్యాలను మరింత మెరుగుపరచే దిశగా ఉండనున్నాయి. కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయానికి పవన్ కళ్యాణ్‌కు ప్రత్యేక అనుబంధం ఉంది. గతంలో ఏపీ రాజకీయాలకు సంబంధించి ఎన్డీఏ కూటమి పార్టీలతో పొత్తు పెట్టుకుంటున్నట్లు పవన్ కళ్యాణ్ ఇదే ఆలయం నుంచి ప్రకటన చేశారు. ఇప్పుడు పవన్ కళ్యాణ్ కొండగట్టు అంజన్న ఆలయానికి వస్తుండటంతో రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఏపీలో సార్వత్రిక ఎన్నికల్లో కూటమి భారీ విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే కొండగట్టుకు వచ్చి అంజన్న స్వామిని దర్శించుకోవడం పవన్ కళ్యాణ్ విశేషంగా భావిస్తున్నారు.


**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** (SHRIRAM Finance)

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్స్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**డిమాండ్ నోటీసు**

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇంతకుముందు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, అనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది)** నుండి రుణగ్రహీతలు/హామీదారులు పొందిన రుణ సహాయము పొందియున్నారు. మేము తెలియజేయడమేమనగా రుణ సహాయము పొందినప్పటికీ రుణము యొక్క అసలు మరియు వడ్డీ చెల్లించవలసిన తేదీల ప్రకారం చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిరర్థక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత వ్యక్తులకు దిగువ తెలిపిన తేదీలతో డిమాండ్ నోటీసు జారీ చేస్తూ **SARFAESI యాక్ట్, 2002లోని** సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/ హామీదారులు/తనఖాదారులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా ఒప్పంద రేటు ప్రకారం చెల్లింపు తేదీ వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము, వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొదలగు వాటితో నోటీసులో తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీతో సహా క్రింద తెలియజేయసిన విధంగా చెల్లించవలసిందిగా కోరియున్నారు. సదరు నోటీసు వారి ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా మాకు తిరిగి వచ్చినందున వాటినే బహిరంగ నోటీసు రూపంలో ప్రచురించడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు | ఎన్‌పిఎ తేదీ: 30.11.2014 | డిమాండ్ నోటీసు తేదీ: 05.12.2025 |
| --- | --- | --- |
| **(1) కైతెపల్లి సరళ కుమారి, భర్త కె. శ్యామ్ సుందర్,** వయస్సు 44 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, ఓ/ఒ. "మెస్సర్స్ న్యూ రుచి ఫుడ్స్" ఇంటి నెం. 1-7-1/39/ఎ, టెంపుల్ అల్వాల్, సికింద్రాబాద్-500010, నివాసం: ఇంటి నెం. 1-8-81/టి-7, ఫ్లాట్ నెం. ఎస్-7, ఈశ్వరి అపార్ట్‌మెంట్స్, అల్వాల్, సికింద్రాబాద్-500015, ఫోన్: 9505459404. **(2) కె. శ్యామ్ సుందర్ తండ్రి కె. మాణిక్య రావు,** వయస్సు 52 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, ఓ/ఒ. "మెస్సర్స్ న్యూ రుచి ఫుడ్స్" ఇంటి నెం. 1-7-1/39/ఎ, టెంపుల్ అల్వాల్, సికింద్రాబాద్-500010, నివాసం: ఇంటి నెం. 1-8-81/టి-7, ఫ్లాట్ నెం. ఎస్-7, ఈశ్వరి అపార్ట్‌మెంట్స్, అల్వాల్, సికింద్రాబాద్-500015, ఫోన్: 9885296602. **(3) జి. గణేష్ బాబు తండ్రి కోటేశ్వర రావు,** వయస్సు 49 సంవత్సరాలు, వృత్తి: హోదా: టెక్నీషియన్, హెచ్‌బిఎల్ పవర్ సిస్టమ్స్ లిమిటెడ్, నందిగావ్ (గ్రా॥), కొత్తూర్ (మం॥), మహబూబ్‌నగర్ జిల్లా, నివాసం: ఇంటి నెం. 15/2, సరస్వతి నగర్ కాలనీ, లోతుకుంట, సికింద్రాబాద్-500010, ఫోన్: 9391190092 ....రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారులు/చట్టబద్ధవారసులు | రావలసిన బకాయి మొత్తం రూ. 41,16,793/- (రూపాయలు నలభై ఒక్క లక్షల పదహారు వేల ఏడు వందల తొంభై మూడు మాత్రమే) | రుణము మొత్తం రూ. 6,00,000/- |

**KRKHATF1311300001 - స్థిరాస్తి యొక్క వివరణ:** రంగారెడ్డి జిల్లా, మల్కాజ్‌గిరి మం॥, అల్వాల్ సర్కిల్, జిహెచ్‌ఎంసి క్రింద టెంపుల్ అల్వాల్ వద్ద సర్వే నెం. 175 లో 1400 చ॥గ॥లలో 43.75 చ॥గ॥లు లేదా 36.75 చ॥మీ॥ల భూమి అవిభాజ్యవాటా కలిగి 730 చ॥అ॥ల ఫ్లింత్ ఏరియా విస్తీర్ణముతో ఈశ్వరి అపార్ట్‌మెంట్ అను పేరు గల భవనములోని 2వ అంతస్తులో ఉన్న ఫ్లాట్ నెం. 7 మున్సిపల్ నెం. 1-8-81/టి-7 (పాత నెం. 1-8-81) యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** ఖాళీ స్థలం, **పడమర:** ఫ్లాట్ నెం. 6, **ఉత్తరం:** ఫ్లాట్ నెం. 5 మరియు కోర్ట్ యార్డు, **దక్షిణం:** ఫ్లాట్ నెం. 6 మరియు కామన్ ప్యాసేజ్.

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్య వడ్డీ మరియు వర్తించు చార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహ-రుణగ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులు (ఏదైతే వర్తించునో అది)ను నోటీసు ద్వారా కోరడమైనది. విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును.

**సదరు చట్టములోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం, లీజు లేదా ఇతరత్రా ద్వారా బదిలీ చేయుట నుండి రుణగ్రహీతలను నిషేధించడమైనది.**

తేదీ: 29.12.2025
ప్రదేశం: అల్వాల్

అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్


# పాలమూరుకు బీఆర్ఎస్ హయాంలో తీరని అన్యాయం

**హైదరాబాద్,డిసెంబర్ 29(నినాదం):**



పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన తీరుపై రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు బీఆర్ఎస్ హయాంలో తీరని అన్యాయం జరిగిందని, ఇప్పుడు తమ ప్రభుత్వంపై బురద జల్లడం దుర్మార్గమని ఆయన మండిపడ్డారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సాగునీటి జలాలపై చర్చ జరిగింది. చర్చలో భాగంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడారు. ప్రాజెక్టు నిర్మాణంలో బీఆర్ఎస్ ప్రభుత్వ చేతకానితనాన్ని మంత్రి ఎండగట్టారు. 2015లో ఈ ప్రాజెక్టు కోసం జీవో జారీ చేసినప్పటికీ, కేంద్ర జల సంఘానికి డీపీఆర్ సమర్పించడానికి నాటి ప్రభుత్వానికి ఏడేళ్ల మూడు నెలల సమయం పట్టిందని ఎద్దేవా చేశారు. ఆశ్చర్యకరంగా, డీపీఆర్ ఆమోదం పొందకముందే రూ. 20,641 కోట్లు ఖర్చు చేశారని, ఇది వారి పాలనలోని అస్తవ్యస్త విధానాలకు నిదర్శనమని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం లక్ష కోట్లు ఖర్చు పెట్టి, దాని సామర్థ్యాన్ని 2 టీఎంసీల నుంచి 3 టీఎంసీలకు పెంచిన కేసీఆర్.. పాలమూరు రంగారెడ్డి విషయంలో మాత్రం వివక్ష చూపారని ఉత్తమ్ ఆరోపించారు. పాలమూరు సామర్థ్యాన్ని 2 టీఎంసీల నుంచి 1 టీఎంసీకి తగ్గించారని దుయ్యబట్టారు. అంతేకాకుండా, ప్రాజెక్టు పనులను ఉద్దేశపూర్వకంగానే నెమ్మదిగా చేయాలని నాటి రాజకీయ పెద్దలు అధికారులకు ఆదేశాలు ఇచ్చారని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం దిగిపోయే నాటికి 90 శాతం పనులు పూర్తయ్యాయని ఆ పార్టీ నేతలు చేస్తున్న ప్రచారాన్ని మంత్రి ఖండిరచారు. అసలు ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 70,000 కోట్లకు పైగా ఉంటే, బీఆర్ఎస్ హయాంలో జరిగింది కేవలం రూ. 27,000 కోట్ల పనులు మాత్రమే. ఇది 90 శాతం ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించారు. పెండిరగ్ ప్రాజెక్టులైన కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా వంటి వాటిని కూడా తొమ్మిదిన్నరేళ్లలో పూర్తి చేయలేకపోయారని విమర్శించారు. బీఆర్ఎస్ ఎన్ని ఆటంకాలు సృష్టించినా, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును తమ ప్రభుత్వం 90 టీఎంసీల సామర్థ్యంతోనే పూర్తి చేసి తీరుతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఇప్పటి వరకు తాము అధికారంలోకి వచ్చాక 11 పంపుల ఇన్‌స్టాలేషన్ పూర్తి చేశామని, ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసేందుకు కృతనిశ్చయంతో ఉన్నామని వెల్లడిరచారు. ఈ నేపథ్యంలో మాజీమంత్రి హరీశ్‌రావుపై మంత్రి ఉత్తమ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హరీశ్‌రావు దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఇరిగేషన్‌లో తానే మాస్టర్‌నని ఆయన అనుకుంటున్నారని విమర్శించారు. హరీశ్‌రావుకు అంత అహంకారం ఎందుకని ప్రశ్నించారు. ఎవరి హయాంలో ఏం జరిగిందో అంతా బయటపెడతామని స్పష్టం చేశారు. కృష్ణా జలాల్లో తాము 90టీఎంసీలు డిమాండ్ చేశామని చెప్పుకొచ్చారు. తాము 45 టీఎంసీలు మాత్రమే అడిగామని హరీశ్‌రావు దుష్ప్రచారం చేశారని ఫైర్ అయ్యారు. అబద్ధాల పునాదులపై బీఆర్ఎస్ బతుకుతోందని ఎద్దేవా చేశారు. ఒక అబద్ధాన్ని పదే పదే చెబుతూ.. అదే నిజం అవుతుందనుకుంటున్నారని మండిపడ్డారు. సీడబ్ల్యూసీకి రాసిన లేఖలో ఓ పేరాగ్రాఫ్‌ను అవుటాఫ్ కాంటెక్స్ట్ తీసుకొస్తున్నారని చెప్పుకొచ్చారు. తెలంగాణకు అన్యాయం జరిగేలా తానెందుకు లేఖ రాస్తానని ప్రశ్నించారు. సాగునీటి జలాలపై డీపీఆర్‌ను కేంద్రానికి పంపడానికి ఏడేళ్ల సమయం ఎందుకు తీసుకున్నారని ప్రశ్నల వర్షం కురిపించారు. డీపీఆర్ పంపే సమయానికి రూ.21 వేల కోట్లు ఖర్చు చేశారని చెప్పుకొచ్చారు. ఉమ్మడి పాలమూరు, నల్లగొండ, ఖమ్మం జిల్లాలకు..అన్యాయం చేస్తున్నామంటూ బీఆర్ఎస్ నేతలు గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు.

## ఫిరాయింపు ఎమ్మెల్యేలకు

# బీఆర్ఎస్‌లో డోర్స్ క్లోజ్

**మొదటిపేజీ తరువాయి**

పాలమూరు`రంగారెడ్డి విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి రంధ్రాన్వేషణ వల్ల రాష్ట్రానికే నష్టమని కేటీఆర్ అన్నారు. అనుమతులు దృష్టిలో ఉంచుకుని తాగునీటి పేరుతో పనులు చేశామని చెప్పారు. కేసీఆర్ చిత్త శుద్ధిని కాళేశ్వరం విషయంలో చూడాలన్నారు. మీడియాతో ఇష్టాగోష్ఠిలో కేటీఆర్ మాట్లాడారు. రేవంత్‌రెడ్డి దోపిడీని అడుగడుగునా అడ్డుకుంటున్నందుకే దూషిస్తున్నారు. ఆయన తిట్లు నాకు దీవెనలు. నన్ను తిడితే పడతాను కానీ.. కేసీఆర్‌ను అంటే ఊరుకునేది లేదు. ఆయనకు మంచి పేరు వస్తుందనే పాలమూరు`రంగారెడ్డి పనులు చేయట్లేదు. కాల్వల కోసం పిలిచిన టెండర్లను రేవంత్ ప్రభుత్వం రద్దు చేసింది. గోదావరిలో నీటి హక్కుల కోసమే కాళేశ్వరం అదనపు టీఎంసీ పనులను కేసీఆర్ చేపట్టారని కేటీఆర్ అన్నారు. పార్టీని వదిలి వెళ్లిన నేతలను మళ్లీ తీసుకోవాల్సిన అవసరం లేదన్నది తన అభిప్రాయమని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఆర్ఎస్‌ను కాదని భాజపాలోకి వెళ్లిన నేతల నియోజకవర్గాల్లో ఎన్ని సర్పంచ్ స్థానాలు గెలిచారో చూశాం కదా! నేతల బలం లేకున్నా మా కార్యకర్తలు సర్పంచ్‌లను గెలిపించుకున్నారు. 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారని న్యాయస్థానంలో పోరాడుతున్నాం.. వారితో మాకేం సంబంధం?వారి విషయంలో సీఎం మాటలు విడ్డూరంగా ఉన్నాయి. అసెంబ్లీ ఎన్నికల నాటికి, సర్పంచ్ ఎన్నికల నాటికి పరిస్థితులు చాలా మారాయి. అందుకే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెట్టడం లేదు. ఫైనాన్స్ కమిషన్ నిధుల కోసమే తప్పనిసరి పరిస్థితుల్లో మున్సిపల్ ఎన్నికలు అంటున్నారు. ప్రజల్లో ప్రభుత్వ పరిస్థితి బాగోలేదు. కడియం నా గురించి ఏం మాట్లాడతారు? వాస్తవాలు దాచలేరు కదా! పోచారం ఈ వయసులో ఏం సాధించారు? గౌరవం నిలబెట్టుకోవాలి కదా అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. మాజీ సీఎం కేసీఆర్‌ను సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో పలకరించడంపై కేటీఆర్ స్పందించారు. తెలంగాణ తెచ్చిన నాయకుడిగా కేసీఆర్ పట్ల తెలంగాణలో ఉన్న ప్రతి ఒక్కరికి గౌరవం ఉంది. ముఖ్యమంత్రి సభలో కేసీఆర్‌ను కలిసేంత సంస్కారం ఉంటే చాలు. ఇదే సంస్కారం బయట మాటల్లో ఉంటే బాగుంటుంది. రాజకీయ ప్రత్యర్థులు ఒకరినొకరు పలకరించుకునేంత సానుకుల వాతావరణం ఉంటే మంచిదేనని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

### డబ్బుల కోసమే జీహెచ్ఎంసీ డీలిమిటేషన్

జీహెచ్ఎంసీని అడ్డగోలుగా విభజించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. జీహెచ్ఎంసీ డీలిమిటేషన్ కేవలం డబ్బుల కోసం చేస్తున్నదనే అని అన్నారు. మర్చంట్ బ్యాంకర్ బ్రోకర్ చెప్పినట్లుగా రేవంత్ రెడ్డి చేస్తున్నారని మండిపడ్డారు. అసెంబ్లీలో మీడియాతో కేటీఆర్ చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. జీహెచ్ఎంసీని మూడు ముక్కలు చేస్తున్నారని మండిపడ్డారు. ఫోర్త్ సిటీ అని పెట్టాడని.. దాన్ని కూడా తొందరలో ఏదో కార్పొరేషన్ చేస్తాడు కావచ్చని ఎద్దేవా చేశారు. ఏం చేసినా శాస్త్రీయంగా ఉండాలని.. కానీ ఇష్టమొచ్చినట్లు చేస్తే ఊరుకోరని తెలిపారు. వీటన్నింటికీ సమాధానం చెప్పాల్సి ఉంటుందని హెచ్చరించారు. జీహెచ్ఎంసీ డివిజన్ల విభజనపై సభలో చర్చకు పెట్టాలని డిమాండ్ చేశారు. చర్చలో అన్ని విషయాలపైనా తాము మాట్లాడతామని స్పష్టం చేశారు. జీహెచ్ఎంసీలో కాంగ్రెస్, ఎంఐఎం ఏం చే?కుంటారో.. ఎవరికి లాభం చేకూర్చేలా చేసుకుంటారో వాళ్లిష్టమని అన్నారు. కానీ తమకు మాత్రం 2016లో జరిగిన జీహెచ్ఎంసీ ఎన్నిక చారిత్రాత్మక ఎన్నిక అని తెలిపారు. అలాంటి ఎన్నికలు ఇప్పటివరకు చూడలేదని.. మళ్లీ చూడబోమని చెప్పారు. గతంలో ఓల్డ్ సిటీలో కూడా బీఆర్ఎస్ రెండు సీట్లు గెలిచామని గుర్తుచేశారు. గతంలో మేం గెలిచిన సీట్లు ఇంకా ఎవరు గెలవలేరని వ్యాఖ్యానించారు. అసెంబ్లీలో కేసీఆర్‌కు సీఎం రేవంత్ రెడ్డి షేక్‌హ్యాండ్ ఇవ్వడంపైనా కేటీఆర్ స్పందించారు. కేసీఆర్ అంటే గౌరవం ఉంటే చాలని అన్నారు. తెలంగాణ తెచ్చిన నాయకుడిగా కేసీఆర్ పట్ల తెలంగాణలో ప్రతి ఒక్కరికీ గౌరవం ఉంటుందని తెలిపారు. ముఖ్యమంత్రికి సభలో కేసీఆర్‌ను కలిసేంత సంస్కారం ఉంటే చాలని.. ఇదే సంస్కారం బయట మాటల్లో కూడా ఉంటే బాగుండేదని వ్యాఖ్యానించారు. రాజకీయ ప్రత్యర్థులు ఒకరినొకరు పలకరించుకునేంత సానుకూల వాతావరణం ఉంటే మంచిదేనని అన్నారు.

# ప్రజాభీష్టం మేరకే జిల్లాల్లో మార్పులు, చేర్పులు

**మొదటిపేజీ తరువాయి**



సాంఘిక సంక్షేమ శాఖలో రుణాలు తీసుకున్న వారికి ఉపశమనం కల్పించామన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఆమోదించామన్నారు. 9 జిల్లాల్లో మాత్రం ఎలాంటి మార్పులు చేయలేదని.. 17 జిల్లాల్లో కొన్ని మార్పులు చేసినట్లు వెల్లడిరచారు. ప్రజల కోరిక మేరకు డివిజన్లు, మండలాలు మార్చామన్నారు. గత ప్రభుత్వం సరిగా ఆలోచించకుండా జిల్లాల విభజన చేసిందని విమర్శించారు. గతంలో పారదర్శకంగా చేసుంటే ఈ సమస్యలు వచ్చేవి కావని మంత్రులు నాదెండ్ల, సత్యకుమార్ వ్యాఖ్యానించారు. గ్రేటర్ విజయవాడ, గ్రేటర్ తిరుపతి ప్రతిపాదనలు ఉన్నాయి. గ్రేటర్ సిటీలుగా అభివృద్ధి చేస్తామని సీఎం అన్నారు. రాజముద్రతో 21.8 లక్షల పాస్‌బుక్‌లు పంపిణీ చేస్తున్నాం. జనవరి 9లోగా పాస్‌బుక్‌ల పంపిణీ పూర్తి చేస్తాం. తప్పులు సరిచేశాకే పాస్‌బుక్‌లు ఇవ్వాలని ఆదేశించాం. పాస్‌బుక్‌లపై గత పాలకుల ఫొటోలు తొలగించాం. పోలవరం పరిసర ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని సీఎం చంద్రబాబు చెప్పారు. రాయచోటిని మరింత అభివృద్ధి చేసేందుకు సీఎం హామీ ఇచ్చారు. మంత్రి మండిపల్లిని పిలిచి సీఎం చంద్రబాబు ఓదార్చారు. పరిపాలనా సౌలభ్యం కోసం నిర్ణయాలు తీసుకున్నాం అని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటి మార్పుపై మంత్రి రాంప్రసాద్ రెడ్డి తీవ్ర భావోద్వేగానికి గురవడం చర్చనీయాంశంగా మారింది. వెంటనే రంగంలోకి దిగిన సీఎం చంద్రబాబు మంత్రితో మాట్లాడారు. అలాగే రాయచోటి నియోజకవర్గాన్ని జిల్లా స్థాయి అభివృద్ధికి కేంద్రంగా తీర్చిదిద్దుతామని హామీ ఇవ్వడం జరిగింది. రాయచోటి మార్పు వ్యహారంపై మంత్రి రాంప్రసాద్ రెడ్డి చాలా బాధపడుతున్నారని తెలిపారు. అందుకే ముఖ్యమంత్రి స్వయంగా రంగంలోకి దిగి మంత్రిమండలి తరవాత కూడా రాంప్రసాద్ రెడ్డిని పిలిచారన్నారు. ఆయన్ను ఓదార్చినట్లు తెలిపారు. రాయచోటిని అన్నివిధాలా అభివృద్ధి చేస్తామని సీఎం చెప్పారని అన్నారు. ఆయనకు మెడికల్ కాలేజీ కావాలా?.. ఇంకేం ఏమన్నా కావాలా అన్న విషయాన్ని ప్రభుత్వం చూస్తుందని తెలిపారు. అలాగే రాంప్రసాద్ రెడ్డి రాజీనామా లాంటి హెస్టీ డెసిషన్‌లాంటివి తీసుకోరన్నారు. ఆయనకు కూడా తమ ప్రాంత అభివృద్ధి ముఖ్యం అని భావిస్తారని మంత్రి స్పష్టం చేశారు. అన్నమయ్య ఎక్కడ జన్మించినా శ్రీవారి సేవలో ఉన్నారని తెలిపారు. అన్నమయ్యకు ప్రాంతాలు ఉండవని... గతంలో కూడా కృష్ణా జిల్లాలో ఎన్టీఆర్ జన్మిస్తే ఎన్టీఆర్ జిల్లా ఏర్పాటు చేసి పెట్టారని మంత్రి అనగాని గుర్తుచేశారు. పరిపాలనా సౌలభ్యం కోసమే రాయచోటి నుంచి మదనపల్లికి మార్చారని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. కూటమి కేంద్రం సహకారంతో ప్రభుత్వంలో చేస్తున్న అనేక కార్యక్రమాలను కేబినెట్ చివరన సీఎం తెలిపారన్నారు. అభివృద్ధి, సంక్షమం కింద రాష్ట్ర ప్రజలకు అండగా నిలిచామని. రూ.50 వేల కోట్లు పెన్షన్ల కింద పంపిణీ చేశామని అన్నారు. సూపర్ సిక్స్ చాలా బాగా సక్సెస్ చేయగలిగామని.... ఆర్థిక ఇబ్బందులున్నా దీన్ని అధిగమించగలిగామని తెలిపారు. ప్రతి గ్రామంలో పల్లె పండుగ తెచ్చి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పంచాయితీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేశారన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద పెట్టుబడి గూగుల్ విశాఖకు రావడం ఏపీకి గర్వకారణమన్నారు. గంజాయిపై తాము చేసిన యుద్ధం గురించి కూడా సీఎం కేబినెట్‌లో ప్రస్తావించారనీ తెలిపారు. రాయలసీమలో తిరుపతిని ఇండస్ట్రియల్ హబ్‌గా, నెల్లూరు పోర్టును ఉపయోగించుకొని 2026లో ముందుకు వెళితే స్వర్ణాంధ్రప్రదేశ్ దిశగా ముందుకు వెళాతామన్నారు. పట్టుదలతో , అంకిత భావంతో బాధ్యతగా పనిచేద్దామని ముఖ్యమంత్రి చెప్పారని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.ఈ ఏడాదిలో ప్రభుత్వపరంగా చాలా కార్యక్రమాలను అమలు చేశాం. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సహకారంతో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కలిసి దిగ్విజయంగా చేసిన పనులు గురించి చర్చించాం. గతంలో ఎన్నడూ లేని విధంగా రూ. 50 వేల కోట్ల వరకూ ఎన్టీఆర్ భరోసా పేరిట పింఛన్లు అందించాం. సచివాలయాల విషయంలోనూ చాలా మార్పులు చేశాం. ఇప్పటి వరకు రూ. 1200 కోట్లు వెచ్చించి రోడ్లను వేశాం. రూ. 2,500 కోట్లు మంజూరు చేసి రోడ్లను మరమ్మతు చేయిస్తున్నాం. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రతి గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమం తీసుకొచ్చారు. విశాఖలో పెద్ద ఎత్తున పెట్టుబడులను సీఎం చంద్రబాబు నాయకత్వంలో తీసుకొచ్చాం. ఐటీ సేవలను మరింత విస్తృతం చేసి అభివృద్ధి చేసేందుకు ప్రయత్నాలను ముమ్మరం చేశాం. పోలీసు శాఖను బలోపేతం చేశాం. గ్రామ, వార్డు సచివాలయాలను స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డుగా మారుస్తున్నాం' అని మనోహర్ తెలిపారు. ఆర్థిక సమస్యలు ఉన్నా ఇచ్చిన మాట ప్రకారం ముందుకెళ్తున్నాం. గతంలో జరిగిన విధ్వంసకర చర్యలను సరిచేస్తున్నాం. మహిళలకు ఆర్థిక స్వేచ్ఛ కల్పించే దిశగా అనేక కార్యక్రమాలు చేపట్టాం. మౌలిక వసతుల కోసం దాదాపు రూ. 3 లక్షల కోట్లను ఖర్చు చేస్తున్నాం. కొప్పర్తి, ఓర్వకల్లుకు పెట్టుబడులు భారీగా వస్తున్నాయి. మచిలీపట్నం నుంచి హైదరాబాద్ ఫ్యూచర్ సిటీ వరకు రోడ్డు వెళ్తుంది. కేంద్రం నుంచి సంపూర్ణ సహకారం అందుతోంది. గత ప్రభుత్వం మాదిరిగా పథకాలకు తమ పేర్లను కాకుండా.. మహనీయుల పేర్లను పెడుతున్నాం. దీనిపైనా మంత్రివర్గంలో చర్చ జరిగిందని మంత్రి సత్యకుమార్ తెలిపారు. ప్రధానంగా విశాఖలో ఆసుపత్రి నిర్మాణానికి భూమి కేటాయింపు, పెనుగొండను వాసవీ పెనుగొండగా మార్చేందుకు ఆమోదం లభించింది. మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి, యర్రగొండపాలెం కలిపి జిల్లా ఏర్పాటు చేయనున్నారు.బనగానపల్లె, అద్దరోడ్డును డివిజన్లగా ఏర్పాటు చేస్తారు. చేర్పులు, మార్పులన్నీ జనవరి 1 నుంచి అమల్లోకి వస్తాయి. అన్నమయ్య జిల్లా పేరు అలాగే ఉంటుంది.. జిల్లా కేంద్రం మాత్రం మదనపల్లెకు మారుతుంది. అద్దంకి నియోజకవర్గం బాపట్ల జిల్లా నుంచి ప్రకాశం జిల్లాకు మార్పు చేశారు. ప్రకాశం జిల్లాలో అద్దంకి సబ్‌డివిజన్‌లోనే దర్శి నియోజకవర్గం ఉంటుంది. రాజంపేటను కడప జిల్లాలో, రైల్వేకోడూరును తిరుపతి జిల్లాలోకి, కడపలోకి సిద్దవటం, ఒంటిమిట్ట మార్పు చేయగా, ప్రత్యేక రెవెన్యూ డివిజన్‌గా మడకశిరను ఏర్పాటు చేయనున్నారు.

## హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE
CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com ప్రధాన కార్యాలయం: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట, చెన్నై- 600015.

అనుబంధం-4 (రూల్ 8(1)) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని సెక్షన్ 13(12)తో పాటు రూల్ 3 క్రింద హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు అధికారాలను వినియోగించుకుంటూ, దిగువ తెలిపిన రుణగ్రహీత/లకు/హామీదారు/ల/కు డిమాండ్ నోటీసును జారీ చేసినారు. సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల తర్వాత రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నియమాలు, 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4)తో పాటు చదవబడిన నియమం 8 కింద అతనికి ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి క్రింద వివరించిన ఆస్తిని **భౌతికముగా** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/లకు/హామీదారు/ల/కు మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది.

| క్ర. సం. | దరఖాస్తు నెం. రుణగ్రహీత మరియు సహ రుణగ్రహీతలు పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీస్ తేది మరియు మొత్తం | తేది నాటికి బకాయి మొత్తం | భౌతిక స్వాధీనత తేది |
|---|---|---|---|---|
| 1 | 1. శ్రీ మహమ్మద్ చంద్‌పాషా ...రుణగ్రహీత, 2. శ్రీ మహమ్మద్ సకీన ...సహ-రుణగ్రహీత. ఇరువురి నివాసం: ఇం.నెం. 7-1-91/బి, మీ సేవ సెంటర్ ప్రక్కన, మెయిన్ రోడ్, మల్లియాల్, మల్లియాల్, మల్లియాల్, రూరల్, జగిత్యాల, తెలంగాణ, భారతదేశం- 505452. మరియు మార్కండేయ టెంపుల్ సమీపాన, ముత్యంపేట రోడ్, మల్లియాల్, మల్లియాల్, రూరల్, జగిత్యాల, తెలంగాణ, భారతదేశం- 505452. LAN:AP/KRM/VMLD/A000000010. | 29.04.2024 మరియు రూ. 23,68,795/- (రూపాయలు ఇరవై మూడు లక్షల అరవై ఎనిమిది వేల ఏడు వందల తొంభై ఐదు మాత్రమే) | 29-12-2025. Rs.10,53,403/- | 27-12-2025 |
| | ఆస్తి వివరణ: రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మల్లియాల్ మరియు రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్ అధికార పరిధిలోని జగిత్యాల జిల్లా, మల్లియాల్ టౌన్ మరియు మండలం వద్ద ఉన్న G.F. R.C.C. 2645.10, చ.అ.లు F.F.R.C.C. 2645.10 చ.అ.లు ఫ్లింత్ ఏరియా 552.00 చ.గ.లు (461.52 చ.మీ.లు) విస్తీర్ణముతో సర్వే నెం. 968లోని ఇంటి (నూతనముగా నిర్మిస్తున్న జి.పి. నెం. ఇంకా కేటాయించని) ఆస్తి యావత్తు. సరిహద్దులు: ఆస్తి సరిహద్దులు: తూర్పు: ప్రభుత్వ భూమి, పశ్చిమం: 3 అ.ల వెడల్పు రోడ్డు, ఉత్తరం: సంకృతి చిన్న మల్లయ్య యొక్క ఖాళీ ప్రదేశం, దక్షిణం: గండ్ల కృష్ణ హరి యొక్క ఖాళీ ప్రదేశం. | | | |
| 2 | 1. శ్రీ సామల్ల లత ...రుణగ్రహీత 2. శ్రీ సామల్ల జగదీశ్వర్ సహ-రుణగ్రహీత, ఇం.నెం. 11-83/4, గాంధీ చౌక్, రాయికల్ జగిత్యాల టిఎస్ 505460, రాయికల్, సెమీ అర్బన్, జగిత్యాల, తెలంగాణ, భారతదేశం- 505460. రుణం నెం. AP/KRM/JGTL/A000000132. | 07.06.2024 మరియు రూ. 11,30,655/- (రూపాయలు పదకొండు లక్షల ముప్పై వేల ఆరు వందల యాభై ఐదు మాత్రమే) | 29-12-2025. Rs.13,12,361-/ | 27-12-2025 |
| | ఆస్తి వివరణ: జగిత్యాల జిల్లా 505460, రాయికల్ మండలం, రాయికల్ మున్సిపాలిటీ, ఆర్‌సిసి ఫ్లింత్ ఏరియా 719.40 చ.అ.లు మరియు మొత్తం విస్తీర్ణం 181.33 చ.గ.లు కలిగిన ఇం.నెం. 11-83/4 గల ఆస్తి యావత్తు. సరిహద్దులు: తూర్పు: 6-00" వెడల్పు రోడ్డు, పశ్చిమం: సామల్ల శోభ ఇల్లు, ఉత్తరం: వట్టిమల్ల వెంకట స్వామి ఇల్లు, దక్షిణం: 12-00" వెడల్పు దారి | | | |
| 3 | 1. శ్రీ యాల్ల జల ...రుణగ్రహీత, 2. శ్రీ యాల్ల మహిపాల్ రెడ్డి ... సహ-రుణగ్రహీత, 4-51/7, ముత్యంపేట, మల్లియాల్, జగిత్యాల, 505452, ముత్యంపేట, ముత్యంపేట, అర్బన్, జగిత్యాల, తెలంగాణ, భారతదేశం- 505452. రుణం నెం. AP/KRM/JGTL/A000000258. | 27.11.2024 & రూ. 9,84,173/- (రూపాయలు తొమ్మిది లక్షల ఎనభై నాలుగు వేల నూట డెబ్బై మూడు మాత్రమే) | 29-12-2025. Rs.11,02,149/- | 27-12-2025 |
| | ఆస్తి వివరణ: రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మల్లియాల్ మరియు రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్ అధికార పరిధిలోని జగిత్యాల జిల్లా, మల్లియాల్ మండలం, ముత్యంపేట శివారు & జిపి వద్ద ఉన్న 546.57 చ.అ.ల ఆర్‌సిసి ఫ్లింత్ ఏరియా, మొత్తం 287.34 చ.గ.లు లేదా 240.25 చ.మీ.ల విస్తీర్ణము గల ఆర్‌సిసి రూఫ్ ఇల్లు గల ఇంటి నెం. 4-51/7 గల ఆస్తి యావత్తు. సరిహద్దులు: ఆస్తి సరిహద్దులు: తూర్పు: యాల్ల మల్లారెడ్డి యొక్క ఖాళీ ప్రదేశం, పశ్చిమం: యాల్ల తిరుపతి రెడ్డి యొక్క ఇల్లు & ఖాళీ ప్రదేశం & రోడ్డు, ఉత్తరం: కంధరి ముత్యం రెడ్డి యొక్క ఖాళీ ప్రదేశం, దక్షిణం: యజమానుల ఇల్లు. | | | |

ప్రత్యేకించి రుణగ్రహీత/లు/ హామీదారు/లు మరియు సాధారణ ప్రజానీకమునకు హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో వ్యవహరించరాదనియూ, మరియు సదరు ఆస్తితో వ్యవహరించినట్లయితే పైన తెలిపిన డిమాండ్ చేసిన మొత్తము మరియు దానిపై తదుపరి వడ్డీ కొరకు హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి చార్జీకి లోబడి ఉండును.

ప్రదేశం: కరీంనగర్,
తేది: 30-12-2025
సం/- (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్



## శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

### లాంఛనప్రాయ స్వాధీనతా నోటీసు

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టము) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్)లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, తదుపరిగా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరు ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ తేదీ: 13.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది), భారత కంపెనీల చట్టము 1956 ప్రకారం ఒక కంపెనీగా రిజిస్టర్డ్ చేయబడి, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న సదరు సంస్థ యొక్క నమోదిత కార్యాలయము: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032 మరియు పరిపాలన కార్యాలయం: 6వ అంతస్తు (లెవెల్ 2), బిల్డింగ్ నెం. క్యూ2, ఆరమ్ క్యూ పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె-బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ, ముంబయి-400710 వారు దిగువ సంతకము చేసిన అధీకృత అధికారి జారీ చేసిన డిమాండ్ నోటీసులలోని దిగువ పట్టికలో తెలిపిన రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసు జారీ చేసినారు. కానీ సదరు రుణగ్రహీతలు రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు దిగువ వివరించబడిన ఆస్తిని **26 డిసెంబర్, 2025న లాంఛనముగా స్వాధీనము** చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| రుణగ్రహీత పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం |
|---|---|
| (1) శాంత సార, తండ్రి మల్లయ్య, భర్త చంద్ర మొగిలి @అలియాస్ చంద్రమౌళి @అలియాస్ సార చంద్రమౌళి @అలియాస్ సార చంద్రమౌళి, వయస్సు 36 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ఇంటి నెం. 2-83, కర్కపట్ల, ధర్మకుంట, ములుగు, మెదక్-502281, బి/ఓ. "శాంత డైరీ అండ్ వెజిటబుల్ సప్లై" యొక్క యజమాని, నెం. కర్కపట్ల, ధార్మకుంట, మర్కుక్, సిద్దిపేట, 8186839784. (2) చంద్ర మొగిలి సార @ చంద్రమౌళి తండ్రి బాలయ్య సార, వయస్సు 41 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ఇంటి నెం. 2-83, కర్కపట్ల, ధర్మకుంట, ములుగు, మెదక్-502281, 9493141784. (3) సిద్ధార్థ కన్నెడి, తండ్రి శేషగిరి కన్నెడి, వయస్సు 24 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ప్లాట్ నెం. 54, కర్కపట్ల, ధర్మకుంట, మెదక్-502281, 8179364438, 9381972037. ....రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారు/చట్టబద్ధవారసులు | రూ. 21,18,081/- (రూపాయలు ఇరవై ఒక్క లక్షల పద్దెనిమిది వేల ఎనభై ఒక్కటి మాత్రమే) |

**HMYTNTF2211280005** - స్థిరాస్తి యొక్క వివరణ: ఆస్తి హోల్డర్ పేరు సార శాంత, తనఖాపెట్టిన తేదీ: **29.11.2022**, తనఖాపెట్టిన రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. **9836/2022**, గజ్వేల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్టర్డ్ చేయబడింది. సిద్ధిపేట జిల్లా, మర్కుక్ మం॥, కరకపట్ల గ్రా॥ వద్ద 190.00 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 158.83 చ॥మీ॥ల విస్తీర్ణములో 100 చ॥అ॥ల ఫ్లింత్ ఏరియా, ఎసిసి షీట్స్, 10 సంవత్సరాల పాతది, పెంకుటిల్లు డోర్ నెం. 2-1/2-83 (అసెస్‌మెంట్ నెం. 320656300050) యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు వైపు:** గార్ల మల్లేశం యొక్క ఇల్లు, ప్రస్తుతం: సి.సి. రోడ్డు మరియు సార నర్సిములు యొక్క ఖాళీ స్థలం, **పడమర వైపు:** సార శ్రీను యొక్క ఇల్లు, ప్రస్తుతం: మొహమ్మద్ యూసుఫ్ యొక్క ఇల్లు, **ఉత్తరం వైపు:** మొహమ్మద్ యూసుఫ్ యొక్క ఇల్లు, ప్రస్తుతం: గార్ల మల్లేశం యొక్క ఇల్లు, **దక్షిణం వైపు:** సి.సి. రోడ్డు మరియు సార నర్సిములు యొక్క ఖాళీ స్థలం, ప్రస్తుతం: సార శ్రీను యొక్క ఇల్లు.

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా ఎస్ఎఫ్ఎల్ వారి అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తిని చట్టపరముగా లాంఛనముగా స్వాధీనం చేసుకున్నారు మరియు ఈ నోటీసు స్వీకరణ తరువాత ఎస్ఎఫ్ఎల్ వారి వ్రాతపూర్వక ముందస్తు అనుమతి లేకుండా ఈ నోటీసులో రెఫర్ చేయబడిన పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకము ద్వారా బదిలీ చేయుట, లీజు ఇచ్చుట మరియు ఇతరత్రా లావాదేవీలు నిర్వహించుట/అన్యాక్రాంతం చేయుట నుండి రుణగ్రహీతలు లేదా ఎవరైన వ్యక్తులు నిషేధించబడినారు.

ప్రదేశం: సిద్దిపేట
తేది: 29-12-2025
సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్



IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE COURT, AT : IBRAHIMPATNAM, RANGAREDDY(D.T)
I.A.No. 932 OF 2025
IN
O.S No. 551 OF 2025

Between:
Jatavat Rani, D/o Kola Gopal, W/o.Jatavat Balu, Aged 44 Years, Occ: House Wife R/o.H.No.1-53, Harshaguda, Maheshwaram Mandal, Ranga Reddy District. Pin:501359. ...Plaintiff
AND
Kola Lakshman And others ... Defendants

To
D-11. Kolan Surendhar Reddy, S/o Venkat Reddy, Aged about 59 Years, Occ: Business, R/o # 11-13-801/5/402, Plot No.402, Sweth Hills Green Hills Colony, Astalakshmi Colony, Kottape, Saroornagar, Rangareddy District

NOTICE

The Plaintiff had filed the above Suit for Partition and Separate Possession against the Respondents/ Defendants No. 1 to 20 before the Hon'ble Principal Senior Civil Judge Court at Ibrahimpatnam. The Hon'ble Court was summoned to against the Respondent/ Defendants No.11 herein. The Hon'ble Court was pleased to order on 17.12.2025 for publication of this notice for your appearance in the above suit and the matter is posted to 08.01.2026 at 10.30 a.m. and therefore you may appear before this Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law.

SUIT SCHEDULE PROPERTY-A
All the lands in land in Sy No 257 admeasuring to the extent of Ac.1 35 ½ Gts. Situated at Kongarkalan, Ibrahimpatnam Mandal, Rangareddy District, and bounded by: NORTH : Land Belonging to Eshwar, SOUTH : Land Belonging to Narahari, EAST : Land Belonging to Shankar, WEST : Land Belonging to Laxman

SUIT SCHEDULE PROPERTY-B
All the lands in land in Sy No. 262 admeasuring to the extent of Ac.1.24 ½ Gts, Situated at Kongarkalan, Ibrahimpatnam Mandal, Rangareddy District, and bounded by: NORTH : land of Kola Laxman and others, SOUTH : land of Kaki Buggamma and others, EAST : land of Devarapalli Yadayya and others, WEST : land of Donka and Kaki Kistaiah And others Here this notice.

(BY ORDER OF THE COURT)
Sd/- SRIKANTH REDDY SUTARI
P.SANKAR RAO, Advocates
Plot No.1105, Block-E, Aditya Athena Apartments, O U Colony, Shaikpet Manikonda, Hyderabad-500008.
9912434599,8466907731



## శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

### డిమాండ్ నోటీసు

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇంతకుముందు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, అనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది) నుండి రుణగ్రహీతలు/హామీదారులు పొందిన రుణ సహాయము పొందియున్నారు. మేము తెలియజేయదమేమనగా రుణ సహాయము పొందినప్పటికీ రుణము యొక్క అసలు మరియు వడ్డీ చెల్లించవలసిన తేదీల ప్రకారం చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిరర్ధక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత వ్యక్తులకు దిగువ తెలిపిన తేదీలతో డిమాండ్ నోటీసు జారీ చేస్తూ **SARFAESI యాక్ట్, 2002లోని** సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/ హామీదారులు/తనఖాదారులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా ఒప్పంద రేటు ప్రకారం చెల్లింపు తేదీ వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము, వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొదలగు వాటితో నోటీసులో తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీతో సహా క్రింద తెలియజేయసిన విధంగా చెల్లించవలసిందిగా కోరియున్నారు. సదరు నోటీసు వారి ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా మాకు తిరిగి వచ్చినందున వాటినే బహిరంగ నోటీసు రూపంలో ప్రచురించడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు | ఎన్‌పిఎ తేదీ: 07.11.2022 | డిమాండ్ నోటీసు తేదీ: 05.12.2025 |
|---|---|---|
| (1) నాచారం మంజుల భర్త ఎన్ రాజు, వయస్సు 38 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, ఓ/ఓ. మెస్సర్స్ పౌల్ట్రీ ఫామ్, అంబాజీపేట్ గ్రామం, శంకరంపేట మండలం, మెదక్ జిల్లా, నివాసం: ఇంటి నెం. 6-92, పిల్లికోటల్ గ్రామం, వార్డు నెం. 12, మెదక్ మండలం మరియు జిల్లా 502117, ఫోన్: 8179264164. (2) నాచారం ప్రియా రాజ్ తండ్రి రాజు, వయస్సు: 25 సంవత్సరాలు, వృత్తి: విద్యార్థి, నివాసం: ఇంటి నెం. 6-92, పిల్లికోటల్ గ్రామం, వార్డు నెం. 12, మెదక్ మండలం మరియు జిల్లా 502117, ఫోన్: 9542837928. (3) పెర్కి అంజి తండ్రి నాగయ్య, వయస్సు: 34 సంవత్సరాలు, వృత్తి: హోదా: శానిటరీ జవాన్ (ఓఎస్), ఓ/ఓ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ శాఖ, సిద్దిపేట, నివాసం: ఇంటి నెం. 2-3-360, సంజీవయ్య నగర్, సిద్దిపేట, మెదక్ జిల్లా-502103, ఫోన్: 8008942085 ....రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారులు/చట్టబద్ధవారసులు | రావలసిన బకాయి మొత్తం రూ. 22,79,703/- (రూపాయలు ఇరవై రెండు లక్షల డెబ్బై తొమ్మిది వేల ఏడు వందల మూడు మాత్రమే) | రుణము మొత్తం రూ. 10,00,000/- |

**KRKHATF2204280003** - స్థిరాస్తి యొక్క వివరణ: సంగారెడ్డి వద్ద రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మెదక్ మరియు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మెదక్, తెలంగాణ రాష్ట్రం, మెదక్ జిల్లా & మం॥, మెదక్ టౌన్ మున్సిపాలిటీ లోని బ్లాక్ నెం. 9, వార్డు నెం. 3, వడ్డేర హౌసెస్ దగ్గర, "పిల్లికొట్యాల్" వద్ద సర్వే నెం. 1453/అ8/2/1 భాగములో ఉన్న భూమి విస్తీర్ణము 4356.00 చ॥అ॥లు లేదా 484.00 చ॥గ॥లు దానికి సమానమైన 404.67 చ॥మీ॥లు గా గల యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** రోడ్డుకు అనుకొని ఉన్న బూర్ల శంకరయ్య యొక్క ఖాళీ స్థలం, **దక్షిణం:** నర్సింహా రెడ్డి యొక్క ఇల్లు, **తూర్పు:** పొట్లచెరువు రాములు యొక్క ఇల్లు, **పడమర:** నాచారం మంజుల ఇంటి నుంచి వెళ్ళే రోడ్డు.

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్య వడ్డీ మరియు వర్తించు చార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహ-రుణగ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులు (ఏదైతే వర్తించునో అది)ను నోటీసు ద్వారా కోరడమైనది. విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును.
**సదరు చట్టములోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం, లీజు లేదా ఇతరత్రా ద్వారా బదిలీ చేయుట నుండి రుణగ్రహీతలను నిషేధించడమైనది.**

తేది: 29.12.2025
ప్రదేశం: మెదక్
అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్



## మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

MANAPPURAM HOME FINANCE LTD.
CIN : U65923KL2010PLC039179
డిమాండ్ నోటీసు

తేది: 30-12-2025, ప్రదేశం: తెలంగాణ
సం/- అధీకృత అధికారి - మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్


## కమిషనర్ నుమర్యాదపూర్వకంగా కలిసిన కార్పొరేటర్



**అల్వాల్, డిసెంబర్29(నినాదం) :** అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులు డోలి రమేష్ తో కలిసి మర్యాదపూర్వకంగా నూతన పదవీ బాధ్యతలు తీసుకున్న అల్వాల్ డిప్యూటీ కమిషనర్ భోగేశ్వర్లను సన్మానించారు. అనంతరం ప్రజావాణిలో అల్వాల్ డివిజన్ సమస్యలను తెలుపుతూ డి సి కివినపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శరణ్ గిరి, శోభన్ బాబు, రాజేందర్, అరుణ్, సాజిద్, వీణ పాల్గొన్నారు.


## హీరనందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్

HFS | Hiranandani Financial Services
రిజిస్టర్డ్ ఆఫీస్: 514, దలమల్ టవర్స్, 211 ఫ్రీ ప్రెస్ జర్నల్ మార్గ్, నారీమన్ పాయింట్, ముంబయి-400021.
కార్పొరేట్ ఆఫీస్: 9వ అంతస్తు, సిగ్మా టవర్స్, హీరనందని బిజినెస్ పార్క్, టెక్నాలజీ స్ట్రీట్, పోవై, ముంబయి-400076.
ఇ-మెయిల్: wecare@hfs.in, వెబ్‌సైట్: www.hfs.in, టెలిఫోన్ నం. (022)-25763623. CIN No.: U65999MH2017PTC291060

### డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టము) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్") నిబంధనల క్రింద నోటీసు.
సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన డిమాండ్ నోటీసు(ల)లోని రూల్ 3తో చదువబడు విధంగా చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ **హీరనందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్** (ఇక ముందు **"HFS"గా రెఫర్ చేయబడును**) అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు నోటీసు స్వీకరణ తేది నుండి **60 రోజులలోగా** సంబంధిత నోటీసులలో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించవల్సిందిగా క్రింద తెలిపిన రుణగ్రహీతలను కోరడమైనది. డిమాండ్ నోటీసులను స్వీకరించకుండా రుణగ్రహీతలు తప్పించుకుంటున్నారని క్రింది సంతకందారు సహేతుకంగా విశ్వసిస్తున్నారు. అందువలన నిబంధనల ప్రకారం అతికించడం మరియు ప్రచురణ ద్వారా నోటీసు అందజేస్తున్నారు. డిమాండ్ నోటీసు(ల) అంశాలు దిగువ పేర్కొనబడినవి.

| రుణ ఖాతా నెం. & రుణగ్రహీత/, సహ రుణగ్రహీత/లు పేరు మరియు చిరునామా | సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు తేది & బకాయి మొత్తం | తనఖా ఆస్తి/ సెక్యూర్డ్ ఆస్తి వివరణ |
|---|---|---|
| **LAN : 4375036101015902 & 4375036101006743** కస్టమర్ ఐడి : 23716 1) మధు మేస్త్రీ వర్ప్ (రుణగ్రహీత) 2) భూపతి మధు (రుణగ్రహీత) 3) భూపతి మైసయ్య (సహ-రుణగ్రహీత) 4) చినలచి పూజా (సహ-రుణగ్రహీత) 5) భూపతి జయమ్మ (సహ-రుణగ్రహీత) క్ర.సం.1 & 4 కొరకు చిరునామా : ఇం.నెం.3-44/1, కాచవాని సింగారం, హైదరాబాద్, తెలంగాణ- 500088. క్ర.సం.2, 3 & 5 కొరకు చిరునామా : 3-44/1, కాచవాని సింగారం, హైదరాబాద్, తెలంగాణ- 501301. | LAN : 437503610101592 & 43750361006743 కొరకు తేది : 26.12.2025 తేది: 23.12.2025 నాటికి రూ.24,78,115/- (రూపాయలు ఇరవై నాలుగు లక్షల డెబ్బై ఎనిమిది వేల ఒక వంద పదిహేను మాత్రమే) & ఎన్‌పిఎ తేది : 03.12. 2025 | తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా, ఘట్‌కేసర్ మండలం, కాచవాని సింగారం గ్రామం మరియు గ్రామపంచాయతీ మహేశ్వరి నగర్ కాలనీ వద్ద గల ఆర్‌సిసి రూఫ్, 300 చ.అ.ల ఫ్లింత్ ఏరియాతో 146 చ.గ.లు లేదా 122.07 చ.మీ.ల విస్తీర్ణం (గ్రామకంఠం ఇం.నెం.3-44/1 (పిటిఐఎన్ నెం.321004602530) గల ఆస్తి యావత్తు. సరిహద్దులు : ఉత్తరం : పి. కృష్ణ ఇల్లు, దక్షిణం : వసంత్‌రావు ఇల్లు, తూర్పు : చోటే మియా ఇల్లు, పడమర : రోడ్డు. భూమికి కలుపబడిన దేనికైనా లేదా దానిపై ప్రస్తుతము మరియు భవిష్యత్ నిర్మాణాల అన్నింటితో భూమికి కలుపబడిన దేనికైనా శాశ్వతంగా బిగించిన వాటితో పాటు. |

డిమాండ్ నోటీసులను పాటించవలసిందిగా మరియు చెల్లింపు వసూలయ్యే తేది వరకు వర్తించు వడ్డీ అదనపు వడ్డీ, బౌన్స్ చార్జీలు, వ్యయం మరియు ఖర్చులతో పాటు అందులో మరియు ఇకమీదట పేర్కొన్న డిమాండ్ మొత్తాన్ని ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవల్సిందిగా రుణగ్రహీత(ల)కు తెలియజేయడమైనది. HFS సెక్యూర్డ్ క్రెడిటార్ అని మరియు రుణగ్రహీత(లు) వినియోగించుకున్న రుణ సదుపాయం రుణగ్రహీత(ల)చే తనఖా పెట్టబడిన సెక్యూర్డ్ ఆస్తి(లు) అయినటువంటి స్థిరాస్తి/ఆస్తులపై సెక్యూర్డ్ రుణమని రుణగ్రహీత(లు) గమనించవలెను.
రుణగ్రహీత(లు) నిర్ణీత కాలవ్యవధిలోగా పూర్తిగా, రుణ బాధ్యతలు చెల్లించడంలో విఫలమైతే అందులోని చట్టం క్రింద మరియు అందులోని నిబంధన క్రింద అమ్మకం లేదా లభించే ఏదేని ఇతర పరిష్కారం కోరడం ద్వారా దానిని పరిమిత బదిలీ కాకుండా దానితో పాటు సెక్యూర్డ్ ఆస్తి(ల)ను స్వాధీనం చేసుకొనుటకు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని హక్కులను వినియోగించుకొనుటకు HFS హక్కు కలిగియుంటారు. అమ్మకం లేదా బదిలీకి గల హక్కులు వినియోగించుకునే ముందు సెక్యూర్డ్ ఆస్తి(ల) **అటాచ్ చేయుటకు మరియు/లేదా సీలు** చేయుటకు కూడా HFS సాధికారత కలిగియున్నారు. సెక్యూర్డ్ ఆస్తి(ల) అమ్మకం తరువాత HFSకు చెల్లించబడే బకాయిలను కవర్ చేయుటకు తనఖా పెట్టిన ఆస్తుల విలువ తగినంతగా లేనట్లయితే మిగిలిన బకాయిలను రాబట్టుకొనేందుకు విడి చట్టపరమైన ప్రొసీడింగ్స్ చేపట్టే హక్కు కూడా HFS కలిగి ఉన్నారు. ఏదేని చట్టం క్రింద HFSకు లభించే అన్ని ఇతర పరిష్కారాలకు ఈ పరిష్కారం అదనంగా మరియు ఇండిపెండెంట్‌గా ఉంటుంది.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనేందుకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8)ను మరియు తదుపరి చట్టంలోని సెక్షన్ 13(13)ను గమనించవల్సిందిగా రుణగ్రహీత(ల)ను కోరడమైనది. దీని ద్వారా HFS యొక్క ముందస్తు వ్రాత పూర్వక సమ్మతి లేకుండా ఏదేని సెక్యూర్డ్ ఆస్తి(ల) అమ్మకం, లీజు లేదా ఇతరత్ర (**సాధారణ వ్యాపార కార్యకలాపాలు కాకుండా**) బదిలీ చేయుట లేదా సెక్యూర్డ్ ఆస్తి(ల)ను అమ్మకం లేదా వ్యవహారం నుండి రుణగ్రహీత(లు) నిరోధించబడినారు/నిషేధించబడినారు మరియు పైన తెలిపిన వాటిని పాటించకపోతే అది సదరు చట్టంలోని సెక్షన్ 29 క్రింద శిక్షార్హమైన నేరమవుతుంది. డిమాండ్ నోటీసు కాపీ దిగువ సంతకందారు వద్ద లభిస్తుంది మరియు రుణగ్రహీత(లు) వారు కోరుకుంటే దానిని దిగువ సంతకందారు నుండి ఏ పని రోజునైన సాధారణ కార్యాలయ పని వేళలలో పొందవచ్చును.

ప్రదేశం: మేడ్చల్- మల్కాజిగిరి, తెలంగాణ.
తేది : 30.12..2025
సం/- అధీకృత అధికారి, హీరనందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్



## హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్

HDFC BANK
బ్రాంచ్: నెం. 3-6-310, హైదర్‌గూడ రోడ్, బషీర్‌బాగ్, హైదరాబాద్-500029.
టెలి నెం. 18002100018/040-66588491 - CIN L65920MH1994PLC080618, Website: www.hdfcbank.com

### డిమాండ్ నోటీస్

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్స్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (యాక్ట్) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడుతూ సెక్షన్ 13(2) క్రింద**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్స్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచు ఈ క్రింది సంతకందారైన **హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్** (17 మార్చి, 2023 తేదీ గల ఉత్తర్వు ప్రకారం గౌరవనీయ ఎన్‌సిఎల్‌టి - ముంబై వారిచే ఆమోదించబడిన విలీన పథకం ద్వారా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ నందు విలీనం అయినటువంటి పూర్వపు హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్) (హెచ్‌డిఎఫ్‌సి) యొక్క అధీకృత అధికారి సదరు చట్టములోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారము రుణగ్రహీత(లు)/ చట్టబద్ధ వారసుడు(లు)/చట్టబద్ధ ప్రతినిధి(లు) లకు ఈ క్రింద తెలియజేసిన బకాయి మొత్తమును సంబంధిత డిమాండ్ నోటీసు/నోటీసుల తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరుతూ వివరములు ఈ క్రింది విధముగా తెలియజేయడమైనది. ఈ క్రింది సంతకందారు సదరు రుణగ్రహీత(లు)/చట్టబద్ధ వారసుడు(లు)/చట్టబద్ధ ప్రతినిధి(లు)ల యొక్క చివరిగా తెలిసిన చిరునామాల యొక్క ప్రాంగణంలో ఈ నోటీసులను అతికించడమైనది. అంతేగాక సదరు నోటీసు కాపీలు ఈ క్రింది సంతకందారు వద్ద లభ్యమగును మరియు రుణగ్రహీత(లు)/చట్టబద్ధ వారసుడు(లు)/చట్టబద్ధ ప్రతినిధి(లు) సంబంధిత సదరు కాపీలు కావలసిన వారు ఈ క్రింది సంతకందారునుండి ఏదైనా పని దినములలో సాధారణ ఆఫీసు వేళలయందు పొందవచ్చును.
పై దానికి సంబంధించి సదరు రుణగ్రహీతల(లు)చే అమలు చేయబడిన రుణ ఒప్పందము మరియు ఇతర డాక్యుమెంట్లు/వ్రాసినవి ఏవైన ఉన్నచో వాటితో చదువబడే బకాయి మొత్తము చెల్లింపు తేదీ మరియు/లేదా రాబట్టుకొనువరకు కాలమ్ (సి) నందు దిగువ తెలియజేయబడిన సంబంధిత తేదీల నుండి సదరు డిమాండ్ నోటీసులలో వివరించబడిన ప్రకారము తదుపరి వడ్డీతో సహా వారి సంబంధిత పేర్లకు ఎదురుగా సూచించబడిన మొత్తములు ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోపుగా హెచ్‌డిఎఫ్‌సికి చెల్లించవల్సిందిగా సదరు రుణగ్రహీతలు/చట్టబద్ధ వారసుడు(లు)/చట్టబద్ధ ప్రతినిధులకు మరియొక పర్యాయము ఇందుమూలముగా నోటీసు జారీ చేయడమైనది. సదరు రుణగ్రహీత(లు)చే వరుసగా హెచ్‌డిఎఫ్‌సికి దిగువ సెక్యూర్ చేయబడిన ఆస్తి(లు) రుణం తిరిగి చెల్లించుటకు తగిన విధంగా సెక్యూరిటీగా తనఖా పెట్టబడినవి.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టము యొక్క సెక్షన్ 13 నందలి ఉపసెక్షన్ (8) నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీత(లు)/చట్టబద్ధవారసుడు(లు)/చట్టబద్ధ ప్రతినిధి(లు) ల దృష్టికి తేవడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/చట్టబద్ధవారసుడు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి(లు) ల పేరు | మొత్తము రుణ బకాయిలు | డిమాండు నోటీసు తేది | సెక్యూర్డ్ ఆస్తి(లు)/స్థిరాస్తి(లు) యొక్క వివరణ |
|---|---|---|---|---|
| (a) | (b) | (C) | (d) | (e) |
| 1 | శ్రీమతి పొదిల కృష్ణవేణి (రుణగ్రహీత) శ్రీ పొదిల విక్రమ్ (సహ-రుణగ్రహీత) పొదిల నాగార్జున (సహ-రుణగ్రహీత) | 31-అక్టోబర్-2025* నాటికి బకాయిలు రూ. 30,89,371/- (రూపాయలు ముప్పై లక్షల ఎనభై తొమ్మిది వేల మూడు వందల డెబ్బై ఒక్కటి మాత్రమే) | 02-డిసెంబర్ -2025 | రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా ఎస్.ఆర్.ఓ. పెద్ద అంబర్‌పేట క్రింద, రంగారెడ్డి జిల్లా, పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీ క్రింద, అబ్దుల్లాపూర్‌మెట్ రెవెన్యూ మం॥, అంబర్‌పేట్ కలాన్ గ్రా॥ వద్ద సర్వే నెం. 116/భాగము మరియు 136/భాగములలో 116 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 96.98 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఫ్లాట్ నెం. 11 లో గ్రౌండ్ ఫ్లోర్‌లో 774 చ॥అ॥లు మరియు మొదటి అంతస్తులో 774 చ॥అ॥ల ఆర్‌సిసి ఫ్లింత్ ఏరియా కలిగిన గృహము యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** పొరుగువారి భూమి, **దక్షిణం:** 30-0 వెడల్పు రోడ్డు, **తూర్పు:** ప్లాట్ నెం. 11 తూర్పు భాగము, **పడమర:** ప్లాట్ నెం. 12. |
| 2 | శ్రీ నిడిదాని సంతోష్ కుమార్ (రుణగ్రహీత) | 31-ఆగస్టు-2025* నాటికి బకాయిలు రూ. 76,44,858/- (రూపాయలు డెబ్బై ఆరు లక్షల నలభై నాలుగు వేల ఎనిమిది వందల యాభై ఎనిమిది మాత్రమే) | 04-డిసెంబర్ -2025 | తెలంగాణ, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, బాచుపల్లి మం॥, నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ క్రింద, బాచుపల్లి గ్రా॥, నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ క్రింద, బాచుపల్లి గ్రా॥ వద్ద సర్వే నెం. 159/భాగము లో భూమిపై నిర్మించబడిన (50,517.50 చ॥గ॥లు లేదా ఎ.10-17 1/2 గుంటలలోనిది) 67.5 చ॥గ॥ల భూమి అవిభాజ్యవాటాతో పాటు 1540 చ॥అ॥ల (కామన్ ఏరియాలు కలుపుకొని) సూపర్ బిల్టప్ ఏరియా మరియు ఒక కార్ పార్కింగ్‌తో **"రాంకీ వన్ హార్మనీ"** లోని టవర్-6లో (6వ అంతస్తు) గల ఫ్లాట్ నెం. 606 యావదాస్తి. **మొత్తం భూమి సరిహద్దులు: ఉత్తరం:** పొరుగువారి ఆస్తి (సర్వే నెం. 157 & 158), **దక్షిణం:** పొరుగువారి ఆస్తి (సర్వే నెం. 160 & 186), **తూర్పు:** పొరుగువారి ఆస్తి (సర్వే నెం. 161), **పడమర:** పొరుగువారి ఆస్తి (సర్వే నెం. 186). **ఫ్లాట్ నెం. 606 (ఆరవ అంతస్తు) సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ ప్రదేశం & ఫ్లాట్ నెం. 607, **దక్షిణం:** ఖాళీ ప్రదేశం, **తూర్పు:** కారిడార్ & ఖాళీ ప్రదేశం, **పడమర:** ఖాళీ ప్రదేశం. |
| 3 | శ్రీ మిట్టపల్లి కనకరాజు (రుణగ్రహీత) | 31-ఆగస్టు-2025* నాటికి బకాయిలు రూ. 73,72,177/- (రూపాయలు డెబ్బై మూడు లక్షల డెబ్బై రెండు వేల నూట డెబ్బై ఏడు మాత్రమే) | 26-నవంబర్ -2025 | శ్రీ మిట్టపల్లి కనకరాజుకు అనుకూలంగా, ఎస్ఆర్ఓ సిద్దిపేట, సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 15307/2021, 22.12.2021న మరింత ప్రత్యేకంగా ప్రస్తావించబడినది, టిఎల్, సిద్దిపేట, సిద్దిపేట హెచ్.ఓ, ప్రశాంత్ నగర్ గ్రా॥, సిద్దిపేట జిల్లా, ఫ్లాట్ 55, సర్వే నెం. 1309, ఫ్లాట్ 55 వద్ద గృహము అస్తి యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 56, **పడమర:** 24 అడుగుల రోడ్డు, **ఉత్తరం:** కడవెరుగు నర్సిములు ప్లాటు, **దక్షిణం:** 24 అడుగుల రోడ్డు. |
| 4 | శ్రీ జగతి రాజస్వామి (రుణగ్రహీత) | 31-ఆగస్టు-2025* నాటికి బకాయిలు రూ. 51,07,960/- (రూపాయలు యాభై ఒక్క లక్షల ఏడు వేల తొమ్మిది వందల అరవై మాత్రమే) | 26-నవంబర్ -2025 | ఎస్ఆర్ఓ మంచిర్యాల వద్ద 12.02.2021 తేదీ నాటి 2814/2021లో మరింత వివరంగా వివరించబడినది/పేర్కొనబడినది, మంచిర్యాల తాలూకా, మంచిర్యాల గ్రా॥, సర్వే నెం. 447, ప్లాట్ నెం. 1 వద్ద గృహము ఆస్తి యావదాస్తి. |
| 5 | శ్రీ జాదవ్ సవైరామ్ (రుణగ్రహీత) | 30-సెప్టెంబర్-2025* నాటికి బకాయిలు రూ. 49,49,554/- (రూపాయలు నలభై తొమ్మిది లక్షల నలభై తొమ్మిది వేల ఐదు వందల యాభై నాలుగు మాత్రమే) | 18-నవంబర్ -2025 | సబ్ జిల్లా మరియు రిజిస్ట్రేషన్ జిల్లా ఆదిలాబాద్ జిల్లా అధికార పరిధిలోని, కొత్తగా విలీనం చేయడబడిన ఆదిలాబాద్ మున్సిపాలిటీ, ఆదిలాబాద్ జిల్లా మలవ మం॥, సావర్గాన్-టి జి.పి & గ్రా॥ వద్ద ఇంటి నిర్మాణ అనుమతి ప్రక్రియల నెం. 346/జిపిబి/2017 తేది: 01.12.2017, సర్వే నెం. 61 లో 40'×50'=2000 చ॥అ॥లు = 222.22 చ॥గ॥లు = 185.78 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 119 లో ఆర్‌సిసి రూఫ్‌లో 1192.96 చ॥అ॥ల ఫ్లింత్ ఏరియాతో అసెస్‌మెంట్ నెం. 1094203650, ఇంటి నెం. ఎం.పి.ఎల్. డోర్ నెం. 14-35/2 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 120, **పడమర:** రోడ్డు, **ఉత్తరం:** పాఠశాల యొక్క ఖాళీ ఏరియా (నెంబరు కేటాయించలేదు), **దక్షిణం:** ప్లాట్ నెం. 133. |
| 6 | శ్రీ కొడవాటి లోకేష్ కుమార్ (రుణగ్రహీత) | 31-ఆగస్టు-2025* నాటికి బకాయిలు రూ. 91,80,146/- (రూపాయలు తొంభై ఒక్క లక్షల ఎనభై వేల నూట నలభై ఆరు మాత్రమే) | 04-డిసెంబర్ -2025 | రంగారెడ్డి జిల్లా, జి.హెచ్.ఎం.సి. ఎల్.బి. నగర్ సర్కిల్ క్రింద, సరూర్‌నగర్ రెవెన్యూ మం॥ మరియు సరూర్‌నగర్ గ్రా॥, హరిపూర్ కాలనీ వద్ద బ్లాక్ నెం. 14, వార్డు నెం. 11, కొత్త సర్వే నెం. 9/1/ఎఫ్ మరియు సర్వే నెం. 9/1 (పాతది) లో 217 చ॥గ॥లు లేదా 181 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ భూమి ప్లాట్ నెం. బి/2 ఉత్తర భాగము (కూల్చివేసిన ఇంటి నెం. 11-14-1/1డి) యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. బి/3, **దక్షిణం:** ప్లాట్ నెం. బి/2 భాగము, **తూర్పు:** 40 వెడల్పు రోడ్డు, **పడమర:** కందకం (ప్రస్తుతం ఇంటి నెం. 11-13-198/3/2/361). |
| 7 | శ్రీ ఆనంద్ సుమన్ రాజ్ (రుణగ్రహీత) | 31-ఆగస్టు-2025* నాటికి బకాయిలు రూ. 51,66,211/- (రూపాయలు యాభై ఒక్క లక్షల అరవై ఆరు వేల రెండు వందల పదకొండు మాత్రమే) | 04-నవంబర్ -2025 | తెలంగాణ, మల్కాజ్‌గిరి జిల్లా, మేడ్చల్ మం॥, గుండ్లపోచంపల్లి గ్రా॥ మరియు మున్సిపాలిటీ వద్ద సర్వే నెంలు. 40, 40/1 లలో మొత్తం భూమి విస్తీర్ణము 10520 చ॥గ॥లలో 46 చ॥గ॥ల భూమి అవిభాజ్యవాటా, దామాషా ప్రకారం 1140 చ॥అ॥ల (కామన్ ఏరియాలు కలుపుకొని) కార్ పార్కింగ్, వాసుశ్రీ సన్‌రైజ్ బ్లాక్-"ఎ" అను అపార్ట్‌మెంట్‌లోని గ్రౌండ్ ఫ్లోర్‌లో ఫ్లాట్ నెం. ఎ-జి13 యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** ఖాళీ ప్రదేశం, **తూర్పు:** కారిడార్, **పడమర:** ఖాళీ ప్రదేశం. |
| 8 | శ్రీ పాకియనాథన్ అరోన్ (రుణగ్రహీత) శ్రీమతి జోసెలిన్ సుశీలా దేవి (సహ-రుణగ్రహీత) | 31-ఆగస్టు-2025* నాటికి బకాయిలు రూ. 53,36,784/- (రూపాయలు యాభై మూడు లక్షల ముప్పై ఆరు వేల ఏడు వందల ఎనభై నాలుగు మాత్రమే) | 04-నవంబర్ -2025 | టి.ఎస్. జిహెచ్‌ఎంసి రంగారెడ్డి జిల్లా క్రింద శేరిలింగంపల్లి మం॥, నానక్‌రామ్‌గూడ గ్రా॥ వద్ద "సాయి సిగ్నేచర్ అపార్ట్‌మెంట్స్"లోని సర్వే నెం. 91/1 (91/బి భాగము)లో ఎ. 2-05 గుంటల భూమిలో నిర్మించబడిన (9,922 చ॥గ॥లలో) 70 చ॥గ॥ల భూమి అవిభాజ్యవాటాతో (కామన్ ఏరియాలు 1320 చ॥అ॥లు, (కామన్ ఏరియా మరియు ఒక కార్‌పార్కింగ్ ఏరియా కలుపుకొని) 1320 చ॥అ॥ల బిల్టప్ ఏరియా కలిగి "సి" బ్లాక్ లోని "మూడవ అంతస్తు" యొక్క ఫ్లాట్ నెం. 309 యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** ఖాళీ ప్రదేశం, **తూర్పు:** ఖాళీ ప్రదేశం, **పడమర:** కారిడార్. |
| 9 | శ్రీమతి దొర్భాల హరిణి శర్మ (రుణగ్రహీత) శ్రీ జోషి పవన్ (సహ-రుణగ్రహీత) | 30-సెప్టెంబర్-2025* నాటికి బకాయిలు రూ. 62,24,091/- (రూపాయలు అరవై రెండు లక్షల ఇరవై నాలుగు వేల తొంభై ఒక్కటి మాత్రమే) | 25-నవంబర్ -2025 | రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి సర్కిల్ జిహెచ్‌ఎంసి క్రింద, శేరిలింగంపల్లి మం॥, మదీనాగూడ గ్రా॥ వద్ద సర్వే నెంలు. 99/ఎ, 100, 102/ఎ/ఎఎ, 103, 103ఎ, 104, 104ఎ లలో ప్లాట్లలో నిర్మించబడిన దుర్గా కౌంటీ గా పిలువబడే నివాస భవన కాంప్లెక్స్‌లోని మొత్తం భూమి విస్తీర్ణము 25389.15 చ॥గ॥లలో 41.00 చ॥గ॥ల భూమి అవిభాజ్యవాటా కలిగిన మరియు ఒక కార్ పార్కింగ్ స్లాటు, 1270 చ॥అ॥ల ఫ్లింత్ ఏరియా, బ్లాక్ నెం. సిలోని 7వ అంతస్తులో గల ఫ్లాట్ నెం. 709 యావదాస్తి. సరిహద్దులు 2 సెల్లార్లు+గ్రౌండ్ +7 పై అంతస్తులు: **ఉత్తరం:** ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** ఖాళీ ప్రదేశం, **తూర్పు:** ఖాళీ ప్రదేశం, **పడమర:** కారిడార్. |
| 10 | శ్రీ ఆకారపు మల్లికార్జున చారి (రుణగ్రహీత) | 31-ఆగస్టు-2025* నాటికి బకాయిలు రూ. 51,66,663/- (రూపాయలు యాభై ఒక్క లక్షల అరవై ఆరు వేల ఆరు వందల అరవై మూడు మాత్రమే) | 29-అక్టోబర్ -2025 | రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా పెద్ద అంబర్‌పేట్ పరిధి, పెద్ద అంబర్‌పేట్ నగరపంచాయతీ క్రింద, రంగారెడ్డి జిల్లా, హయత్‌నగర్ రెవెన్యూ మం॥, పసుమాముల గ్రా॥ వద్ద సర్వే నెంలు. 415 మరియు 416 లలో (225 చ॥గ॥లలోనిది) ఖాళీ భూమి ప్లాట్ నెం. 247 ఉత్తర భాగములో 37.5 చ॥గ॥లు, ప్లాట్ నెం. 248 దక్షిణ భాగములో 75 చ॥గ॥లు, మొత్తం భూమి విస్తీర్ణము 112.5 చ॥గ॥లు దానికి సమానమైన 94.06 చ॥మీ॥లు యావదాస్తి. సరిహద్దులు: **ఉత్తరం:** ప్లాట్ నెం. 248 ఉత్తర భాగము, **దక్షిణం:** ప్లాట్ నెం. 247 దక్షిణ భాగము, **తూర్పు:** 25 వెడల్పు రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం. 244 మరియు 245. |
| 11 | శ్రీ కొత్తూరు జాకోబ్ (రుణగ్రహీత) శ్రీ మైఖేల్ ఫ్రాన్సీనా (సహ-రుణగ్రహీత) | 31-ఆగస్టు-2025* నాటికి బకాయిలు రూ. 1,12,99,204/- (రూపాయలు ఒక కోటి పన్నెండు లక్షల తొంభై తొమ్మిది వేల రెండు వందల నాలుగు మాత్రమే) | 29-అక్టోబర్ -2025 | తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, కాప్రా రెవెన్యూ మం॥, జిహెచ్‌ఎంసి కాప్రా సర్కిల్ పరిధి, కాప్రా, డిఎల్ఆర్ ఎన్‌క్లేవ్ వద్ద బ్లాక్ నెం. 04 క్రింద కవర్‌చేయబడి, సర్వే నెంలు. 621, 628 మరియు 629 లలో 311.11 చ॥గ॥లలో 150.00 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 125.40 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెంలు. 24 (భాగము) మరియు 25 (భాగము) లపై నిర్మించబడిన పిల్లర్స్‌పై ఆర్‌సిసి రూఫ్‌తో మొత్తం బిల్టప్ ఏరియా 2600.00 చ॥అ॥లు (గ్రౌండ్ ఫ్లోర్‌లో 1200.00 చ॥అ॥లు, మొదటి అంతస్తులో 1200.00 చ॥అ॥లు & రెండవ అంతస్తులో 200.00 చ॥అ॥లు) కలిగిన గ్రౌండ్, మొదటి మరియు రెండవ అంతస్తులు కలిగిన నివాస ట్రిప్లెక్స్ ఇంటి నెం. 1-4-174/24 & 25, పిటిఐఎన్ నెం. 1010117716 యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** పొరుగువారి భూమి, **దక్షిణం:** 30-0 వెడల్పు రోడ్డు, **తూర్పు:** ప్లాట్ నెం. 32 భాగము, **పడమర:** 40'-0" వెడల్పు రోడ్డు. |
| 12 | శ్రీమతి అరుట్ల పూజిత (రుణగ్రహీత) | 31-ఆగస్టు-2025* నాటికి బకాయిలు రూ. 58,54,011/- (రూపాయలు యాభై ఎనిమిది లక్షల యాభై నాలుగు వేల పదకొండు మాత్రమే) | 29-అక్టోబర్ -2025 | తెలంగాణ రాష్ట్రం, సికింద్రాబాద్, తార్నాక వద్ద ప్లాట్ నెం. 3 లోని ఆవరణల నెం. 12-13-263 లోని "సాయి మిత్ర ఎన్‌క్లేవ్" అను అపార్ట్‌మెంట్ నందు మొత్తం భూమి విస్తీర్ణము 501.65 చ॥గ॥లలో 36 చ॥గ॥ల భూమి అవిభాజ్యవాటాతో పాటు దామాషా ప్రకారం కామన్ ఏరియాలు మరియు కార్ పార్కింగ్ కలుపుకొని 1528 చ॥అ॥ల ఫ్లింత్ ఏరియా గల 3వ అంతస్తులోని నివాస ఫ్లాట్ నెం. 303 (వ్యక్తిగతంగా అంచనా వేయబడిన ఫ్లాట్ నెం. 12-13-263/303, పిటిఐఎన్ నెం. 1181221835) యావదాస్తి. **ఫ్లాట్ - సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** కారిడార్, **తూర్పు:** ఖాళీ ప్రదేశం, **పడమర:** ఖాళీ ప్రదేశం. |
| 13 | శ్రీమతి పెనుమదుల శ్రావ్య (రుణగ్రహీత) | 31-ఆగస్టు-2025* నాటికి బకాయిలు రూ. 65,56,912/- (రూపాయలు అరవై ఐదు లక్షల యాభై ఆరు వేల తొమ్మిది వందల పన్నెండు మాత్రమే) | 29-అక్టోబర్ -2025 | ఎల్.బి. నగర్ సర్కిల్ పరిధి, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ క్రింద (ఇంతకుముందు రంగారెడ్డి జిల్లా), మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, ఉప్పల్ రెవెన్యూ మం॥, ఫతుల్లగూడ గ్రా॥ వద్ద బ్లాక్ నెం. 1, వార్డు నెం. 12 లోని సర్వే నెంలు. 46 మరియు 50 భాగములలో మొత్తం విస్తీర్ణము 4376.86 చ॥గ॥లలో 64 చ॥గ॥లు లేదా 53.51 చ॥మీ॥ల భూమి అవిభాజ్యవాటా కలిగిన "వాసవి/బృందావనం-2" లోని బిల్టప్ ఏరియా మరియు అమ్మదగిన ఏరియా 1502 చ॥మీ॥ల (కామన్ ఏరియాలు & రెండు కార్ పార్కింగ్‌లతో కలుపుకొని) (మొత్తం కార్పెట్ ఏరియా 980 చ॥అ॥లతో రేరా ప్రకారం)లోని మూడవ అంతస్తులో గల ఫ్లాట్ నెం. 304 యావదాస్తి. **ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** ఖాళీ ప్రదేశం, **తూర్పు:** ఖాళీ ప్రదేశం, **పడమర:** కారిడార్. |
| 14 | శ్రీ గూడె రాంబాబు (రుణగ్రహీత) శ్రీమతి గూడె రాధారాణి (సహ-రుణగ్రహీత) | 31-ఆగస్టు-2025* నాటికి బకాయిలు రూ. 1,45,14,251/- (రూపాయలు ఒక కోటి నలభై ఐదు లక్షల పద్నాలుగు వేల రెండు వందల యాభై ఒక్కటి మాత్రమే) | 15-అక్టోబర్ -2025 | తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మం॥, మాధాపూర్ గ్రా॥ వద్ద సర్వే నెంలు. 19 నుండి 25 మరియు 42 భాగములో (జిహెచ్‌ఎంసి ఆమోదించబడిన ప్లాన్ ప్రకారం, మొత్తం స్థలం ఏరియా 27,341 చ॥గ॥లు, రోడ్డు విస్తర్ణ తరువాత నికర స్థలం ఏరియా 27,031 చ॥గ॥లు) మొత్తం 27,037 చ॥గ॥లలో 87 చ॥గ॥ల భూమి అవిభాజ్యవాటాలో సెల్లార్/సెల్లార్2 లో రెండు కార్ పార్కింగ్ స్లాట్లతో (దమాషావాటాతో సహా కామన్ ఏరియాలు) 3190 చ॥అ॥ల సూపర్ బిల్టప్ ఏరియా తో ఫార్చ్యూన్ ప్రైమ్ లోని 9వ అంతస్తు, బ్లాక్ నెం. బిలోని ఫ్లాట్ నెం. 905, మున్సిపల్ నెం. 1-60/5/ఎఫ్‌పి/బి/905 (పిటిఐఎన్ నెం. 1209952399) యావదాస్తి. **ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** ఖాళీ ప్రదేశం, **తూర్పు:** 7'0" వెడల్పు కారిడార్, **పడమర:** ఖాళీ ప్రదేశం, **భూమి సరిహద్దులు: ఉత్తరం:** పొరుగువారి భూమి, **దక్షిణం:** పొరుగువారి భూమి, **తూర్పు:** రోడ్డు, **పడమర:** పొరుగువారి భూమి. |
| 15 | శ్రీ ఖమ్మంపాటి రాజశేఖర్ (రుణగ్రహీత) శ్రీమతి సద్ది కల్పన (సహ-రుణగ్రహీత) | 31-ఆగస్టు-2025* నాటికి బకాయిలు రూ. 60,40,219/- (రూపాయలు అరవై లక్షల నలభై వేల రెండు వందల పంతొమ్మిది మాత్రమే) | 13-అక్టోబర్ -2025 | జిల్లా & రిజిస్ట్రేషన్ జిల్లా మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, సబ్ జిల్లా కుత్బుల్లాపూర్, తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, కుత్బుల్లాపూర్ జిహెచ్‌ఎంసి సర్కిల్ క్రింద, కుత్బుల్లాపూర్ మం॥, గాజులరామారం గ్రా॥, మెట్టుకానిగూడ వద్ద సర్వే నెం. 161 లో ఖాళీ భూమి భాగములోని **"ఎస్.వి. ప్రైడ్"** అను భవనములోని (2975.0 చ॥గ॥లలోనిది) 51.5 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 43.05 చ॥మీ॥ల భూమి అవిభాజ్యవాటాతో పాటు, 1176.0 చ॥మీ॥ల బిల్టప్ ఏరియా (కామన్ ఏరియా కలుపుకొని) మరియు 80.0 చ॥అ॥ల కార్ పార్కింగ్ ఏరియా కలిగిన (3వ అంతస్తులోని) ఫ్లాట్ నెం. 303 యావదాస్తి. **ఫ్లాట్ నెం. 303 కొరకు సరిహద్దులు: ఉత్తరం:** కారిడార్, **దక్షిణం:** ఖాళీ ప్రదేశం, **తూర్పు:** ఖాళీ ప్రదేశం, **పడమర:** ఖాళీ ప్రదేశం. |
| 16 | శ్రీ దోనూరి చక్రధర్ రెడ్డి (రుణగ్రహీత) | 31-ఆగస్టు-2025* నాటికి బకాయిలు రూ. 62,83,023/- (రూపాయలు అరవై రెండు లక్షల ఎనభై మూడు వేల ఇరవై మూడు మాత్రమే) | 30-సెప్టెంబర్ -2025 | తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, జిహెచ్‌ఎంసి సర్కిల్ శేరిలింగంపల్లి క్రింద, శేరిలింగంపల్లి మం॥, గచ్చిబౌలి గ్రా॥, సర్వే నెం. 23 (భాగము)లో ప్లాట్ నెంలు. 61, 61/1, 62 & 62/1 లలో ఇంటి నెం. 1-72/సి/62 లో (1392 చ॥గ॥లలోనిది) 41.50 చ॥గ॥ల భూమి అవిభాజ్యవాటాతో పాటు, బిల్టప్ ఏరియా 1443 చ॥అ॥ల (కామన్ ఏరియా మరియు ఒక కార్ పార్కింగ్ ఏరియా కలుపుకొని)తో మోక్షజ్ఞ కాజిల్ నందు 3వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 301 (ఇంటి నెం. i-72/ఎంసి/102, పిటిఐఎన్ నెం. 1119988809) యావదాస్తి. **మొత్తం భూమి సరిహద్దులు: ఉత్తరం:** పొరుగువారి భూమి, **దక్షిణం:** 30' వెడల్పు రోడ్డు, **తూర్పు:** 40' వెడల్పు రోడ్డు, **పడమర:** రోడ్డు. |
| 17 | శ్రీ దోనూరి చక్రధర్ రెడ్డి (రుణగ్రహీత) | 31-ఆగస్టు-2025* నాటికి బకాయిలు రూ. 55,90,010/- (రూపాయలు యాభై ఐదు లక్షల తొంభై వేల పది మాత్రమే) | 30-సెప్టెంబర్ -2025 | తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, జిహెచ్‌ఎంసి సర్కిల్ శేరిలింగంపల్లి క్రింద, శేరిలింగంపల్లి మం॥, గచ్చిబౌలి గ్రా॥, సర్వే నెం. 23 (భాగము)లో ప్లాట్ నెంలు. 61, 61/1, 62 & 62/1 లలో ఇంటి నెం. 1-72/సి/62 లో (1392 చ॥గ॥లలోనిది) 40 చ॥గ॥ల భూమి అవిభాజ్యవాటాతో పాటు, బిల్టప్ ఏరియా 1264 చ॥అ॥ల (కామన్ ఏరియా మరియు ఒక కార్ పార్కింగ్ ఏరియా కలుపుకొని)తో మోక్షజ్ఞ కాజిల్ నందు మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం. 102 (ఇంటి నెం. i-72/ఎంసి/102, పిటిఐఎన్ నెం. 1119988809) యావదాస్తి. **మొత్తం భూమి సరిహద్దులు: ఉత్తరం:** పొరుగువారి భూమి, **దక్షిణం:** 30' వెడల్పు రోడ్డు, **తూర్పు:** 40' వెడల్పు రోడ్డు, **పడమర:** రోడ్డు. |
| 18 | శ్రీ షేక్ పర్వేజ్ అలి (రుణగ్రహీత) | 31-ఆగస్టు-2025* నాటికి బకాయిలు రూ. 56,90,351/- (రూపాయలు యాభై ఆరు లక్షల తొంభై వేల మూడు వందల యాభై ఒక్కటి మాత్రమే) | 27-సెప్టెంబర్ -2025 | రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా హయత్‌నగర్ క్రింద, పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ క్రింద, రంగారెడ్డి జిల్లా, హయత్‌నగర్ రెవెన్యూ మం॥, కాల్వంచ గ్రా॥ వద్ద సర్వే నెంలు. 2, 3, 4, 5, 6 మరియు 7 లలో (రోడ్డు విస్తర్ణలో 11095 చ॥గ॥ల విస్తీర్ణము ప్రభావిత మవుతుంది) 799 చ॥గ॥లలో 688.05 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెంలు. 37, 38 భాగము, 52 (దక్షిణ భాగము), ప్లాట్ నెం. 51 (దక్షిణ భాగము) భాగము లపై నిర్మించబడిన **"వైట్ ఫ్లాడ్"** అను పేరు గల అపార్ట్‌మెంట్స్‌లో 688.05 చ॥గ॥లలో 42 చ॥గ॥ల భూమి అవిభాజ్యవాటా మరియు సెల్లార్‌లో ఒక కార్ పార్కింగ్ స్లాట్ కలిగిన (ఫ్లింత్ ఏరియా, కామన్ ఏరియాలు, కారిడార్స్, బాల్కనీలు, స్టైయిర్‌కేస్ మొ॥గు॥) 1188 చ॥అ॥ల సూపర్ బిల్టప్ ఏరియా విస్తీర్ణము, 2వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 202 యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** కారిడార్, **దక్షిణం:** ఖాళీ ప్రదేశం, **తూర్పు:** ఖాళీ ప్రదేశం, **పడమర:** లిఫ్ట్ & ఖాళీ ప్రదేశం. |
| 19 | శ్రీ చిరంజీవి సుదం (రుణగ్రహీత) | 31-ఆగస్టు-2025* నాటికి బకాయిలు రూ. 56,13,116/- (రూపాయలు యాభై ఆరు లక్షల పదమూడు వేల నూట పదహారు మాత్రమే) | 26-సెప్టెంబర్ -2025 | ఎస్.ఆర్.ఓ. ఉప్పల్ క్రింద, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, మేడిపల్లి మం॥, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ క్రింద, బోడుప్పల్ గ్రా॥, లక్ష్మా రెడ్డి నగర్ వద్ద సర్వే నెం. 144లో 153.33 చ॥గ॥లు లేదా 128.20 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 5 ఉత్తరం-తూర్పు భాగములో ఫ్లింత్ ఏరియా 792 చ॥అ॥లు & 73.58 చ॥మీ॥ల యూనిట్ డి కలిగిన ఇంటి నెం. 9-63/1/5/ఎన్‌పి (పిటిఐఎన్ నెం. 1197109773) యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. 6, **దక్షిణం:** ప్లాట్ నెం. 4 ఈశాన్య భాగము & 5 ఆగ్నేయ భాగము, **ఉత్తరం:** 30"-0" వెడల్పు రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం. 5 పడమటి భాగము. |
| 20 | శ్రీ బండారి రామ్ కుమార్ (రుణగ్రహీత) శ్రీ శ్రీనివాస్ బండారి (సహ-రుణగ్రహీత) | 31-ఆగస్టు-2025* నాటికి బకాయిలు రూ. 61,20,730/- (రూపాయలు అరవై ఒక్క లక్షల ఇరవై వేల ఏడు వందల ముప్పై మాత్రమే) | 26-సెప్టెంబర్ -2025 | మేడ్చల్ -మల్కాజ్‌గిరి జిల్లా, జిహెచ్‌ఎంసి సరూర్‌నగర్ సర్కిల్ క్రింద, ఉప్పల్ మం॥, కొత్తపేట గ్రా॥, ఎస్‌బిహెచ్ కాలనీ, బ్లాక్ నెం. 1 వద్ద సర్వే నెంలు. 128, 130 & 131 లలో 82.6 చ॥గ॥లు లేదా 69.05 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 36 భాగములో గ్రౌండ్ ఫ్లోర్ ఫ్లింత్ ఏరియా 450 చ॥అ॥లు కలిగి ఉన్న ఇంటి నెం. 1-6-602/4 (పిటిఐఎన్ నెం. 1030108876) యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** 30' వెడల్పు రోడ్డు, **దక్షిణం:** 30' వెడల్పు రోడ్డు, **తూర్పు:** ప్లాట్ నెం. 36 భాగము, **పడమర:** ప్లాట్ నెం. 36 భాగము. |
| 21 | డా॥ కె సుబ్బా రెడ్డి (రుణగ్రహీత) | 31-ఆగస్టు-2025* నాటికి బకాయిలు రూ. 42,02,435/- (రూపాయలు నలభై రెండు లక్షల రెండు వేల నాలుగు వందల ముప్పై ఐదు మాత్రమే) | 06-నవంబర్ -2025 | సబ్ జిల్లా మరియు జిల్లా రిజిస్ట్రేషన్ కరీంనగర్ అధికారపరిధి క్రింద, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, కరీంనగర్ జిల్లా, కరీంనగర్ రూరల్ మం॥, ఆరేపల్లి రెవెన్యూ గ్రా॥ (ప్రస్తుతం కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేయబడింది), తీగలగుట్టపల్లి జి.పి. వద్ద సర్వే నెంలు. 220, 224/1, 224/ఆ & 224/ఇ లలోని ప్లాట్‌నెం. 15 లో మొత్తం ఏరియా 166.66 చ॥గ॥లు లేదా 139.32 చ॥మీ॥లు, గ్రౌండ్ ఫ్లోర్ ఫ్లింత్ ఏరియా 1081.25 చ॥అ॥లు, మొదటి అంతస్తు ఫ్లింత్ ఏరియా 1081.25 చ॥అ॥లు, రెండవ అంతస్తు ఫ్లింత్ ఏరియా 1081.25 చ॥అ॥లు కలిగిన ఆర్‌సిసి గృహము ఇంటి నెం. 4-100338 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 10 లో కొత్తగా నిర్మించబడిన ఇల్లు, **పడమర:** 30 అడుగుల రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నెం. 14 లో కొత్తగా నిర్మించబడిన ఇల్లు, **దక్షిణం:** 30 అడుగుల రోడ్డు. |
| 22 | శ్రీమతి గుండా వీరా పద్మ భర్త శ్రీ గుండా కిషోర్ (మరణించినారు) మరియు శ్రీ గుండా కిషోర్ (మరణించినారు) యొక్క ఇతర తెలిసిన మరియు తెలియని చట్టబద్ధ వారసులు, చట్టబద్ధ ప్రతినిధులు, వారసత్వదారులు మరియు కేటాయించబడినవారు | 30-జూన్-2025* నాటికి బకాయిలు రూ. 62,85,587/- (రూపాయలు అరవై రెండు లక్షల ఎనభై ఐదు వేల ఐదు వందల ఎనభై ఏడు మాత్రమే) | 28-ఆగస్టు -2025 | తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ క్రింద, బాచుపల్లి గ్రా॥ మరియు మం॥ వద్ద సర్వే నెంలు. 36/భాగము & 54/భాగములలో ఖాళీ భూమిలో నిర్మించబడిన **"ఇంద్రప్రస్థ రెసిడెన్సీ"** అను నివాస అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లోని (7070 చ॥గ॥లలోనిది) 40 చ॥గ॥ల భూమి అవిభాజ్యవాటాతో పాటు విస్తీర్ణము: 1160 చ॥అ॥ల అమ్మదగిన ఏరియా (సూపర్ బిల్టప్ ఏరియా), 848.69 చ॥అ॥ల కార్పెట్ ఏరియా, ప్రత్యేక బాల్కనీ ఏరియా విస్తీర్ణము 77.43 చ॥అ॥లు మరియు దామాషా కామన్ ఏరియా విస్తీర్ణము 233.88 చ॥అ॥లు, కేటాయించిన ఒక కారు పార్కింగ్ కలిగిన నివాస ఫ్లాట్ నెం. 310 (3వ అంతస్తులోనిది) యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** ఖాళీ ప్రదేశం, **తూర్పు:** ఖాళీ ప్రదేశం, **పడమర:** కారిడార్. |
| 23 | శ్రీ కొదాలి అరుణ్ కుమార్ (రుణగ్రహీత) శ్రీమతి కొదాలి కృపా రాణి (సహ-రుణగ్రహీత) | 30-జూన్-2025* నాటికి బకాయిలు రూ. 66,28,761/- (రూపాయలు అరవై ఆరు లక్షల ఇరవై ఎనిమిది వేల ఏడు వందల అరవై ఒక్కటి మాత్రమే) | 25-ఆగస్టు -2025 | సబ్ జిల్లా సంగారెడ్డి, జిల్లా రిజిస్ట్రార్ సంగారెడ్డి అధికారి పరిధి క్రింద, ఎంపిపి సంగారెడ్డి, సంగారెడ్డి టౌన్ & మం॥లోని సిటీ మున్సిపాలిటీ పరిధి క్రింద, తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లా, మం॥ మరియు టైన్, కల్పకుంట, గణేష్ నగర్, బ్లాక్ నెం. I మరియు వార్డు నెం. 5 వద్ద సర్వే నెం. 198లో 150 చ॥గ॥లు దానికి సమానమైన 125.42 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్‌పై నిర్మించబడిన గ్రౌండ్ ఫ్లోర్‌లో 744.66 చ॥అ॥ల ఫ్లింత్ ఏరియా, మొదటి అంతస్తులో 744.66 చ॥అ॥ల ఫ్లింత్ ఏరియా, రెండింటి మొత్తం ఫ్లింత్ ఏరియా 1489.32 చ॥అ॥లు, ఆర్‌సిసితో రూఫ్ కవర్‌చేయబడిన ఇంటి నెం. 5-1-92/4/1/2/ఏ/1 (పిటిఐఎన్ నెం. 1112017798) యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** దాతకు చెందిన ఖాళీ ప్లాటు, **దక్షిణం:** ఇతరుల ప్లాటు, **తూర్పు:** 20' వెడల్పు రోడ్డు, **పడమర:** ఇంటి నెం. 5-1-91/1. |

*చెల్లింపు మరియు/లేదా రాబట్టుకొనే తేదీ వరకు అయిన వర్తించే విధంగా తదుపరి వడ్డీ, అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు మొదలైన వాటితో.
సదరు రుణగ్రహీతలు ఒకవేళ పైన తెలిపిన విధంగా హెచ్‌డిఎఫ్‌సికి మొత్తమును చెల్లించుటలో విఫలమైనట్లయితే అప్పుడు హెచ్‌డిఎఫ్‌సి సదరు చట్టంలోని సెక్షన్ 13(4) మరియు వర్తించు రూల్స్ క్రింద రుణగ్రహీత(లు)/చట్టబద్ధవారసుడు(లు)/ చట్టబద్ధప్రతినిధి(లు) వారి సెక్యూర్డ్ ఆస్తి(లు)/స్థిరాస్తి(లు) పై వారి స్వంత బాధ్యతపై నష్టాలతో కూడిన పర్యవసానము ఎదుర్కొనవలెను.
కావున సదరు రుణగ్రహీత(లు)/చట్టబద్ధ వారసుడు(లు)/చట్టబద్ధ ప్రతినిధి(లు) వారు సదరు చట్టం క్రింద పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తి(లు)/స్థిరాస్తి(లు) హెచ్‌డిఎఫ్‌సి వారి ముందస్తు వ్రాత పూర్వక అనుమతి లేకుండా వివిధమైన అమ్మకము లేదా లీజు లేదా మరే ఇతరములైన బదిలీలు చేయుటకు నిషేధించడమైనది. ఎవరైనా వ్యక్తి సదరు చట్టములోని నిబంధనలు లేదా దాని క్రింద చేయబడిన రూల్స్‌ను ఉల్లంఘించినట్లయితే అట్టివారు చట్టం క్రింద కారాగారము మరియు/లేదా జరిమానాకు శిక్షార్హులు.

తేది: 29-డిసెంబర్-2025
ప్రదేశం: హైదరాబాద్
హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తరఫున సం/- అధీకృత అధికారి
రిజిస్టర్డ్ ఆఫీస్: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ పరేల్ (వెస్ట్), ముంబై -400020.

## బొకేలు, శాలువాలకు బదులుగా నోట్ బుక్స్, పెన్స్, పెన్సిల్స్ తీసుకురావాలి

**కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్29:(నినాదం):** బుక్స్, పెన్స్, పెన్సిల్స్ లతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. జిల్లా కలెక్టర్ కు 2026 నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలియజేయడానికి వచ్చే అధికారులు, ప్రభుత్వ సిబ్బంది, ఇ తర ప్రజా ప్రతినిధులు ప్రజలు బోకేలు, శాలువాలకు బదులుగా నోట్ బుక్స్, పెన్స్, పెన్సిల్స్ తీసుకు ని రావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు

## వైన్స్ షాపులపై చర్యలు తీసుకోవాలి

**అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత**



**పాలేరు, డిసెంబర్ 29 (నినాదం):** నేలకొండపల్లి స్థానిక పట్టణంలో వైన్స షాపులలో నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు చేపడుతున్నారని వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ ను కలిసి వినతి పత్రం.ఇచ్చిన నేలకొండపల్లి మండలం ని బోదులబండ కు చెందిన బీజేవైయం జిల్లా అధ్యక్షుడు అనంతు ఉపేందర్ గౌడ్ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.నేలకొండపల్లి పట్టణంలో ఉన్న వైన్స్ షాపుల నిర్వహాకులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మద్యం వ్యాపారులు సిండికేట్ గా మారి దోచుకుంటున్నారని ఆరోపించారు. వైన్స్ షాపుల వద్ద రహదారుల వెంట వాహనాలు నిలపటం వలన రాకపోకలకు ఇబ్బందికరంగా మారుతుందని అన్నారు. గ్రామాలలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారని అన్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవటం లేదని ఆరోపించారు.వెంటనే సమగ్ర విచారణ నిర్వహించిన తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్,వెంకటేశ్వర్లు, రమేష్,జీ.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కోయచిలక లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



**ఖమ్మం, డిసెంబర్ 29(నినాదం):** కోయచిలక గ్రామానికి చెందిన లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. ఖమ్మం నియోజకవర్గ పరిధిలోని రఘునాధపాలెం మండలం కోయచిలకలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో కోయచలక గ్రామానికి చెందిన పలువురు అనారోగ్యం కారణంగా హాస్పిటల్ లో చూపించు కొన్నందుకు ఖర్చుల నిమిత్తం,, సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బలుసుపాటి శేషయ్య, ఉపసర్పంచి మాదంశెట్టి హనుమంతరావు,మాజీ ఉపసర్పంచ్ చెరుకూరి పూర్ణచంద్రరావు, మాజీ సర్పంచ్ మేళచెరువు రాంప్రసాద్. లివార్డ్ మెంబర్లులి చెరుకూరి రమాదేవి ముత్తయ్య, చెరుకూరి అనూష కృష్ణారావు,బలుసుపార్టీ వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు అమరం అప్పారావు చెరుకూరి జయరాజు , మాదాసు వెంకటేశ్వర్లు. మేళ్లచెరువు రమేష్ వెంకటేశ్వర్లు నీలం రంగయ్య సత్యనారాయణ పరమయ్య నాగేశ్వరరావు హనుమంతరావు లక్ష్మీనారాయణ గార్లు ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకుల ఎపాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు నేరం

**అతిక్రమిస్తే కఠినచర్యలు తప్పవు**

**నాగర్ కర్నూలు కలెక్టర్ బాదావత్ సంతోష్**





**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 29 (నినాదం):** నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న 183 ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో లింగనిర్ధారణ పరీక్షలు చేస్తే చట్టపరంగా నేరమని ఈ విషయంలో కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్ల అనుమతులు రద్దు చేస్తామని ఈ విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి సలహా సంఘ సమావేశం (డిస్ట్రిక్ లెవల్ అడ్వయిజరీ కమిటీ) సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ జిల్లాలోని స్కానింగ్ సెంటర్ల యాజమాన్యాలు, వైద్యులు స్కానింగ్ చేసిన తర్వాత ఆడ, మగ అని చెబితే క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు స్కానింగ్ సెంటర్ అనుమతులు రద్దు చేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా 39 స్కానింగ్ సెంటర్లకు అనుమతులు ఉన్నాయని, స్కానింగ్ సెంటర్ల పై ప్రత్యేకంగా నిఘా ఉంచాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఆడపిల్లల నిష్పత్తి చాలా తక్కువగా ఉందని,1000 అబ్బాయిలు ఉంటే అమ్మాయిలు 890 మాత్రమే ఉన్నారని,అందుకు కారణం కొన్ని స్కానింగ్ సెంటర్లలో లింగనిర్ధారణ పరీక్షలు జరిపిన అనంతరం అబార్షన్లు చేయడం జరుగుతుందన్నారు. గర్భస్థ పూర్వ పిండ లింగనిర్ధారణ నిషేధ చట్టం 1994 నుంచి అమలులో ఉందని.అతిక్రమించిన వారిని సుప్రీం కోర్టు సూచనల ప్రకారం కఠినంగా శిక్షిస్తామని, చట్టం అమలుకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. చట్టం పట్ల స్కూళ్ళు, కాలేజీల్లో అవగాహన కల్పించాలని,దీనికి అందరి సహకారం అవసరమన్నారు. లింగ నిర్ధారణ చట్టాన్ని అతిక్రమించినట్లయితే శిక్షలు, నోటీసులు, అపరాధ రుసుములు, అనుమతుల రద్దు గురించి క్షుణ్ణంగా వివరించారు. ఈ చట్ట వ్యతిరేక పనులు చేసే వారిని గుర్తించి శిక్షించడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో సైతం ఆడపిల్ల పుడుతుందని తెలిసిన వెంటనే అబార్షన్లు చేయిస్తున్నారని ఇది ఏమాత్రం మంచిదికాదని అలాగే అబార్షన్లు చేసే డాక్టర్లు, ఆసుపత్రులపై ప్రభుత్వం కేసులు నమోదు చేయడంతో పాటు చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ హెచ్చరించారు. అలా లింగ నిర్ధారణ చేసి పుట్టబోయేది ఆడ శిశువు, మగశిశువు అని నిర్ధారించడం చట్టరీత్యా నేరమని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గ్రహించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ దేవ సహాయం, డిఎంహెచ్ఓ డాక్టర్ రవి నాయక్, కమిటీ సభ్యులు డాక్టర్ చెన్నయ్య, జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారిని రాజేశ్వరి, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ చైర్మన్ లక్ష్మణరావు, డాక్టర్ తార సింగ్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ**



**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 29:(నినాదం):** ప్రజావాణిలో ప్రజలు ఇచ్చే దరఖా స్తులను ఆలస్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశిం చారు.సోమవారం ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహిం చిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డితో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరిం చారు.నేలకొండపల్లి గ్రామానికి చెందిన ఐతనబోయిన ఉమ సింగరెడ్డి, సింగరెడ్డిపాలెం రెవెన్యూ పరిధి లోని సర్వే నెంబర్లు 131, 132, 132ఈ లలో తమకు ఉన్న భూమి ని రాజకీయ పలుకుబడితో కొంత మంది ఆక్రమించేందుకు ప్రయత్నిస్తూ బెదిరిస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఈ విషయమై సంబంధిత విభాగాల పర్యవేక్షకులకు వ్రాసి అవసరమైన చర్యలు తీసుకోవాల ని అదనపు కలెక్టర్ సూచించారు. ఖమ్మం రూరల్ మండలం ఏదులా పురంకు చెందిన నంద్యాల శ్రీనివా సరావు, సర్వే నెంబర్లు 101, 104 లో గల ప్రభుత్వ సీలింగ్ భూమి 13 ఎకరాలను 1976-77 సంవత్స రాలలో ఇందిరాగాంధీ ప్రభుత్వం 13 మంది నిరుపేదలకు పంపిణీ చేసిందని, ఆ భూమిని కొంతమంది అక్రమంగా ఆక్రమించుకున్నారని తెలిపారు. భూమిని తిరిగి స్వాధీ నం చేసుకుని అసలైన పట్టాదా రులకు అప్పగించాలని కోరగా, కలెక్టరేట్ ఏఓ ద్వారా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.వైరా మండలం రెబ్బవరం గ్రామానికి చెందిన సుబ్బమ్మ, తన కుమారు డు 30 గుంటల భూమిని బలవం తంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నా డని, తన భూమిని తిరిగి ఇప్పించా లని దరఖాస్తు చేయగా, జిల్లా సంక్షేమ అధికారికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.తిరుమలాయపాలెం మండలం ఇస్లావ త్ తండాకు చెందిన ఇస్లావత్ బుజ్జి, సదరం సర్టిఫికెట్‌లో వికలాం గత్వం తప్పుగా నమోదు కావడం వల్ల దివ్యాంగుల పెన్షన్ నిలిచి పోయిందని, సరైన సర్టిఫికెట్ జారీ చేసి పెన్షన్ పునరుద్ధరించాలని కోరగా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారితో చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డీ ఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్ష రైనా, డీఆర్‌డీఓ సన్యాసయ్య, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మేర సంఘం ఏకగ్రీవ ఎన్నిక

**మేర సంఘ అధ్యక్షుడిగా బోనగిరి లింగం**





**నాగర్ కర్నూల్ ప్రతినిధి డిసెంబర్ 29 (నినాదం) :** మేర కుల సంఘం సభ్యులు సమాజాభివృద్ధి సామాజిక సేవ ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని మేర సంగం నూతన అధ్యక్షులు బోనగిరి లింగం విజ్ఞప్తి చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని మేర (చిప్పొల్లు) కులస్తులు 2026-27 నూతన కార్యవర్గం ఎంపిక చేసినట్లు జిల్లా అధ్యక్షులు తాళ్ల పాండు తెలిపారు. 2026-27 సంవత్సరాల గాను నాగర్ కర్నూలు మేర సంఘం అధ్యక్షులుగా బోనగిరి లింగం, కార్యదర్శిగా రాచర్ల శివకుమార్, కోశాధికారిగా పానుగంటి నరసింహ, గౌరవాధ్యక్షులుగా తాళ్ల బాలరాజ్, ఉపాధ్యక్షులుగా వెంపటి నటరాజ్,సహాయ కార్యదర్శిగా రాచర్ల శ్రీనివాసులు, సలహా దారులు గా రాచర్ల రామ్ మోహన్, గంగాపురం రమేశ్, ప్రచార కార్యదర్శి గా తాళ్ళ యాదగిరి, తాళ్ళ మహేశ్, వర్కింగ్ సభ్యులుగా తాళ్ళ చందు, ఎంపటి ఉదయ్ కుమార్ లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ సంగాభివృద్ధి, సమాజ సేవ,ఆధ్యాత్మిక , ఆర్థిక,అభివృద్ధికి తోడ్పాటు కార్యక్రమాలు చేపట్టాలని సంఘ సభ్యులకు కోరారు. ఈ కార్యక్రమంలో మేర కులస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై బ్యాంకర్లు దృష్టి సారించాలి

**అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**బ్యాంకర్లతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్**



**ఖమ్మం ప్రతినిధి,డిసెంబర్ 29(నినాదం):** ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమా లపై బ్యాంకర్లు ద ృష్టి సారించాలని వాటిని విజయవంతం చేసేందుకు సహకరించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. సోమవారం అదనపు కలెక్టర్ కలెక్టరేట్ లో బ్యాంకర్లతో డీసీసీ, డి. ఎల్.ఆర్.సి. సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడు తూ రెండవ త్రైమాసికం ముగిసే నాటికి ఖమ్మం జిల్లాలో ప్రాధాన్యత రంగం నందు నిర్దేశించుకున్న రుణ పంపిణీ లక్ష్యంలో 54.15 శాతం పూర్తి చేయడం జరిగిందని అదన పు కలెక్టర్ తెలిపారు.2025-26 ఆర్థిక సంవత్స రానికి జిల్లాలో 97 కోట్ల రూపాయ ల విద్య రుణాలు అందించాలని లక్ష్యం పెట్టుకున్న ప్పటికీ ఇప్పటి వరకు కేవలం 14.31 కోట్ల రూపా యలు మాత్ర మే అందజేయడం జరిగిందని, యువతకు, విద్యార్థుల కు విద్య రుణాల పట్ల అవగాహన కల్పించా లని అదనపు కలెక్టర్ సూచించారు.పంట రుణాల పంపి ణీలో బ్యాంకర్లు మంచి పురోగతి సాధిం చారని, వ్యవసాయ ఇన్ ఫ్రా రుణాలకు సంబంధించి కేవలం 19 శాతం మాత్రమే పంపిణీ చేయడా నికి గల కారణాలను అదనపు కలె క్టర్ అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ ఇన్ ఫ్రా పెంపుదలకు బ్యాంకులు ఎటువంటి రుణాలు మంజూరు చేస్తాయి, వాటిని ఎలా రైతులు వినియోగించుకోవాలో అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ వ్యవసాయ అధికారులకు సూచించారు. ఎం.ఎస్.ఎం.ఈ. లకు 2025-26 లో 2968 కోట్ల రుణాల పంపిణీ లక్ష్యం కాగా సెప్టెంబర్ చివరి నాటికి 1503 కోట్ల రుణం పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. 9 వేల 113 స్వశక్తి సంఘాలకు 994 కోట్ల 48 లక్షలు బ్యాంకు రుణాలు అందించామని అధికారులు తెలిపారు. ఈ కార్య క్రమంలో ఎల్డిఎం రవి ప్రసాద్, ఈ డి. ఎస్సీ కార్పొరేషన్ నవీన్ బాబు, గిరిజన సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మి, బ్యాంకు అధికారులు, వివిధ శాఖల అధికారులు, తదిత రులు పాల్గొన్నారు.

# కీలక పదవిలో గురజాల గోపి

**కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం**

**మాజీ కేంద్రమంత్రి రేణుక చౌదరి వెల్లడి**



**మణుగూరు, డిసెంబర్ 29 (నినాదం):** కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడు గురజాల గోపి పార్టీలో మరల కీలక పదవుల్లో నియమిస్తూ, కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం కల్పించనున్నట్లు మాజీ కేంద్రమంత్రి రాజ్యసభ సభ్యురాలు ఫైర్ బ్రాండ్ పేరున్న రేణుక చౌదరి వెల్లడించారు. సోమవారం తమ గృహంలో మర్యాదపూర్వకంగా కలిసిన గురజాల గోపి నీ సాదరంగా ఆహ్వానించి పార్టీలో ప్రత్యేకమైనటువంటి సముచిత స్థానం కల్పించినట్లు ఆమె పేర్కొన్నట్లు ఆయన తెలిపారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీ జెండాను భుజాన్ని తీసుకొని అనేక హాటు పోట్లను ఎదుర్కొన్న గురజాల గోపి గత కొంతకాలం నుంచి స్తబ్ధత గాఉండిపోయారు. ఇటీవలే పార్టీలో మళ్లీ రాజకీయ కార్యకలాపాలో చురుకుగా పాల్గొంటున్నట్లు రేణుకా చౌదరి పేర్కొన్నారు. ముఖ్యంగా నియోజకవర్గంలో ప్రస్తుతం నెలకొన్న రాజకీయ పరిణామాలను ఆమె దృష్టికి గోపి తీసుకొని వెళ్లారు. పార్టీలో కొనసాగుతున్న అంతర్గత సమస్యలపై కూడా తీవ్రంగా చర్చించినట్లు అని పేర్కొన్నారు. నియోజకవర్గంలో పార్టీ పరిస్థితులు, కార్యకర్తల సమస్యలు, ప్రజా సమస్యలపై విస్తృతంగాచర్చించినట్లు పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై సుదీర్ఘంగా సమీక్షించినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో నుండి పునర్జీవన లో గురజాల గోపి పాత్ర కీలకంగా ఉందని ఈ సందర్భంగా రేణుక చౌదరి గుర్తు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా పినపాక నియోజకవర్గం లో పార్టీ పునాదులను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని గురిజాల గోపి ఆమెకి వివరించినట్టు తెలిపారు. అలాగే ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై నమ్మకం పెంచే విధంగా ముందుకు సాగాలని ఆమె గురజాల గోపికి సూచించినట్లు తెలిపారు. స్తబ్దతగా ఉన్న గురిజాల గోపికి పార్టీలో సమోచిత స్థానం కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె పేర్కొన్నట్లు తెలిపారు. ఇదే విషయంపై కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులతో చర్చిస్తానని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రోటోకాల్ గలిగిన మంచి బాధ్యత ఇవ్వటానికి తన వంతు కృషి చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. పార్టీ కోసం కష్టపడే నాయకులను గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అలాగే పార్టీ భవిష్యత్తుపై విజయాలపై రానున్న కాలంలో మంచి ఫలితాలు ఉంటాయని ఆమె ధీమా వ్యక్తం చేసినట్లు పేర్కొన్నారు. పార్టీలో కష్టకాలం ఉన్నప్పుడు పార్టీ ఉనికిని కాపాడేందుకు ధర్నాలు రాస్తారోకోలు ముందు వరుసలో గోపి ఉండి పోరాటం చేసిన నేతని ఆమె పేర్కొన్నారు. అలాగే నియోజకవర్గంలో మహిళా శక్తికి బలం ఎక్కించిన నేత గురజాల గోపిని ఆయన పార్టీకి ఎప్పుడు వెన్నుదన్నుగా నిలిచి ఉంటాడని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. మణుగూరులో రేణుక అక్షరం మహిళా మండలి పేరుతో సామాజిక ఉద్యమాలు మహిళా సమస్యలు పరిష్కార దిశగా చురుకుగా పాల్గొంటున్నట్లు ఆమె పేర్కొన్నారు. పార్టీ అధికారం లేనప్పుడు రైతు సమస్యలు ఉపాధి హామీ పేదల హక్కులపై ఆయన చేసిన పోరాటాలు స్థానికంగా పెద్ద చర్చకు దారి తీసేయని ఆమె పేర్కొన్నట్లు అని తెలిపారు. మహిళా శక్తిని రాజకీయాల్లో తీసుకురావడంలో గోపి చేసిన కృషి ప్రత్యేకంగా గుర్తించబడినట్లు ఆమె పేర్కొన్నట్లు తెలిపారు. పార్టీలో అంతర్గతంగా జరిగిన సమస్యలతో గోపిని పక్కనపెట్టి వేరే వ్యక్తులకు బాధ్యతలు అప్పగించడంతో ఆయన కొంత నిరాశకు గురికాక తప్పలేదని ఆమె పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలను పూర్తిగా నమ్మిన వ్యక్తి గురజాల గోపినీ అందుకే పార్టీని అంటూ పెట్టుకుని ఉండటం జరిగిందని ఆమె పేర్కొన్నట్లు ఆయన తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికై ముందడుగు


**సమస్యలు పరిష్కరిస్తున్న ఉపసర్పంచ్ వార్డ్‌సభ్యులు**



**దమ్మపేట, డిసెంబర్ 29(నినాదం):** స్థానిక సంస్థల ఎన్నికలు అనంతరం నూతన పాలకవర్గాల రాకతో పల్లెలు ప్రగతి బాటలో దూసుకుపోతున్నాయి. మండల పరిధిలోని చిన్నగొల్లగూడెం గ్రామంలో సర్పంచ్ సూచన మేరకు ఉపసర్పంచ్ ముత్తిని రామకృష్ణ, వార్డ్ సభ్యులు మేడి వెంకట్రావు, బేతి వీరాస్వామి తో కలిసి గ్రామాన్ని అభివ ృద్ధి పథంలో నడిపించే దిశగా పారిశుద్యం, వాటర్ వంటి మేజర్ సమస్యలు పై ద్రుష్టి సారిస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం మహాలక్ష్మి అమ్మవారి వీధిలో వాటర్ లికేజి అవుతున్న విషయాన్నీ కాలనీ వాసులు తెలుపగా వెంటనే స్పందించి పారిశుధ్య కార్మికులతో దగ్గరుండి సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రతి వార్డులో ఉన్న ప్రధాన సమస్యలను సమన్వయంతో పరిష్కరించుకుంటూ గ్రామాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తామని తెలిపారు.

# ఘనంగా గణిత అవగాహన సదస్సు





**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 29 (నినాదం) :** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని నారాయణ పాఠశాలలో దిగ్విజయంగా గణిత అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వివిధ రకాల టీఎల్ఎం పరికరాలు తయారు చేసి అదుతేమైన ప్రదర్శన ఇచ్చారు. ముఖ్య అతిథి ఏజీఎం శివాజీ మాట్లాడుతూ ఈ సదస్సు విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసం పెంపొందించడం, టీం వర్క్, గణిత అభ్యాసనం, సృజనాత్మక అభివృద్ధి కి ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కిషోర్, కో ఆర్డినేటర్ రాకేష్, అజీమా, కల్పన, ఎడి.ఇంతియాజ్, వైస్ ప్రిన్సిపల్ విజయలక్ష్మి, మానస,ఏవో సురేష్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## బాధితులను పరామర్శించిన మల్లిబాబు యాదవ్



**ఖమ్మం, డిసెంబర్ 29(నినాదం):** నేలకొండపల్లి మండలం భైరవుని పల్లి గ్రామానికి చెందిన కనక బండి నారాయణ యాదవ్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. సోమవారం నాడు జరిగిన వారి దశదినకర్మ కార్యక్రమాల్లో పాల్గొన్న అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి కుటుంబాన్ని ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. 1992-93 లో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఏర్పడిన గొర్రెల సంఘాల నేపథ్యంలోనే మురళీకృష? గొర్రెల పెంపకం దారుల సంఘం భైరవునిపల్లి ఏర్పడిందని, సంఘం ఏర్పాటుకు కనక బండి నారాయణ గారు చేసిన కృషి మరువలేనిదని మల్లి బాబు యాదవ్ గుర్తు చేశారు. నేను చిన్నవాడిని అయినప్పటికీ ఇలాంటి పెద్దలంతా సహకరించడం వల్లనే ఆరోజున నేను జిల్లా అంతటా తిరిగి సంఘాల అభివృద్ధి కొరకు పాటుపడటం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమం లో కనక బండి వెంకటేశ్వర్లు కనక బండి రమేష్, రెడ్డి బోయిన సత్యనారాయణ, మల్లె బోయిన ఉపేందర్ జొన్నలగడ్డ శ్రీనివాసరావు, బుర్ర కృష్ణ మల్లెబోయిన శ్రీనివాస్, మన్నె కృష్ణ తెలగొర్ల లింగస్వామి, రాసాల కనకయ్య, కనక బండి కనకరాజు, చంద్రకాని మధు నూక చిన్న నాగయ్య, మల్లె బోయిన గోవిందరావు, మరియు తదితర యాదవ బంధువులు మిత్రులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**ఆర్మూరు, డిసెంబర్ 29 (నినాదం):** బాల్కొండ నియోజకవర్గం కమ్మర్పల్లి మండలంలోని ఉప్పులూరు గ్రామానికి చెందిన కొడిమ్యాల సత్య గౌడ్ తల్లి మృతి చెందడం జరిగింది. ఈ విషయం కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న రాష్ట్ర కో-ఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, కమ్మర్పల్లి మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి ఉప్పులూరు గ్రామాన్ని సందర్శించి కొడిమ్యాల సత్య గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆధైర్య పడవద్దని కుటుంబ సభ్యులకు మనోధైర్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, ఉప్పులూరు గ్రామ కాంగ్రెస్ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

## సర్పంచ్‌ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**ఆర్మూరు, డిసెంబర్ 29 (నినాదం):** బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని గ్రామ సర్పంచిగా ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో వడ్డేట్ గ్రామ సర్పంచిగా ఎర్రం శీను విజయం సాధించారు. రాష్ట్ర కో-ఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, మాజీ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి నిజాంబాద్ నుండి కమ్మర్పల్లి కి వెళ్తూ మార్గమధ్యంలో గల మోర్తాడ్ మండలంలోని వడ్డాట్ గ్రామాన్ని సందర్శించి , వడ్డాట్ గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన ఎర్రం శ్రీనివాస్ ను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల రాములు, పలువురు, మండల గ్రామ కాంగ్రెస్ నాయకుల సమక్షంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మానాలమోహన్ రెడ్డి వడ్డాడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో నూతనంగా విజయం సాధించిన ఎర్రం శ్రీనివాసులు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మోహన్ రెడ్డి పూలమాలలు వేసి, శాలువాలు కప్పి సన్మానించి, అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్, మాజీ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన వెంట మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# జిల్లాల పునర్విభజనకు కేబినేట్ ఆమోదం

**కొత్తగా మదనపల్లె, మార్కాపురం, రంపచోడవరం జిల్లాలు**

**రాష్ట్రంలో 28కి పెరగనున్న జిల్లాల సంఖ్య**

**మదనపల్లె కొత్త జిల్లాలో రాయచోటి విలీనం**

**రాజంపేటను కడప జిల్లాకు కేటాయింపు**

**రైల్వే కోడూరును తిరుపతి జిల్లాకు కేటాయింపు**

**గూడూరును తిరుపతి నుంచి నెల్లూరులో విలీనం**

**రాయచోటి మార్పుపై కన్నీరు పెట్టుకున్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి**





**అమరావతి, డిసెంబర్ 29(నినాదం):** జిల్లాల ఏర్పాటు, పునర్విభజనలపై ఏపీ క్యాబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లాల పునర్విభజన ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మంత్రివర్గ నిర్ణయంతో కొత్తగా మదనపల్లె, మార్కాపురం, రంపచోడవరం జిల్లాలు ఏర్పాటు కానున్నాయి. దీంతో రాష్ట్రంలోని జిల్లాల సంఖ్య 28కి పెరగనుంది. దీనికి సంబంధించి తుది గెజిట్ నోటిఫికేషన్ విడుదల కానుంది. అన్నమయ్య జిల్లాలోని రాయచోటిని మదనపల్లె కొత్త జిల్లాకు, రాజంపేటను కడప జిల్లాకు, రైల్వే కోడూరును తిరుపతి జిల్లాకు, గూడూరును తిరుపతి జిల్లా నుంచి నెల్లూరులో కలిపే ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మరోవైపు కొత్తగా 5 రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఏపీ క్యాబినెట్ సమావేశంలో మంత్రి రాంప్రసాద్‌రెడ్డి కన్నీటి పర్యంతమయ్యారు. అన్నమయ్య జిల్లా కేంద్రంగా ఉన్న రాయచోటి మార్పుపై ప్రతిపాదనలు ఉన్న నేపథ్యంలో ఆయన కన్నీరు పెట్టుకున్నారు. మంత్రి రాంప్రసాద్‌ను సీఎం చంద్రబాబు ఓదార్చారు. జిల్లా కేంద్రం మార్చుకుంటే తలెత్తే సాంకేతికపరమైన ఇబ్బందులను మంత్రికి ఆయన వివరించారు. రాయచోటి అభివృద్ధి విషయాన్ని తాను చూసుకుంటానని చంద్రబాబు ఇచ్చారు. రాంప్రసాద్‌రెడ్డి ప్రస్తుతం రాయచోటి నుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గతంలో సాంకేతిక అంశాలను పక్కన పెట్టి జిల్లాల పునర్విభజనను గత వైసీపీ ప్రభుత్వం చేపట్టడం వల్ల పలు సమస్యలు తలెత్తుతున్నాయి. వీటిని పరిష్కరించేందుకు చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటి మార్పుపై స్థానికలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కేంద్రంగా రాయచోటినే ఉంచాలంటూ ఆందోళనలు, నిరసనలకు దిగారు.

ముఖ్యంగా ఈ అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటి మార్పుపై మంత్రి రాం ప్రసాద్ రెడ్డి తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. దాంతో ఈ సమావేశంలో కొద్ది సేపు నిశబ్దం ఆవరించింది. జిల్లా కేంద్రం మార్చుకుంటే ఎదురయ్యే సాంకేతిక ఇబ్బందులను మంత్రి రాం ప్రసాద్‌కు సీఎం చంద్రబాబు సోదాహరణగా వివరించారు. రాయచోటి అభివృద్ధిని తాను చూసుకుంటానంటూ మంత్రి రాం ప్రసాద్ రెడ్డికి సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. అనంతరం అన్నమయ్య జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డితోపాటు రాం ప్రసాద్ రెడ్డి కేబినెట్ నుంచి బయటకు వచ్చారు. కానీ మీడియా ప్రతినిధులతో మాట్లాడకుండానే రాం ప్రసాద్ రెడ్డి బయటకు వెళ్లిపోయారు.

## ఎర్నాకుళం ఎక్స్‌ప్రెస్‌లో మంటలు

**పలు రైళ్ల రాకపోకల్లో ఆలస్యం**




**విశాఖపట్నం, డిసెంబర్ 29(నినాదం):** అనకాపల్లి జిల్లా ఎలమంచిలి వద్ద ఎర్నాకుళం ఎక్స్‌ప్రెస్‌లో మంటలు చెలరేగాయి. ఈ నేపథ్యంలో విశాఖ నుంచి విజయవాడ వైపు వెళ్లే పలు రైళ్లతో పాటు విశాఖకు రావాల్సిన మరికొన్ని ఆలస్యంగా నడుస్తున్నాయి. విశాఖ నుంచి విజయవాడ వైపు వెళ్లాల్సిన ఉదయ్ ఎక్స్‌ప్రెస్, పూరీ-తిరుపతి, ఈస్ట్‌కోస్ట్, బెంగళూరు హంసఫర్, షాలిమార్-చర్లపల్లి(18045), విశాఖ-లింగంపల్లి (12805), విశాఖ-గుంటూరు (17240) ఎక్స్‌రైళ్లు 3-4 గంటలు ఆలస్యమయ్యాయి. విశాఖకు రావాల్సిన గోదావరి, తిరుపతి-హావ్‌డా కూడా ఆలస్యంగా నడుస్తున్నాయి. ఎలమంచిలిలో ఆగే రైళ్లను అధికారులు విశాఖలో నియంత్రించి పంపుతున్నారు. ఎలమంచిలిలో స్టాప్ లేని వాటిని యథావిధిగా పంపిస్తున్నారు. వందేభారత్, జన్మభూమి సూపర్‌ఫాస్ట్ రైళ్లు విశాఖ నుంచి యథావిధిగా బయల్దేరాయి. పలు రైళ్లు ఆలస్యంగా నడుస్తుండటంతో అనకాపల్లి రైల్వేస్టేషన్‌లో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. సింహాద్రి, జన్మభూమి ఎక్స్‌ప్రెస్‌ల కోసం పెద్ద ఎత్తున నిరీక్షిస్తున్నారు. ఎలమంచిలిలో జనరల్ టికెట్లను రైల్వే అధికారులు నిలిపివేశారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని ప్రయాణికులకు సూచించారు. రైలు ప్రమాదం నేపథ్యంలో పలు స్టేషన్లలో హెల్ప్‌లైన్ నంబర్లను దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఏర్పాటు చేశారు. రైళ్ల సమాచారానికి సంబంధించిన వివరాలను కాల్ చేసి తెలుసుకోవచ్చని పేర్కొన్నారు.

## ఎర్నాకులం ఎక్స్‌ప్రెస్ ప్రమాదంలో సజీవదహనమైన చంద్రశేఖర్

**బ్యాగులో నోట్లకట్టలు, బంగారం లభ్యం**



**విశాఖపట్నం, డిసెంబర్ 29(నినాదం):** అనకాపల్లి జిల్లా ఎలమంచిలి వద్ద ఎర్నాకుళం ఎక్స్‌ప్రెస్ రైలులో మంటలు చెలరేగి, ప్రమాదంలో రెండు బోగీలు దగ్ధమయ్యాయి. ఈ ఘటనలో విజయవాడకు చెందిన చంద్రశేఖర్ సుందర్ (70) అనే వ్యక్తి సజీవ దహనమయ్యారు. మృతుడికి చెందిన బ్యాగులో భారీగా నగదు, బంగారం ఉన్నట్లు రైల్వే పోలీసులు గుర్తించారు. చంద్రశేఖర్ కుటుంబసభ్యుల సమక్షంలో బ్యాగును తెరిచి చూడగా రూ. 5.80లక్షల నగదు, బంగారం ఉన్నట్లు నిర్ధరించారు. చాలా వరకు నోట్లకట్టలు కాలిపోయి ఉన్నాయి.

## చెస్ చాంపియన్‌లకు సీఎం అభినందనలు

**అమరావతి, డిసెంబర్ 29(నినాదం):** ఫిడే వరల్డ్ రాపిడ్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్య పతకాలు సాధించిన తెలుగు తేజాలు అర్జున్ ఎరిగైసి, కోనేరు హంపిలను ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడు మనస్ఫూర్తిగా అభినందించారు. దోహ వేదికగా జరిగిన ఈ ప్రతిష్టాత్మక టోర్నీలో అర్జున్ ఎరిగైసి ప్రదర్శించిన నైపుణ్యాన్ని కొనియాడారు. దిగ్గజ క్రీడాకారుడు విశ్వనాథన్ ఆనంద్ తర్వాత ఈ ఘనత సాధించిన ఏకైక భారతీయ పురుష క్రీడాకారుడు అర్జున్ అని సీఎం ప్రశంసించారు. తెలంగాణ ముద్దుబిడ్డగా అర్జున్ సాధించిన ఈ విజయం భారత చెస్ చరిత్రలో ఒక నూతన అధ్యాయాన్ని లిఖించిందని, ఇది దేశానికే గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. మరోవైపు మహిళల విభాగంలో కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్న గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపిని కూడా సీఎం చంద్రబాబు నాయుడు అభినందనలతో ముంచెత్తారు. ఛాంపియన్లు అంటే ఒక్క విజయంతో ముగిసిపోయేవారు కాదని, అత్యున్నత స్థాయి పోటీల్లో నిలకడగా రాణించే సాహసం గలవారని హంపిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ వేదికపై ఆమె కనబరుస్తున్న అంకితభావం, నిలకడ, ప్రతిభ కోట్లాది మందికి స్ఫూర్తిదాయకమని సీఎం తెలిపారు. తెలుగు రాష్ట్రాల కీర్తిని దశదిశలా చాటుతున్న ఈ ఇద్దరు మేధావులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.

# తిరుమలలో వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు

**ఉత్తర ద్వార దర్శనానికి భారీగా ఏర్పాట్లు**

**క్యూలైన్లలో భక్తులకు అన్నప్రసాదాలు**

**టోకెన్లు ఉన్నవారికే దర్శన భాగ్యం**



**తిరుమల, డిసెంబర్ 29(నినాదం):** శ్రీవారి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనానికి భారీగా ఏర్పాట్లు చేశారు. డిసెంబర్ 30 నుండి జనవరి 8వ తేది వరకు నిర్వహించనున్న ప్రతిష్టాత్మక వైకుంఠ ద్వార దర్శనాలకు విచ్చేసే భక్తులకు స్వామివారి దర్శనాన్ని దివ్య అనుభూతిగా మార్చేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి అన్నారు. ఈసారి వైకుంఠ ద్వార దర్శనాలకు టోకెన్ల కేటాయింపులో విధానాత్మక మార్పులు తీసుకొచ్చినట్లు చెప్పారు. వైకుంఠ ద్వార దర్శన విధులకు వచ్చిన సిబ్బంది వ్యవస్థను పూర్తిగా అర్థం చేసుకుని సమన్వయంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా 24 గంటలు అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని అధికారులతో అన్నారు. భక్తుల భద్రత, రద్దీ నిర్వహణకు ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా అత్యాధునిక ఏఐ సాంకేతికత వినియోగిస్తున్నట్లు చెప్పారు. ఈ సాంకేతికత ద్వార భక్తులు, వాహనాల రద్దీపై ప్రత్యక్ష పర్యవేక్షణ కొనసాగుతుందని పేర్కొన్నారు. టీటీడీ, పోలీస్, విజిలెన్స్ విభాగాల నుండి ఐటీ నిపుణులు సమన్వయంతో పని చేస్తూ ఎప్పటికప్పుడు భక్తుల సమాచారాన్ని అప్డేట్ చేస్తూ వైకుంఠం క్యూ కాంప్లెక్స్-1 లోని ఇంటిగ్రేటెడ్ ఏఐ కమాండ్ కంట్రోల సెంటర్ లో ప్రదర్శించాలని చెప్పారు. భవిష్యత్తులో తిరుమలకు వచ్చే భక్తుల కోసం సమస్య రహిత వ్యవస్థను నిర్మించేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని తెలియజేశారు. వైకుంఠ ద్వార దర్శనాలకు విచ్చేసే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విస్తృత ఏర్పాట్లు చేసినట్లు టీటీడీ అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరి తెలిపారు. క్యూలైన్లలో ఏర్పాటు చేసిన తాగునీటి కొళాయిలు, అన్న ప్రసాదం పంపిణీ, మరుగుదొడ్ల సౌకర్యాలను పరిశీలించి భక్తులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. వైకుంఠ ద్వార దర్శనాలు పురస్కరించుకుని చాలా వరకు ఏర్పాట్లను ఇప్పటికే పూర్తి చేశామని చెప్పారు. భక్తుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని క్యూలైన్లలో పలు మార్పులు చేపట్టామని తెలిపారు. క్యూలైన్లలో భక్తులు కూర్చునేవిధంగా ఏర్పాట్లు చేయడంతో పాటు, తాగునీటి సౌకర్యం, క్యూలైన్లకు అనుసంధానంగా అదనపు మరుగుదొడ్లు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు చెప్పారు. చలికాలం కావడంతో క్యూలైన్లలోని అన్న ప్రసాదాల పంపిణీ కేంద్రాల్లో అన్న ప్రసాదాలు చల్లబడకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకునే ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. అదేవిధంగా భక్తులకు తాగునీరు అందించేందుకు అదనంగా మొబైల్ వాటర్ డ్రమ్స్, మూడు మొబైల్ ఫుడ్ వ్యాన్లు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. భక్తుల కోసం టీటీడీ అందుబాటులో ఉంచిన సదుపాయాలను వినియోగించు కునేందుకు వివిధ భాషల్లో సూచిక బోర్డులను కూడా క్యూలైన్లలో మరియు ముఖ్యమైన ప్రాంతాల్లో ఏర్పాటు చేశామన్నారు. భక్తులందరూ టీటీడీ క్యూలైన్లలో కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకుని సంయమనంతో స్వామివారిని దర్శించుకోవాలని తెలియజేశారు. తిరుమల శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనాలను పురస్కరించుకుని విచ్చేసే భక్తుల రద్దీ దృష్ట్యా డిసెంబర్ 28 నుండి జనవరి 7వ తేది వరకు తిరుపతిలోని భూదేవి కాంప్లెక్స్ లో భక్తులకు ఇచ్చే -ూఆ టోకెన్ల జారీని రద్దు చేయడం జరిగింది. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని సహకరించవలసిందిగా భక్తులకు టీటీడీ విజ్ఞప్తి చేయడమైనది. తిరుమల శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనాలు. తొలి మూడు రోజులు అనగా, డిసెంబర్ 30, 31 మరియు జనవరి 01వ తేదీల్లో ఈ-డిప్ ద్వారా టోకెన్లు పొందిన భక్తులకు మాత్రమే వైకుంఠ ద్వార దర్శనం. టోకెన్ పొందిన భక్తులు తమకు కేటాయించిన తేదీలలో నిర్దేశిరచిన సమయానికి మాత్రమే తిరుమలలోని దర్శన ప్రవేశ మార్గాలకు చేరుకోవాల్సి ఉంటుంది. వైకుంఠ ఏకాదశి నుంచి పదిరోజుల పాటు తిరుమలలో భక్తులకు ఏ ఇబ్బందులూ రాకుండా పక్కాగా ఏర్పాట్లు చేసినట్లు తితిదే అదనపు ఈఓ వెంకయ్య చౌదరి వెల్లడించారు. తొలిరోజు ప్రొటోకాల్ దర్శనాలు ముగిసిన వెంటనే స్లాటెడ్ సర్వదర్శనం మొదలవుతుంది. సోమవారం అర్ధరాత్రి తర్వాత 1:30 నుంచి మంగళవారం రాత్రి 11:45 గంటల మధ్య.. 20 గంటల పాటు సామాన్యులకే అవకాశం కల్పిస్తాం. సుమారు 70వేల మందికి దర్శనం చేయించాలన్నది లక్ష్యం. ఏ రోజు టోకెన్ పొందితే, అదేరోజు దర్శనం చేయించేలా గంటలవారీగా లెక్కలు కట్టి అమలుచేస్తాం. ఇందుకోసం ఏఐ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను వినియోగించనున్నాం. భక్తులు టోకెన్‌పై నిర్దేశిరచిన సమయానికి, సూచించిన ప్రదేశానికి రావాలి. వేచి ఉండే భక్తులకు పులిహోర, చక్కెర పొంగలి, దద్దోజనం తదితర 16 రకాల ఆహార పదార్థాలు సిద్ధం చేస్తున్నాం. మొదటి మూడు రోజులు 24 గంటలూ అన్నప్రసాదాలు, వేడి పానీయాలు కాఫీ, టీ, బాదం పాలు, చిన్నపిల్లలకు పాలు సిద్ధంగా ఉంటాయి. నిత్యం 4.30 లక్షల లడ్డూలు అందుబాటులో ఉంచుతున్నాం. లడ్డూ కౌంటర్ల వద్ద రద్దీ తగ్గించేందుకు డిజిటల్ పేమెంట్ కియోస్కులు ఏర్పాటుచేశాం. నగదురహితంగా స్లిప్పులు పొంది నేరుగా లడ్డూలు తీసుకోవచ్చు. పూర్తిగా ఆటోమేటెడ్ సిస్టమ్‌లో గదులు కేటాయిస్తున్నాం. కొత్తగా అందుబాటులోకి వచ్చిన వెంకటాద్రి నిలయం (పీఎసీ -5)లో అద్భుత వసతులున్నాయి. భక్తులు గదుల కోసం వేచిచూడకుండా, ఇక్కడ స్నానాదులు ముగించుకుని తమ స్లాట్ ప్రకారం దర్శనానికి వెళ్తే మంచిదని సూచించారు.

## తిరుమల దర్శనం పేరుతో సీఐని మోసం చేసిన కేటుగాళ్లు

**తిరుమల, డిసెంబర్ 29(నినాదం):** సైబర్ నేరగాళ్లు ఎంతటి వారినైనా బురిడీ కొట్టించగలమని మరోసారి నిరూపించారు. సామాన్యులను పక్కన పెట్టి, ఏకంగా సైబర్ నేరాలను అరికట్టే విభాగంలో పనిచేస్తున్న అధికారులనే తమ వలలో చిక్కుకునేలా చేశారు. రాచకొండ సైబర్ క్రైమ్ విభాగంలో ఇన్‌స్పెక్టర్లుగా విధులు నిర్వర్తిస్తున్న ఇద్దరు అధికారులు సైబర్ మాయగాళ్ల చేతిలో మోసపోయి ఏకంగా రూ. 43 లక్షల వరకు పోగొట్టుకోవడం ప్రస్తుతం పోలీస్ వర్గాల్లో సంచలనంగా మారింది. వీరిలో ఒకరు ఆన్‌లైన్ ట్రేడింగ్ పేరుతో భారీగా నష్టపోగా, మరొకరు భక్తి ముసుగులో జరిగిన మోసానికి బాధితుడిగా మారారు. ఈ ఘటనలు నేరస్తుల చాకచక్యాన్ని, వారు అనుసరిస్తున్న ఆధునిక పద్ధతులను స్పష్టం చేస్తున్నాయని నిపుణులు అంటున్నారు. అయితే వారి ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ సైబర్ నేరాలను అరికట్టడంతో పోలీసులు కూడా ముందుంటున్నారు. పైకి మోసంలా కనిపిస్తున్నప్పటికీ నేరస్తులను పట్టుకోవడానికి పోలీసులు పన్నిన వ్యూహం కూడా కావొచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. వివరాల్లోకి వెళ్తే..

**ట్రేడింగ్ పేరుతో మోసం**

రాచకొండ సైబర్ క్రైమ్ స్టేషన్‌లో పనిచేస్తున్న ఒక సీఐకి ఆన్‌లైన్ ట్రేడింగ్ ద్వారా భారీ లాభాలు వస్తాయంటూ కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ఆశ చూపారు. వాట్సాప్ గ్రూపుల ద్వారా పరిచయమైన వారు, నకిలీ ట్రేడింగ్ యాప్‌లతో నమ్మించి ఆయనతో పెట్టుబడులు పెట్టించారు. ఆరంభంలో లాభాలు వస్తున్నట్లు నమ్మించి, విడతల వారీగా సుమారు రూ. 39 లక్షలు వసూలు చేశారు. తీరా నగదు డ్రా చేసుకుందామనేసరికి సాంకేతిక కారణాలు చెప్పి అదనపు నగదు డిమాండ్ చేయడంతో తాను మోసపోయానని సదరు అధికారి గుర్తించారు. దీంతో నేషనల్ సైబర్ క్రైమ్ పోర్టల్లో ఫిర్యాదు అందజేశారని తెలుస్తోంది.



**శ్రీవారి పేరిట టోకరా**

తిరుమల శ్రీవారి దర్శనం పేరుతో మరో సీఐని కేటుగాళ్లు బురిడీ కొట్టించారు. నిందితుడు తాను ఒక రిటైర్డ్ అదనపు ఎస్పీనంటూ పరిచయం చేసుకుని, తనకు టీటీడీలో ఉన్నత స్థాయి పరిచయాలు ఉన్నాయని నమ్మించాడు. ప్రోటోకాల్ దర్శనం, విమాన టిక్కెట్లు, తిరుమలలో గదులు కేటాయిస్తామంటూ నమ్మించి బాధితుడి నుంచి రూ. 4 లక్షలు వసూలు చేశాడు. చివరి నిమిషం వరకు ఏమాత్రం అనుమానం రాకుండా ప్లాన్ చేసిన నిందితుడు, డబ్బులు తీసుకున్న తర్వాత ఫోన్ స్విచ్ఛాఫ్ చేశాడు. చివరకు తాను మోసపోయానని గ్రహించిన సీఐ, తాను పనిచేస్తున్న స్టేషన్‌లోనే స్వయంగా ఫిర్యాదు చేయడం గమనార్హం. ప్రస్తుతం ఈ రెండు కేసులపై నేషనల్ సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదులు నమోదయ్యాయి. ఉన్నతాధికారులు లోతైన దర్యాప్తుకు ఆదేశించారని సమాచారం.

# కోనసీమ కొబ్బరికి మహర్దశ

**• రెండు చోట్ల ఇంక్యుబేషన్ సెంటర్ల ఏర్పాటు**



**కోనసీమ, డిసెంబర్ 29(నినాదం):** కోనసీమ అంటేనే కొబ్బరి పంటకు కేరాఫ్ అడ్రస్. అయితే ఇప్పటివరకు కేవలం కాయలను విక్రయించడం లేదా కురిడీ తయారు చేయడానికే పరిమితమైన రైతులు, ఇకపై అంతర్జాతీయ స్థాయి విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ దిశగా అడుగులు వేయబోతున్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కొబ్బరి రైతులకు, మహిళా స్వయం సహాయక సంఘాలకు, యువ పారిశ్రామికవేత్తలకు చేయూతనిచ్చేలా ప్రభుత్వం భారీ ప్రాజెక్టులను సిద్ధం చేస్తోంది. జిల్లాలో కొబ్బరికి సంబంధించిన విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీని ప్రోత్సహించేందుకు రెండు సరికొత్త ఇంక్యుబేషన్ సెంటర్ల ఏర్పాటుకు ప్రభుత్వం ముందడుగు వేస్తోంది.

**మామిడికుదురులో 'కొబ్బరి పార్క్'**

సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో మామిడికుదురు మండలంలో దాదాపు రూ.10 కోట్ల వ్యయంతో ఒక భారీ ఇంక్యుబేషన్ సెంటర్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది. ఇక్కడ కొబ్బరి రైతులకు అవసరమైన శిక్షణతో పాటు పరిశ్రమల స్థాపనకు అవసరమైన సాంకేతిక సహకారాన్ని అందించనుంది. ప్రస్తుతం ఈ కేంద్రాన్ని మరింత విస్తరించేలా ప్రతిపాదనలు సిద్ధమవుతున్నాయి.

**ఉప్పలగుప్తం వద్ద కొత్త కేంద్రం :** అమలాపురం నియోజకవర్గ పరిధిలోని ఉప్పలగుప్తం వద్ద సుమారు మూడు ఎకరాల విస్తీర్ణంలో మరో కొత్త కొబ్బరి ప్రాసెసింగ్ ఇంక్యుబేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని జిల్లా యంత్రాంగం నిర్ణయించింది. ఈ కేంద్రం ద్వారా స్థానిక యువతకు, మహిళా సంఘాలకు ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయి.

**విలువ ఆధారిత ఉత్పత్తులపై దృష్టి**

సాధారణ కొబ్బరికాయల అమ్మకం కంటే, వాటిని ప్రాసెస్ చేసి ఉత్పత్తులుగా మార్చడం ద్వారా రైతులకు 10 రెట్లు ఎక్కువ ఆదాయం లభిస్తుందని నిపుణులు చెబుతున్నారు. వర్జిన్ కొబ్బరి నూనె, కొబ్బరి చిప్స్, కొబ్బరి పాలు కొబ్బరి చక్కెర వంటివి తయారు చేయడంపై శిక్షణతో పాటు కావాల్సిన పరికరాలను అందజేయనున్నట్లు పేర్కొంటున్నారు. తద్వారా రైతులకు మరింత ఆదాయం చేకూరుతుందని అంటున్నారు.

**ఇంక్యుబేషన్ సెంటర్ల ప్రయోజనాలు**

ఈ కేంద్రాల ద్వారా కేవలం శిక్షణే కాకుండా స్టార్టప్ హ్యాండ్ హోల్డింగ్ (చేయూత) కూడా లభిస్తుంది. ఆధునిక యంత్రాల వినియోగంపై రైతులకు అవగాహన కల్పిస్తారు. ఉత్పత్తుల నాణ్యత పరీక్ష, మార్కెటింగ్ మెళకువలు నేర్పిస్తారు. ఒకే చోట ప్రాసెసింగ్ సౌకర్యాలు ఉండటం వల్ల రైతులకు ఖర్చులు తగ్గుతాయి. 'ఒక జిల్లా - ఒక ఉత్పత్తి' కింద కోనసీమ కొబ్బరి ఉత్పత్తులకు ప్రత్యేక బ్రాండ్ ఇమేజ్ కల్పించడం జరుగుతుంది.

**నిపుణుల పర్యవేక్షణ**

ఈ ప్రాజెక్టుల అమలును పర్యవేక్షించేందుకు తమిళనాడు, కేరళ వంటి పొరుగు రాష్ట్రాల నుంచి కొబ్బరి పరిశ్రమ నిపుణులు కోనసీమలోని ప్రాజెక్టు ప్రాంతాలను సందర్శించనున్నారు. జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ నేతృత్వంలో ఈ ప్రక్రియ ఇప్పటికే వేగవంతమైంది. గ్రామీణ ప్రాంతాల్లో చిన్న చిన్న యూనిట్లను ఏర్పాటు చేయడం ద్వారా నిరుద్యోగ యువతకు, మహిళలకు పెద్ద ఎత్తున ఉపాధి లభిస్తుందని ప్రభుత్వం ఆశిస్తోంది.


# ఏపిలో తగ్గిన క్రైమ్ రేటు

**మహిళలకు రక్షణకు పెద్దపీట**

**మత్తు పదార్థాల రవాణా, సెల్‌ఫోన్లు రికవరీలో పురోగతి**

**సాంకేతిక పరిజ్ఞానంతో నేరాల అదుపునకు కృషి**


**2025 వార్షిక నేర నివేదిక విడుదలలో డిజిపి హరీష్ కుమార్ గుప్తా**




**అమరావతి, డిసెంబర్ 29(నినాదం):** గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది ఏపీలో క్రైం రేటు బాగా తగ్గిందని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తెలిపారు. పోలీస్ శాఖ తీసుకున్న నిర్ణయాల వల్ల నేరాల సంఖ్య గణనీయంగా తగ్గిందన్నారు. 2025 సంవత్సరానికి గాను వార్షిక నేర నివేదికను సోమవారం ఏపీ డీజీపీ విడుదల చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. మహిళలకు రక్షణ, మత్తు పదార్థాల రవాణా, సెల్‌ఫోన్లు రికవరీ వంటి అనేక వాటిలో మంచి పురోగతి సాధించామని చెప్పుకొచ్చారు. నిరంతరం సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ఈ నేరాలను మరింత తగ్గించేలా నూతన ఏడాదిలో పోలీసులు పని చేస్తారన్నారు. వచ్చే పదేళ్లల్లో పోలీసింగ్ ఎలా ఉంటుందనే దానిపై వర్క్‌షాపు నిర్వహిస్తున్నామని అన్నారు. పోలీసు విధుల్లో వచ్చిన మార్పులు, సాంకేతిక పరిజ్ఞానం, ఎలా అందిపుచ్చుకోవాలో వివరిస్తామని తెలిపారు. సంక్రాంతి పండుగ తర్వాత ఈ వర్క్‌షాపు ఉంటుందని వెల్లడించారు. అలాగే ఇటీవల కీలక కేసులను కూడా ప్రస్తావిస్తూ.. ఎలా చేధించారో వివరిస్తామని తెలిపారు. సరికొత్త పోలీసింగ్ కనిపించేలా ఈ వర్క్‌షాపు ద్వారా అందరికీ తెలియచేస్తామన్నారు. అప్పా ఒక్కటే మనకు పెండింగ్‌లో ఉందని.. దానిపై త్వరలోనే ప్రకటన వస్తుందని తెలిపారు. చట్టానికి అందరూ సమానమే అని.. వ్యతిరేకంగా వెళ్లేవారిపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఇందులో విజయం, అపజయం ఉండదని.. చట్టాన్ని చేతుల్లోకి తీసుకున్న వారిపై చర్యలు తీసుకోవమే తమ విధి అని స్పష్టం చేశారు. సేఫ్ ఏరియా అనుకుని కొంతమంది నక్సలైట్లు ఏపీలోకి వచ్చారని.. కానీ ఎప్పటికప్పుడు తాము నిఘా ఉంచి వారందరినీ పట్టుకున్నామన్నారు. సైబర్ నేరాలకు సంబంధించి చైనాలో పెద్ద గ్యాంగ్స్ ఉన్నాయని తెలిపారు. మోసం జరిగిన వెంటనే ఆ దేశానికి నగదు వెళ్లిపోతుందని చెప్పారు. అందుకే ఇటువంటి కేసులలో నగదు వాపస్ అనేది చాలా కష్టమైన పని అని తెలియజేశారు. ఇటువంటి మోసాల పట్ల ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కేంద్రం ఇచ్చిన నివేదిక ప్రకారం 36వ స్థానంలో ఏపీ ఉందనే వార్తలు వాస్తవం కాదని తేల్చిచెప్పారు. అది పాత సిస్టమ్ అని.. మన డేటాకు, వారి డేటాకు మధ్య ఉన్న తేడా వల్ల అలా వచ్చిందన్నారు. అప్పుడు వారి డ్యాష్ బోర్డులో తప్పు ఉందని తాము వారికి లేఖ రాశామని అన్నారు. ఇప్పుడు చూడండి.. డ్యాష్ బోర్డులో ఏపీ ఎక్కడ ఉందో తెలుస్తుందని తెలిపారు.

# ప్రత్యేక ప్రాజెక్టుగా ఇళ్లు నిర్మించి ఇస్తాం

**• మంత్రి నారాయణ**



**విశాఖపట్నం, డిసెంబర్ 29(నినాదం):** వేలంపేటలోని పేద కుటుంబాల కోసం ప్రత్యేక ప్రాజెక్ట్ చేపడతామని.. ఆ ప్రాజెక్ట్ ద్వారా వీలైనంత త్వరగా ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి ఇస్తామని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ అన్నారు. విశాఖపట్నంలోని దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ తో కలిసి వేలంపేటలో ఆయన సోమవారం పర్యటించారు. పర్యటనలో మంత్రి వెంట మేయర్ పీలా శ్రీనివాస రావు, డిప్యూటీ మేయర్ గోవింద రెడ్డి ఉన్నారు. అందులో భాగంగా పూర్ణా మార్కెట్ సమీపంలోని వేలంపేటలని స్లమ్ ఏరియాలో నివసిస్తున్న వారి ఇండ్లకు స్వయంగా వెళ్లారు. ఇంట్లో వారిని పలకరించి వారి సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నివాసితులు మాట్లాడుతూ తమకు సరైన నివాసాలు లేవని.. దాని వల్ల ఎండా, వానా కాలాల్లో అవస్థలు పడుతున్నామని మంత్రికి వివరించారు. తమకు పక్కా ఇండ్లను నిర్మించి ఇవ్వాలని కోరారు. వారి వినతిపై మంత్రి నారాయణ స్పందిస్తూ.. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు విశాఖ పట్నంలో స్లమ్ ఏరియాల్లో పర్యటిస్తున్నాం అన్నారు. సీఎం సూచనల మేరకు స్లమ్స్ లో ఉండేవారి పరిస్థితిని తెలుసుకోవడానికి స్వయంగా వచ్చామన్నారు. వేలంపేటలో నివసిస్తున్న వారి పరిస్థితి తన మనసును కదిలించిందన్నారు. అత్యంత దయనీయ స్థితిలో వారు జీవితం సాగించడం బాధాకరమన్నారు. కొన్నేళ్లుగా 177 కుటుంబాలు ఇక్కడే ఉంటున్నాయని తెలుసుకున్నాం అన్నారు. వారందరికీ కూడా ప్రభుత్వం తరపున తగిన సహాయం చేస్తామన్నారు. అందులో భాగంగా 177 కుటుంబాలకు ఇండ్ల నిర్మాణం కోసం ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. వేలంపేట వాసుల అవస్థలపై సీఎంతో చర్చించి వీలైనంత త్వరగా ప్రత్యేక ప్రాజెక్టు చేపడతామన్నారు. తద్వారా వారికి పక్కా ఇళ్లను అందిస్తామని హామీనిచ్చారు.

సంపాదకీయం

### కెసిఆర్ మాటలకు


## చింతకాయలు రాలేనా ?

మాటలకు చింతకాయలు రాలుతాయా అంటే..రాలుతయానే అంటారు మాజీ సిఎం కెసిఆర్. ఎందుకంటే ఆయన మాటలతోనే పదేళ్లపాటు ఓట్లు రాల్చుకున్నారు. ఇప్పుడు మళ్లీ అదే ప్రయోగానికి సిద్ధం అవుతు న్నారు. రెండేళ్లుగా ఫాంహౌజ్‌కే పరిమితమైన కేసీఆర్ ఇకపై తోలు తీయడానికి తానే స్వయంగా రంగం లోకి దిగబోతున్నట్లు ప్రకటించడం తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. ఇంతకాలం విపక్షనేతగా ఆయన విఫలం అయ్యారు. తోలు తీయడానికి ముందు గత 9 ఏళ్ల పాపాల గురించి ప్రశ్నిస్తున్న వారికి సమాధానం చెప్పివుంటే హుందాగా ఉండేది. ధరణి,ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం అక్రమాలు, ఇ- కార్ రేసింగ్ తదితర వినతి కేసులు చాలానే ఉన్నాయి. వీటికి సమాధానం చెప్పడం లేదు. పైగా కెసిఆర్ కొడుకు లొట్టపీసు కేసులని బెదిరింపులకు దిగారు. ఏతావాతా రాజకీయ నేతల భాష జుగప్సాకరంగా మారింది. ఉన్నట్టుండి తెలంగాణ రాజకీయాలలో తెలంగాణ సెంటిమెంటును రగిలించడానికి కేసీఆర్ ప్రయత్నించడం కేవలం రాజకీయంగా మళ్లీ పట్టు సాధించేందుకే తప్ప మరోటి కాదు. మళ్లీ నీళ్లు,నిధులు, నియామకాలు అంటూ నినదిస్తానని ప్రకటించినట్లు సమాచారం. తెలంగాణ ఏర్పడి పన్నెండేళ్ల తరవాత ఇంకా తెలంగాణ సెంటిమెంట్‌తో ఆడుకునే వారికి ప్రజలు గుణపాఠం చెప్పాలి. తెలంగాణపై బీఆర్ఎస్‌కు మాత్రమే పెటెంట్ ఉన్నట్లుగా బిఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారు. తమ హయాంలో పదేళ్ల మోసాలపై మాత్రం మాట్లాడడం లేదు. ఇదంతా కేవలం రాజకీయ డ్రామా అని మాత్రం ప్రజలకు కూడా తెలుసు. వరుస ఓటములతో బిఆర్ఎస్ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. కంటోన్మెంట్,జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో ఓటమితో పాటు, పంచాయితీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ఆధిక్యం చాటింది. దీంతో ఇక కెటిఆర్‌తో లాభం లేదనుకున్నాడేమో ..కెసిఆర్ స్వయంగా రంగంలోకి దిగుతానని ప్రకటించారు. గతకొంతకాలంగా బిఆర్ఎస్ నేతలు కెటిఆర్, హరీష్ రావులు ఇదే ప్రకటిస్తూ వస్తున్నారు. మరోవైపు కూతురు కవిత జనంజాగృతి బాటతో బిఆర్ఎస్ నాటి పాలనా వైఫల్యాలను తూర్పారాబడుతున్నారు. ఆనాడు జరిగిన తప్పిదాలకు క్షమాపణలు కోరుతున్నారు. అభివృద్ధి, బంగారు తెలంగాణ పేరుతో జరిగిన ప్రచారమంతా డొల్ల అని ఆమె కళ్లముందే కనిపిస్తుంటే.. వలపోస్తున్నారు. ఇప్పటి వరకు ఎన్నికలు ఎప్పుడు జరిగినా తాము అధికారంలోకి వచ్చినట్టేనని భారత రాష్ట్ర సమితి నాయకులు కలలుకంటూ వచ్చారు. గత ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు కూడా రాలేదు. అధికార కోల్పోయాక జరిగిన తర్వాత వచ్చిన కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడం, సర్పంచ్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ మంచి ఫలితాలు సాధించడంతో సిఎం రేవంత్ రెడ్డి రెట్టించిన ఉత్సాహంతో కెసిఆర్‌పై విరుచుకు పడుతున్నారు. అసెంబ్లీకి రా తేల్చుకుందామని, చర్చిద్దామని సవాళ్లు విసరుతున్నారు. ఇప్పుడు కూడా మౌనంగా ఉంటే బాగండ దనో ఏమో కెసిఆర్ ..సై అంటూ సవాళ్లు విసిరారు. అందుకే కృష్ణా జలాల్లో తెలంగాణ వాటాను రేవంత్‌రెడ్డి వదులుకోవడానికి సిద్ధపడడం ద్వారా మహబూబ్‌నగర్ జిల్లాకు అన్యాయం చేస్తున్నారని సరికొత్త వివాదాన్ని తెర మీదకు తెచ్చారు. చంద్రబాబుతో కుమ్మక్కయి రేవంత్‌రెడ్డి మహబూబ్‌నగర్ జిల్లాకు ద్రోహం చేస్తున్నారని కెసిఆర్ వాదన మొదలు పెట్టారు. తెలంగాణలో బీఆర్ఎస్‌కు రాజకీయంగా అవసరం వచ్చినప్పుడల్లా చంద్రబాబు బూచి చూపడం కెసిఆర్‌కు అలవాటుగా మారింది. 2018లో చంద్రబాబును బూచిగా చూపించి బొడ్లో కత్తిపెటుటుకుని తిరుగుతున్నాడని ప్రచారం చేశారు. కేసీఆర్ ప్రచారం ఫలించి రెండవ పర్యాయం అధికారంలోకి వచ్చారు. 2023 ఎన్నికల్లో అది పనిచేయలేదు. దీంతో ఇప్పుడు నీళ్ల విషయంలో చంద్రబాబు, రేవంత్‌రెడ్డి కలిసి తెలంగాణకు, ముఖ్యంగా మహబూబ్‌నగర్ జిల్లాకు అన్యాయం చేస్తున్నారని కొత్త పల్లవితో సభలు పెట్టేందుకు సిద్ధం అయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ వాసి అయినందున ఆయన తన సొంత జిల్లాకు అన్యాయం చేసుకుంటారని ఎవ్వరు కూడా అనుకోరు. చంద్రబాబుతో కుమ్మక్కు అవుతారనడానికి ఆధారాలు లేవు. ఏ రాజకీయ నాయకుడైనా సొంత ప్రాంత ప్రయోజనాలను పణంగా పెట్టి రాజకీయాలు చేస్తారని అనుకోవడానికి లేదు. అందులోనూ కెసిఆర్‌ను ఇక అధికారంలోకి రానివ్వనని శపథం కూడా చేశారు. పాలమూరు రంగారెడ్డిపై చర్చకు సిద్దమని సవాల్ విసిరారు. అందుకేనేమో కెసిఆర్ కూడా ప్రస్తుతానికి ఈ అంశాన్ని రాజకీయంగా వాడుకోవాలని చూస్తున్నారు. నీటి అంశాలపై ప్రజలు వెంటన స్పందిస్తారి అనుకుని ఉంటారు. ప్రజల్లో సెంటిమెంటును రగిలించడానికి ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల్లో బహిరంగ సభలు పెట్టాలని కేసీఆర్ నిర్ణయించుకున్నట్లుగా కనిపిసోంది. ఉంది. తెలంగాణలో పెట్టుబడులను ఆకర్షించడానికి ఫ్యూచర్ సిటీలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రైజింగ్ సమ్మిట్ నిర్వహించడాన్ని ఎగతాళి చేసారు. నిజానికి తాను ద్వేషించే రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడాన్ని జీర్ణించుకోలేకనే రెండేళ్లుగా ఫామ్‌హౌజ్‌కు పరిమితం అయ్యారు. అసెంబ్లీకి కూడా రాకుండా పోయారు. తన దృష్టిలో అల్పుడైన రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం కెసిఆర్ సహా బిఆర్ఎస్ శ్రేణులకు ఇప్పటికీ మింగుడు పడడం లేదు. దీనికితోడు సొంతంగా వ్యూహాలతో కాంగ్రెస్‌కు బలం చేకూరుస్తున్నారు. రాజకీయంగా తాను చేసిన పొరపాట్లను సరిదిద్దుకోవడానికి కెసిఆర్ ఏనాడూ ప్రయత్నించలేదు.పొరపాట్లను గుర్తించి సరిదిద్దుకుంటారని అనుకుంటే అలా జరగడం లేదు. అందుకే ప్రజలను మోసం చేసి రేవంత్‌రెడ్డి అధికారం లోకి వచ్చారని ప్రచారం చేస్తున్నారు. ఉద్యమ సమయంలో ప్రజల్లో ఉండే భావోద్వేగాలు ఎల్లకాలం ఉంటాయని ఇంకా కేసీఆర్ నమ్ముతున్నారు. అందుకే కృష్ణాజలాల పేరుతో రాజకీయానికి పావులు కదుపుతున్నారు. రాజకీయాల్లో అతిశయంతో పనిచేస్తే ఓటమి తప్పదు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పాలకులగా విస్మరించారు. ఇప్పుడు ప్రజలకోసం అని బయలుదేరితే ప్రజలు నమ్ముతారని అనుకోవడం కెసిఆర్ మూర్ఖత్వమే అవుతుంది.

## ముక్కోటి ఏకాదశి అత్యంత పవిత్రం

**వైకుంఠ ద్వారాలు తెరిచి ఉంచే రోజు**

**30న ముక్కోటి ఏకాదశి పర్వదినం**



**తిరుమల,డిసెంబర్29(నినాదం):** ఏడాదికి 24 ఏకాదశులు వస్తాయి. సూర్యుడు ఉత్తరాయణానికి మారే ముందు వచ్చే ధనుర్మాస శుద్ధ ఏకాదశినే వైకుంఠ ఏకాదశి లేదా ముక్కోటి ఏకాదశి అంటారు. సూర్యుడు ధనుస్సులో ప్రవేశించిన అనంతరం మకర సంక్రమ ణం వరకు జరిగే 'మార్గం' మధ్య ముక్కోటి ఏకాదశి వస్తుంది. ఈ రోజున వైకుంఠ వాకిళ్లు తెరుచుకొని ఉంటాయని వైష్ణవాలయాలలో గల ఉత్తర ద్వారం దగ్గర భక్తులు తెల్లవారుజామునే భగవద్దర్శనార్ధం వేచి ఉంటారు. ఈ రోజు మహావిష్ణువు గరుడ వాహనారూఢుడై మూడు కోట్ల దేవతలతో భూలోకానికి దిగివచ్చి భక్తులకు దర్శనమిస్తాడు కనుక దీనికి ముక్కోటి ఏకాదశి అనే పేరు వచ్చిందంటారు. ఈ ఒక్క ఏకాదశి మూడు కోట్ల ఏకాదశులతో సమమైన పవిత్రతను సంతరించుకున్నందువల్ల దీన్ని ముక్కోటి ఏకాదశి అంటారని కూడా చెబుతారు. ముక్కోటి ఏకాదశి నాడే హాలాహలం, అమృతం రెండూ పుట్టాయి. ఈ రోజునే శివుడు హాలాహలం మింగాడు. మహాభారత యుద్ధంలో భగవద్గీతను కృష్ణుడు అర్జునునికి ఇదే రోజున ఉపదేశించాడని విశ్వాసం ఉంది. ఈ రోజున వైష్ణవ ఆలయాల్లో ప్రత్యేక పూజలు, హోమాలు, ప్రవచనాలు, ప్రసంగాలు ఉంటాయి. ఈ రోజున ముఖ్యమైనవి ఉపవాసం, జాగరణ. అటు తర్వాత జపం, ధ్యానం. విష్ణుపురాణం ప్రకారం ఇద్దరు రాక్షసులు తనకు వ్యతిరేకంగా ఉన్నా మహావిష్ణువు వారి కోసం తన వైకుంఠ ద్వారాలను తెరిచాడనీ, తమ కథ విని, వైకుంఠ ద్వారం గుండా వస్తున్న విష్ణు స్వరూపాన్ని చూసిన వారికి వైకుంఠం ప్రవేశం కల్పించాలనీ వారు కోరారు. అందుచేతనే ఆ రోజును వైకుంఠ ద్వారాన్ని తలపించే విధంగా వైష్ణవ ఆలయాల్లో ద్వారాలను ఏర్పాటు చేస్తారు. మామూలు రోజుల్లో దేవాలయాల ఉత్తర ద్వారాలు మూసి ఉంచుతారు. కానీ ఈ రోజు భక్తులు ఆ ఉత్తరద్వారం గుండా వెళ్ళి దర్శనం చేసుకొంటారు. తిరుపతిలో కూడా ఈ రోజును వైకుంఠద్వారం పేరిట ఉన్న ప్రత్యేక ద్వారాన్ని తెరిచి ఉంచుతారు. పద్మ పురాణం ప్రకారం విష్ణువునుంచి ఉద్భవించిన శక్తి ముర అనే రాక్షసుడిని సంహరించిన రోజు వైకుంఠ ఏకాదశి. ముర అనే రాక్షసుడి దురాగతాలు భరించలేక దేవతలు విష్ణువు శరణువేడగా ఆయన వాడితో తలపడి వాడిని సంహరించేందుకు ప్రత్యేక అస్త్రం కావాలని గ్రహించి బదరికాశ్రమంలోని హైమావతి గుహలోకి ప్రవేశించాడు. అక్కడ విశ్రమిస్తున్న విష్ణువును ముర సంహరించేందుకు ప్రయత్నించగా ఆయన నుంచి ఒక శక్తి ఉద్భవించి తన కంటి చూపుతో మురను కాల్చి వేసింది. అప్పుడు విష్ణువు సంతసించి ఆమెకు ఏకాదశి అనీ పేరు పెట్టి వరం కోరుకోమని చెప్పాడు. ఆ రోజున ఉపవాసం ఉన్న వారి పాపాలను పరిహరించాలని ఆమె కోరింది. ధనుర్మాస శుక్ల ఏకాదశి రోజున ఉపవాసం ఉన్న వారికి వైకుంఠప్రాప్తి కలుగుతుందని విష్ణువు వరమిచ్చాడు. వైకుంఠ ఏకాదశి రోజు ముర బియ్యంలో దాక్కుంటాడని, అందుకే బియ్యంతో చేసిన ఏ పదార్థం తినకుండా ఉండాలని అంటారు. ఈ రోజున ఉపవాసం ఉంటే మిగతా 23 ఏకాదశులు ఉపవాసం ఉన్నట్టే అని విష్ణుపురాణం చెబుతోంది. ముర అంటే తామసిక, రాజసిక గుణాలకు, అరిషడ్వర్గాలకు ప్రతీక. వీటిని ఉపవాస జాగరణల ద్వారా జయిస్తే సత్వ గుణం లభించి తద్వారా ముక్తికి మార్గం ఏర్పడుతుంది. వరి అన్నంలో ముర నివాసం ఉంటాడు కనుక మందబుద్ధిని ఇచ్చిని జాగురూకతను దెబ్బతీస్తాడని అంతరార్థం. ఏకాదశినాడు ఉపవాసం ఉండి, ద్వాదశినాడు అన్న దానం చేస్తారు. ఒకరోజు భోజనం చేయక తరువాతి రోజు చేయడం వలన జిహ్వకు భోజనం రుచి తెలుస్తుంది. గీతోపదేశం జరిగిన రోజు కనుక 'భగవద్గీత' పుస్తకదానం చేస్తారు.

## ఎలాంటి విలువలు ఉండాలో తెలుసుకోండి

**స్వేచ్ఛ..అంటే అర్ధనగ్న ప్రదర్శన కారాదు**

**రచన: లక్ష్మి మదన్**




**గజ్వేల్,డిసెంబర్29(నినాదం):** ఇంటి నుండి క్రమశిక్షణ మొదలవుతుంది. బాల్యంలో తల్లి మార్గదర్శి. ఆమె ఏం చెప్పినా పిల్లలు తప్పకుండా పాటిస్తుంటా రు. ఆ తర్వాత తండ్రి పాలనలో పిల్లలు ఎన్నో నేర్చుకుం టున్నారు. ఇది మన భారతీయ సంస్కృతి. విద్య, వినయం, వస్త్రధారణ ఇవన్నీ ముందుగా తల్లి ద్వారా పిల్లలు నేర్చుకుంటారు. ముఖ్యంగా పిల్లలు తల్లిని గమనిస్తుంటారు. ఆమె కట్టు బొట్టును ఇష్టపడతారు. ఏమరు పాటులో ఎప్పుడైనా తల్లి ముఖంలో బొట్టు కనబడకపోతే చిన్నారి చేతులతో బొట్టు తెచ్చి పెడతారు. ఇది అందరికీ అనుభవమే. చీర కొంగు కాస్త పక్కకు జరిగితే, ఆ బిడ్డడు ముఖ్యంగా మగ పిల్లవాడు తల్లి కొంగు సరి చేస్తాడు. వాడికి తెలియకుండానే తల్లి బాగుండాలి అని కోరుకుంటాడు. ఇవన్నీ ఏ రాజ్యాం గం లోనూ రాసి ఉండవు. కాలక్రమేణా నేర్చుకుంటున్నాము. అనాదిగా ఆకులు కట్టుకున్న మనిషి మెల్లమెల్లగా వస్త్రాలను ధరించడం ఎలా నేర్చుకున్నాడో ,అలాగే నెమ్మదిగా ఈ తరంలో కొందరు ముందు కు వెళ్లకుండా మళ్లీ ఆదిమానవుడి వైపు వెళ్ళిపోతున్నారు. స్వేచ్ఛ అనేది ఒకరు ఇస్తే వచ్చేది కాదు. మనకి మనం నియం త్రించుకునేది. 'నీ ఇష్టం వచ్చినట్లుగా ఉండు' అని చెప్తే, పరిమితులు దాటి ఉండమని చెప్పడం కాదు. నువ్వు ఎలా ఉండాలో నిర్ణయించుకోవాలి అని అర్థం. నీ శరీరాన్ని నలుగురిలోకి వెళ్ళినప్పుడు ఎలాంటి దుస్తులతో అలంకరించుకోవాలి అనేది ఆలోచించుకోవాలి. నలుగురిలోకి వెళితే నీకు నచ్చిన బట్టలు కాదు కట్టుకోవాల్సింది. ఏ వలువ ధరిస్తే విలువ పెరుగుతుందో అది ఆలోచించు కోవాలి. అలాగని చీరలే కట్టుకోవాలి అనే సిద్ధాంతం ఎక్కడా లేదు. నిండుగా ఉన్న ఏ వస్త్ర ధారణ ఏదైనా స్త్రీకి అందమే!

ఇంట్లో తల్లిదండ్రులకు కూడా పిల్లల వస్త్రధారణ గురించి చెప్పే హక్కు లేదు అనడం ఎంతవరకు సబబు? రేపు ఆ పిల్లలు ఏ విధంగానైనా నష్టపోతే తల్లిదండ్రులకే కదా బాధ కలిగేది. ఇలా మాట్లాడిన వాళ్లు వచ్చి రక్షణ కల్పిస్తారా? కొందరు వితండ వాదనలు చేస్తారు. ఎన్నో ఆకృత్యాలు పిల్లలు వృద్ధుల మీద జరుగుతున్నాయి. మరి వాళ్లే దుస్తులు ధరించారని? అని. దానిని ఈ విషయంతో ముడి పెట్టవద్దు. మనిషి మృగంగా మారినప్పుడు అలాంటి ఆకృత్యాలు జరుగుతాయి. సమాజంలో ఉన్నప్పుడు మనిషి లోపల ఉన్న వికృతమైన కోరికను స్పృషించడం ద్వారా తీర్చుకోవాలని ప్రయత్నం చేస్తాడు. నా స్వేచ్ఛ నా ఇష్టం అనేది ఎవరికి వర్తించదు. ఆ స్వేచ్ఛ కావాలనుకుంటే ఇంటి వరకే పరిమిత చేసుకోవాలి. సభ్య సమాజంలో ఉన్నప్పుడు కొన్ని పరిమితులను పాటించాలి. అర్ధనగ్న వస్త్రధారణ చేసుకొని, వారితోపాటు రక్షించే వారిని వెంట తీసుకొని వెళ్లాలట? ఆ వెంట తీసుకెళ్లే రక్షకుల బదులుగా నిండుగా వస్త్రం కప్పుకుంటే ఎంతో మేలు కదా! చిన్న విషయాన్ని అంత పెద్దదిగా ఎందుకు ఆలోచించాలి? విలువైన వస్తువులన్నీ లాకర్లలో పెట్టుకుంటాము. ఇంట్లో భద్రంగా దాచుకుంటాము. కానీ శరీర భాగాలు అంతకన్నా విలువ లేనివా? వాటిని నిర్లజ్జగా ప్రదర్శించడం ఎంతవరకు సమంజసం? ప్రతి ఒక్కరూ న్యాయం వైపు స్పందిస్తారు. అలాగే న్యాయం వైపే స్పందించారు. ఒక మహిళ మరో మహిళను సపోర్టు చేయడానికి ఇష్టపడుతుంది. కానీ పరిమితులు దాటిన మహిళలను ఏ మహిళ సపోర్ట్ చేయడానికి ఇష్టపడదు. మన ఇంట్లో నాన్న ,అన్న, తమ్ముడు, కొడుకు ఎవరికైనా మనకి హితవు చెప్పే హక్కు ఉంది. ఎందుకంటే వారిలో ప్రేమ, ఆప్యాయత తమ వారి రక్షణ బాధ్యత ఇవన్నీ ఉంటాయి. తన వారికి ఏమైపోతుందో అనే ఆందోళన కూడా ఉంటుంది. ఫలానా వారి ఇంటి ఆడపిల్ల అంటే గౌరవంగా చూడాలి అని ఆకాంక్ష కూడా ఉంటుంది. అదంతా తప్పేమీ కాదు. దానిని భూతద్దంలో నుండి చూసి స్పందించాల్సిన అవసరం లేదు. అవును మన వాళ్ళు మనకు చెప్పే తీరుతారు. అలాగే సమాజంలో అలాంటి స్థానాన్ని తీసుకొని మంచి చెప్తే అర్థం చేసుకొని ఆచరించి చూపించాలి. అంతేకానీ పంతానికి పోయి మరింత నిర్లజ్జగా వ్యవహరిస్తామంటే రేపు నష్టపోయేది వారే. రేపటి తరానికి వారు చేయబోయే నష్టం చాలా ఎక్కువ. రేపు వారి పిల్లల దృష్టిలో కూడా చులకన అయిపోతారు. ఇలా ఆలోచిస్తే ఏ మహిళ అసహ్యమైన దుస్తులు వేసుకొని నలుగురులోకి రారు. ఆడవాళ్ళకే ఆంక్షలా? అనే ప్రశ్న వేస్తున్నారు. మరి ఎక్కువగా ఆడవాళ్ళకే నష్టం జరుగుతుంది. ఇంట్లో తల్లిదండ్రులు మగవాళ్ళకి కూడా చెప్పే తీరుగా చెప్తుంటారు. కానీ నలుగురిలో ఒక వస్త్రం జారిపోతే మగవాడు పెద్దగా ఇబ్బంది పడడేమో! మరి అదే స్త్రీ కి ఎలా ఉంటుంది? ప్రాణం పోయినట్లుగా అనిపిస్తుంది. ఇక విషయం మీద మహిళలతో పాటు పురుషులు కూడా మంచిగా స్పందిస్తున్నారు అంటే ఇంకా అర్థం కావడం లేదా? మా స్వేచ్ఛ మాకు ఉండాలి అని అనుకున్నప్పుడు అవతల చూసే వారి కళ్ళు వాళ్ల స్వేచ్ఛ కోరుకుంటాయి! వెనకట ఒక సామెత ఉంది చింత కాయలకు ఆజ్ఞ కాని, గుటకలకు కాదు కదా అని! అంటే ఒక చెట్టుకు చింతకాయలు ఉంటే అవి కోసుకుంటే మనం ఉల్లంఘన చేసినట్లే. కానీ అవి చూసి నోరూరుతే ఆ తోటమాలికి అవసరం లేదు కదా! ఇది ఈనాటి సామెత కాదు ఏనాటిదో! మన పెద్దలు ఇలాంటివి ఊరికనే చెప్పారా? నీ వస్త్రధారణ చూసి అవతలి వారు గుటకలు వేయడంలో వారి స్వేచ్ఛ అది.. మహిళా వాదులం అంటూ ఇష్టమున్న వ్యాఖ్యలను చేయడం మానుకొని, సమాజానికి ఏది ఉపయోగమో అది చేయండి. ఎంతోమంది మహిళా వాదులు చాలా మంచిగా విషయాలు అర్థం చేసుకుని సమాజానికి వివరిస్తున్నారు. ఇది చాలా మంచి పరిణామం. ఎక్కడ ఆడవాళ్లు గౌరవింపపడతారో అక్కడ దేవతలు పూజింపబడతారు. గౌరవింపబడేలాగా మనం ఉండాలి. అలాగే మగవారి దృష్టి కోణం కూడా మారాలి.

## హెచ్-1 వీసాలపై కక్ష సాధింపు ధోరణి

**-అధికాంలోకి వచ్చిన ఏడాదిగా బెదిరింపులు**

**-ట్రంప్ తీరుపై ఇంటాబయటా విమర్శలు**




**న్యూఢిల్లీ,డిసెంబర్29(నినాదం):** వీసా కష్టాలు ఇప్పట్లో తీరేలా లేవు. భారత విదేశాంగశాఖ అమెరికాతో సంప్రదింపులు జరిపినట్లు విదేశాంగశాఖ ప్రతినిధి తెలిపారు. అయితే ఇదంతా కేవలం భారత్ పట్ల ట్రంప్ అనుసరిస్తున్న వ్యతిరేక వైఖరిగానే గుర్తించాలి. ప్రజలు ఇబ్బంది పడుతున్నా, టెక్ కంపెనీలు సూచించినా ట్రంప్ వైఖరిలో మార్పు రాలేదు. డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత భారత్‌కు భారీ స్థాయిలో నష్టం వాటిల్లింది. ఇప్పటి వరకు ఆయన తీసుకున్న నిర్ణయాలు అన్ని రకాలుగా భారత్‌ను కష్టాల్లో పడేశాయి. హెచ్ 1 బీ వీసాల ఫీజు భారీగా పెంచేశారు. హెచ్ 1బీ వీసా ఫీజులను ఏడాదికి 1,00,000 డాలర్లు వరకు పెంచారు. హెచ్ 1బీ వీసాల రుసుము పెంచిన కొన్ని రోజులకు మరో దారుణమైన నిర్ణయం తీసుకున్నారు. విదేశీ చిత్రాల పై ఏకంగా 100 శాతం టారీఫ్‌లు విధించారు. అమెరికాలో భారతీయ సినిమాలకు మంచి ఆదరణ ఉంటుంది. అమెరికా తీసుకున్న ఈ నిర్ణయంతో భారత చిత్ర పరిశ్రమపై తీవ్ర ప్రభావం పడింది. ఇంతటితో ట్రంప్ కక్ష సాధింపు చర్యలు ఆగలేదు. భారత్‌నుంచి అమెరికాకు ఎగుమతి అయ్యే బియ్యంపై 50 శాతం టారీఫ్‌లు విధించారు. ఒకరకంగా చెప్పాలంటే 2025లో భారత్, అమెరికాల మధ్య సంబంధం టారీఫ్‌ల వివాదంతోటే గడిచిపోయింది. అవకాశం ఉన్న ప్రతీ దానిపై ట్రంప్ టారీఫ్‌లు వేసేశారు. తమ దేశంతో వాణిజ్య ఒప్పందాలు చేసుకోలేదన్న కోపంతో ఈ నిర్ణయాలు తీసుకున్నారు. వాణిజ్య ఒప్పందాలు చేసుకోలేదన్న కారణంతో ఆగస్టు నెలలో భారత్‌పై ఏకంగా 50 శాతం టారీఫ్‌లు వేశారు. రెండు దేశాల మధ్య చర్చలు జరిగినా ఫలితం లేకుండా పోయింది. రష్యాతో ఇండియా ఆయిల్ కొనుగోలు చేయటం ఇష్టం లేని ట్రంప్ బెదిరింపులకు దిగారు. రష్యాతో వ్యాపారం మానుకోకపోతే మరిన్ని టారీఫ్‌లు వేస్తామని హెచ్చరింరు. ఇలాంటి సమయంలో గత ఆగస్టు నెలలో ప్రధాని మోదీ చైనా పర్యటనకు వెళ్లారు. అక్కడ మోదీ, పుతిన్, జిన్ పింగ్ కలిశారు. పలు ఒప్పందాలు చేసుకున్నారు. ఈ ముగ్గురూ కలవటంపై ట్రంప్ తన సోషల్ మీడియా ఖాతాలో సెప్టెంబర్ 5వ తేదీన క్రిప్టిక్ మెసేజ్ పెట్టారు. డిసెంబర్ 8వ తేదీన అధ్యక్షుడు ట్రంప్ వైట్ హౌస్‌లో మాట్లాడుతూ అమెరికాలోని రైతులకోసం మల్టీ బిలియన్ డాలర్ రిలీఫ్ ఫ్యాకేజ్‌ను ప్రకటించారు. ఈ సందర్భంగా భారత్, ఇతర ఆసియా దేశాలనుంచి అమెరికాకు ఎగుమతి అవుతున్న వ్యవసాయ ఉత్పత్తులపై విమర్శలు సైతం గుప్పించారు. ఇతర దేశాలనుంచి వస్తువుల్ని అమెరికాలోకి దిగుమతి చేసుకోవటం స్థానిక ఉత్పత్తిదారులకు సవాలుగా మారిందని అన్నారు. స్థానిక ఉత్పత్తిదారులను రక్షించటం కోసం, దిగుమతులకు అడ్డుకట్ట వేయటం కోసం భారీ మొత్తంలో టారిఫ్‌లు వేస్తామని స్పష్టం చేశారు. ఆయన మాట్లాడుతూ.. రైతులు ఎంతో అవసరమైన జాతీయ ఆస్తి. అమెరికాకు వెన్నెముక లాంటి వారని అన్నారు. రష్యా, చైనాలను తమ దారిలోకి తెచ్చుకోవడానికి భారత్‌ను అమెరికా పావుగా వాడుకుంటోందని అమెరికాకు చెందిన రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ట్రంప్ తీసుకునే నిర్ణయాల వల్ల అమెరికాకు లాభం కంటే నష్టమే ఎక్కువగా ఉందని అంటున్నారు. ఇది ఇలాగే కొనసాగితే రాబోయే సంబంధాలు మరింత దారుణంగా దెబ్బతింటాయని హెచ్చరిస్తున్నారు. అయితే, రెండు దేశాల మధ్య భవిష్యత్ వాషింగ్టన్, ఢిల్లీ తీసుకునే నిర్ణయాలపైనే ఆధారపడి ఉంటుందని చెబుతున్నారు. 2026లో అయినా రెండు దేశాల మధ్య సంబంధాలు మెరుగుపడతాయని అమెరికన్లు కూడా ఆశగా ఉన్నారు. ముఖ్యంగా వీసా వ్యవహారాలపై సరైన నిర్యం తీసుకోకుంటే తక్షణ ఇబ్బందులు తప్పేలా లేవు.

### ద్వారకా తిరుమలలో

## ఏకాదశికి ఏర్పాట్లు

**వేకువజామున 5గంటల నుంచే ఉత్తరద్వార దర్శనం**



**ఏలూరు,డిసెంబర్29(నినాదం):** ఈనెల 30వ తేదీన ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉదయం 5 గంటల నుంచి ఉత్తర ద్వార దర్శనం ప్రారంభం అవుతుంది. భక్తులు ఉత్తర ద్వారం ద్వారా స్వామి వారి దర్శనాన్ని చేసుకుంటారు.ద్వారకా తిరుమలకు ఈనెల 30వ తేదీన ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులు భారీగా తరలి రానున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ అధికారులు అన్నీ ఏర్పాట్లు చేస్తున్నారు. సామాన్య భక్తులతో పాటు వీఐపీలు కూడా వచ్చే అవకాశం ఉందని ఆలయ అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో పోలీసులు కూడా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఏడాది స్వామి వారి గిరిప్రదక్షిణ, నిజరూప దర్శనంతో పాటు ప్రత్యేక పూజలు జరుగుతాయని ఆలయ అధికారులు పేర్కొన్నారు. స్వామివారి గిరి ప్రదక్షిణ ఈనెల 29వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభం కానుంది. ఆలయ మొదటి మెట్టు వద్ద నుంచి ఈ ప్రదక్షిణ మొదలుకానుంది. గిరి ప్రదక్షిణ ఆలయం నుంచి సుమారు 5 కిలోమీటర్ల దూరం వరకు కొనసాగుతుంది. గిరి ప్రదక్షిణ నేపథ్యంలో భక్తులు స్వామి వారి ఆలయం చుట్టూ పాదయాత్ర చేస్తారు. ఆలయంలో స్వామి వారి నిజరూప దర్శనం ఈనెల 29వ తేదీ సాయంత్రం 6 గంటలకు ఉండనుంది. ఈ క్రమంలో భక్తులు స్వామి వారి పూజా అర్చనలో పాల్గొని నిజరూపాన్ని ప్రత్యక్షంగా దర్శించుకునే అవకాశాన్ని ఆలయ అధికారులు కల్పిస్తారు. ఇందు కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

## అంతరిక్ష రంగంలో భారత్ ముందంజ

"విక్రం సారాభాయ్ ని భారత అంత రిక్ష పరిశోధనా వ్యవస్థకు పితామహు డిగా" అభివరి?స్తారు. 1957లో రష్యా మొట్ట మొదటి శాటిలైట్ అయిన స్పుత్నిక్‌ను ప్రయోగించి నపుడు శాటి లైట్ యొక్క ఆవశ్యకతను అప్పటి ప్రధాన మంత్రి అయిన నెహ్రూకు వివరించి, 1962లో, భారత అణుశక్తి వ్యవస్థ పితా మహుడ యిన హోమీ భాభా పర్యవేక్షణలో ఇండియన్ నేష నల్ కమిటీ ఫర్ స్పేస్ రిసెర్చ్‌ను ఏర్పర చాడు విక్రం సారాభా య్. కేరళలో త్రివేండ్రం వద్ద తుంబా ఈక్వటోరి యల్ రాకెట్ లాంచింగ్ స్టేషన్ నెల కొల్పి అమెరికా, రష్యాల నుండి దిగు మతి చేసుకున్న రాకెట్లను ప్రయో గిస్తూ ఉపరి తలాన్ని అధ్యయం చేయ డం మొదలు పెట్టారు. అనతికాలం లోనే భారతదేశం స్వదేశీయంగా పూర్తి స్థాయి రాకెట్లను తయారు చేసి, ఉపరి తల అధ్యయంలో పురోగతి సాధించింది. ఉపగ్రహాలను తయారు చేయడమే కాకుండా వాటిని ప్రయోగించే సామ ర్థ్యా న్ని కూడా కలిగి ఉండాల్సిన అవ శ్యకతను గుర్తించిన సారాభాయ్, ఉప గ్రహ వాహకనౌక రూపకల్పన మొద లు పెట్టాడు. అలా తయారైనదే సెటిలైట్ లాంచ్ వెహికిల్. ఇస్రో తయారు చేసిన తొలి పూర్తిస్థాయి ఉప గ్రహానికి భారత గణిత, ఖగోళ శాస్త్ర వేత్త అయిన "ఆర్యభట్ట" పేరు పెట్టా రు. భారత దేశపు మొట్ట మొదటి ఉపగ్రహం ఆర్యభట్టను 1975 ఏప్రిల్ 19న అప్పటి సోవియట్ యూనియన్ నుండి విజయ వంతంగా ప్రయోగించారు. ఇన్‌శాట్ భారత జాతీయ ఉప గ్రహ వ్యవస్థ అనేది సమాచారం, వాతావరణం, ప్రసారాలు మొదలయిన బహుళ ప్రయోజనాల కోసం ఇస్రో తయారు చేసిన ఉపగ్రహాల శ్రేణి. 1983లో మొదలయిన ఇన్‌శాట్, ఆసియా, పసిఫిక్ దేశాల్లో అతిపెద్ద ఉపగ్రహాల వ్యవస్థ. ప్రస్తుతం 199 ట్రాన్స్ పాండర్లతో భారతదేశం లోని దాదాపు అన్ని టెలివిజన్, రేడియోలకు మాధ్యమంగా ఉన్న ఈ ఉపగ్రహాలను కర్నాటకలోని హస్సన్, భోపాల్ ల నుండి అనుక్షణం పర్యవేక్షిస్తుంటారు. తద్వారా అంతరిక్ష పరిశోధనల్లో మన దేశం ఎంతో ముందంజలో ఉందని కొనియా డారు. అంతరిక్ష ప్రయోగాల కోసం కోట్ల రూపాయలు ఖర్చు పెడతా రని ప్రశ్నించే వారికి... దీపావళి పండుగ కోసం పటా సులు కాల్చడానికి దాదాపు 600 బిలియ న్ డాలర్లు ఖర్చు చేస్తారనేది ఒక అంచనా ఉందని, అయితే మంగళయాన్ ప్రయోగం కోసం ఇస్రో కేవలం వెయ్యి కోట్లు మాత్రమే ఖర్చు పెట్టి విజయం సాధించడం గొప్ప పరిణామమని



ఆ యన ధీటైన సమాధానం చెప్పారు. ప్రపంచ దేశాలు చేయలేని సాహసం ఇస్రో చేపట్టిందని ఈ సందరరేగా గుర్తు చేశారు. మంగళయాన్ సక్సెస్‌తో భారత్ ప్రపంచ దేశాల సరసన చేరిందని వెల్లడించారు. అంతరిక్ష రంగంలో అధునాతన సామర్థ్యాలు కలిగి ఉన్న కొన్ని దేశాలలో భారత్ ఒకటి. భారత్ లో ప్రతిష్టాత్మక ప్రయోగ కేంద్రాలు ఉన్నాయి... 1.తుంబా: కేరళలో తిరువనంత పురం సమీపాన భూ అయస్కాంత రేఖకు దగ్గరలో ఉన్న తుంబాలో 1962లో మొదటి రాకెట్ ప్రయోగ కేంద్రాన్ని నిర్మించారు. అప్ప టి శాస్త్రవేత్తలలో అబ్దుల్ కలాం ఒక రు. మొదట కేవలం రాకెట్ల ప్రయోగ కేంద్రముగా ఉన్న తుంబా నెమ్మదిగా రాకెట్లకు అవసర మయిన ప్రొపెల్లర్లు, ఇంజన్లు తయారు చేసి అమర్చ గలిగి పూర్తిస్థాయి రాకెట్ నిర్మాణ కేంద్రంగా తయారయింది. 2.శ్రీహరి కోట: భారత దేశంలో ఉపగ్రహాల ప్రయోగా నికి అత్యంత అనువయిన ప్రదేశ మయిన శ్రీహరికోట నెల్లూరు జిల్లాలో సూళ్ళూరుపేట దగ్గర ఉంది. ఈ అంతరిక్ష కేంద్రం పేరు "సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం". దీనినే "షార్" అని కూడా పిలుస్తారు. ఇది భారతదేశం లోని ఉపగ్రహ ప్రయోగ కేంద్రం. ఇక్క డనుండి ఎన్నో పి.ఎస్ ఎల్. వి బీ జి.ఎస్.ఎల్.వి ఉప గ్రహాలను విజయ వంతంగా ప్రయోగించారు. ప్రస్తుతం ఇక్కడ రెండు లాంచ్ ప్యాడ్‌లు ఉన్నా యి. ఈ రెండిటి వల్ల ప్రతి ఏడాది 6 శాటిలైట్లను ప్రయోగించే వీలు ఉంది. 3.బలేశ్వర్ ఒరిస్సాలో ఉంది. శ్రీహరి కోటలో ఉన్నట్లు ఇక్కడ శాటిలైట్ల ప్ర యోగానికి సౌకర్యాలు లేకున్నా, దీనిని ప్రధానంగా క్షిపణులను ప్రయోగిం చుటకు ఉపయోగి స్తారు. 2005లో రెండవ లాంచి ప్యాడు ఆపరేషను, 2008 లో చంద్రయాన్, 2014లో మంగళ్ యాన్, 2016లో పునర్వినియోగ లాంచి వాహనపు తొలి పరీక్ష, 2016లో ఒకే రాకెట్టుతో 20 ఉపగ్ర హాల ప్రయోగం - అప్పటికి ఇది ఇస్రో రికార్డు, 2017లో ఒకే రాకెట్టుతో 104 ఉపగ్రహాల ప్రయోగం - ఇది ప్రపంచ రికార్డుబీ 2017 - జిఎస్ఎల్‌వి మార్క్ 3 ప్రయో గం, దేశీయంగా అభివ ృద్ధి చేసిన అత్యంత శక్తివంతమైన క్రయోజెనిక్ ఇంజను విజయ వంతమైంది. ప్రసిద్ధ మైన ఇస్రో సంస్థ దేశాభివృద్ధి లక్ష్యం గా అంతరిక్ష విజ్ఞానాన్ని అభివ ృద్ధి చేసే ఉద్దేశంతో ఏర్పాటై, ప్రస్తుతం ప్ర పంచంలోని అంతరిక్ష రంగ సంస్థల్లో ఒకటిగా పేరొందింది. బెంగుళూరు కేంద్రంగా ఏర్పాటైన ఇస్రో, దేశంలోని వివిధ ప్రదేశాల్లో పరిశోధన, అభివ ృద్ధి సౌకర్యాలు కలిగి ఉంది. ఇస్రో భారత ప్రభుత్వపు అంతరిక్ష శాఖకు అనుబం ధంగా ఉంది. అంతరిక్ష శాఖ ప్రధాన మంత్రి, అంతరిక్ష కమిషన్ అధీనంలో ఉంటుంది. ఇస్రో కింది విభాగాలను, సంస్థలను నిర్వహిస్తుంది. అంతరిక్ష కా ర్యకలాపాల లోకి ప్రయివేటు రంగాల భాగస్వామ్యాన్ని మరింతగా పెంచే ల క్ష్యంతో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర క్యాబినెట్ అంతరిక్ష రంగంలో చాలా కీలకమైన సంస్కరణలకు ఆమోదం తెలిపింది. భారత అంతరిక్ష రంగంలో ప్రైవేటు భాగస్వామ్యం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ఈ నిర?యంతో మన అంతరిక్ష విజ్ఞానాన్ని దేశాభివ ృద్ధికి ఉపయోగించునే సామర్థ్య మరింతగా పెరుగుతుంది. మన అంతరిక్ష రంగం త్వరిత గతిన అభివ ృద్ధి చెందటమే కాకుండా.. అంతరిక్ష ఆర్థిక వ్యవహారాల్లో భారత్ అంతర్జాతీయంగా కీలక పాత్ర పోషించేందుకు వీలవుతుంది.

**-రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్, ఇండిపెండెంట్, జర్నలిస్ట్, కాలమిస్ట్**

# పాప్ కార్న్ అసలు మన ఆరోగ్యానికి మంచిదేనా..



### దీన్ని తింటే ఏం జరుగుతుంది..

మనం ఆహారంగా తీసుకునే చిరుతిళ్లల్లో పాప్‌కార్న్ కూడా ఒకటి. పిల్లలు దీనిని ఎక్కువగా ఇష్టపడతారు. పాప్‌కార్న్ ను ఎక్కువగా సినిమా వీక్షించే సమయంలో చిరుతిండిగా తింటూ ఉంటారు. టైంపాస్ గా తీసుకునేదే అయినా పాప్‌కార్న్ మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. వీటిలో మన శరీరానికి అవసరమయ్యే ఎన్నో ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. అయితే ఈ పాప్‌కార్న్ మార్కెట్ లో మనకు వివిధ రుచుల్లో లభిస్తుంది. ఇన్‌స్టాంట్ గా చేసుకునే ఈ పాప్‌కార్న్ లో ఉప్పు, బటర్ ఎక్కువగా ఉంటుంది. ఇలాంటి పాప్‌కార్న్ ను తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి ఎంతో హాని కలుగుతుంది. కనుక మనం మైక్రోవేవ్ చేసుకోగలిగిన ఎటువంటి ఫ్లేవర్స్ లేని పాప్‌కార్న్ ను మాత్రమే తీసుకోవాలి. ఇలాంటి పాప్‌కార్న్ మాత్రమే మన ఆరోగ్యానికి మేలు చేస్తుంది. పాప్‌కార్న్ మన ఆరోగ్యానికి ఎలా మేలు చేస్తుంది.. వీటిలో ఉండే ముఖ్యమైన పోషకాలు ఏమిటి.. అన్న వివరాలను పోషకాహార నిపుణులు వివరిస్తున్నారు.



**ఫైబర్ ఎక్కువగా..**
పాప్‌కార్న్ ను 100 శాతం తృణధాన్యాలతో తయారు చేస్తారు. కనుక దీనిలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. దీంతో జీర?క్రియ మెరుగుపడుతుంది. దీనిలో ఉండే ఫైబర్ ప్రేగు కదలికలను పెంచి మలబద్ధకాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. అంతేకాకుండా పాప్‌కార్న్ ను తీసుకోవడం వల్ల శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. ఈ గింజల్లో ఉండే ఫైబర్ కొలెస్ట్రాల్ ను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇక మధుమేహ వ్యాధిగ్రస్తులకు కూడా ఇది ఎంతో మేలు చేస్తుంది. దీనిలో ఉండే ఫైబర్ రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడంలో దోహదపడుతుంది. కనుక మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఇది ఒక చక్కటి చిరుతిండి అని చెప్పవచ్చు.

**యాంటీ ఆక్సిడెంట్లు..**
పాప్‌కార్న్ లో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. వీటిలో ఉండే పాలీఫినాల్స్ అనే యాంటీఆక్సిడెంట్లు శరీరంలో ఉండే ఫ్రీరాడికల్స్ ను నశింపజేయడంలో సహాయపడతాయి. దీంతో క్యాన్సర్ వంటి ప్రమాదకరమైన వ్యాధుల బారిన పడకుండా మనల్ని మనం కాపాడుకోవచ్చు. అంతేకాకుండా పాప్‌కార్న్ ను తీసుకోవడం వల్ల వృద్ధాప్యం, చర్మం ముడతలు పడడం, అల్జీమర్స్, జుట్టు రాలడం వంటి సమస్యలు కూడా తగ్గుతాయి.

పాప్‌కార్న్ లో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. బరువు తగ్గాలనుకునే వారు వీటిని తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. పాప్‌కార్న్ ను తీసుకోవడం వల్ల కడుపు నిండుగా ఉంటుంది. త్వరగా ఆకలి వేయకుండా ఉంటుంది. తద్వారా మన శరీర బరువు అదుపులో ఉంటుంది.

**గ్లూటెన్ రహితం..**
పాప్‌కార్న్ గ్లూటెన్ రహితమైనది. కనుక బ్రెడ్ కు బదులుగా ఏ రెసిపీలోనైనా పాప్‌కార్న్ ను వాడుకోవచ్చు. చిరుతిండిగా తీసుకోవడానికి కూడా ఇది ఆరోగ్యకరమైనది. ఈ విధంగా పాప్‌కార్న్ మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. అయితే దీనిని ఉప్పు, కారం, వెన్న, చీజ్, క్యారమెల్ వంటి వివిధ ఫ్లేవర్స్ తో తీసుకోకూడదు. ఇలా తీసుకుంటే మేలు జరగడానికి బదులుగా మన శరీరానికి తీవ్రమైన హాని కలుగుతుంది. కనుక ఎటువంటి ఫ్లేవర్స్ లేకుండా ఉండే సాధారణ పాప్‌కార్న్ గింజలను మాత్రమే తీసుకోవాలి. అప్పుడే మనం వాటి వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

నినాదం అవని 10

# తులసి నీళ్లను రోజూ తాగితే కలిగే అద్భుతమైన లాభాలు ఇవే..!



ఆధ్యాత్మికంగానే కాకుండా ఔషధపరంగా కూడా తులసిమొక్కకు ఎంతో ప్రాధాన్యత ఉంది. ఆయుర్వేదంలో ఈ మొక్కను అనేక అనారోగ్య సమస్యలకు ఔషధంగా ఉపయోగిస్తారు. తులసి ఆకుల నీటిని తీసుకోవడం వల్ల మన ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. దీనిలో యాంటీ ఆక్సిడెంట్లు, బయోయాక్టివ్ సమ్మేళనాలు, ముఖ్యమైన నూనెలు ఉంటాయి. తులసి నీరు శరీరం మొత్తం శ్రేయస్సును మెరుగుపరచడానికి సహాయపడతాయి. తులసి నీటిని తాగడం వల్ల మనం అనేక ఆరోగ్య లాభాలను పొందవచ్చు. తులసి నీటిని తీసుకోవడం వల్ల మనకు కలిగే ప్రయోజనాలు ఏమిటి.. అన్న వివరాలను ఆయుర్వేద వైద్యులు వెల్లడిస్తున్నారు.

**రోగనిరోధక శక్తికి ..**
తులసి నీటిని తీసుకోవడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఈ నీటిలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ తో పోరాడి ఇన్ఫెక్షన్ లను తగ్గించడంలో సహాయపడతాయి. తరచూ ఇన్ఫెక్షన్ ల బారిన పడే వారు తులసి నీటిని తాగడం వల్ల ఎంతో మేలు కలుగుతుంది. తులసి నీటిలో అడాప్టోజెనిక్ లక్షణాలు ఉంటాయి. ఇవి శరీర ఒత్తిడిని, ఆందోళనను తగ్గించడంలో సహాయపడతాయి. వీటిలో ఉండే బయోయాక్టివ్ సమ్మేళనాలు ఒత్తిడి హార్మోన్ కార్టిసాల్ స్థాయిలను నియంత్రిస్తాయి. తులసి నీరు జీర?వ్యవస్థ ఆరోగ్యానికి కావల్సిన జీర ఎంజైమ్ ల ఉత్పత్తిని ప్రేరేపిస్తాయి. దీంతో జీర?వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ఈ నీటిలో శోథ నిరోధక లక్షణాలు ఉంటాయి. ఇవి ప్రేగుల వాపును, అజీర?ం, యాసిడ్ రిఫ్లెక్స్, ఉబ్బరం వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడతాయి.

**శ్వాసకోశ ఆరోగ్యానికి..**
తులసి నీటిలో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ, యాంటీ మైక్రోబయల్ లక్షణాలు ఉంటాయి. ఈ నీటిని తీసుకోవడం వల్ల ఊపిరితిత్తుల ఆరోగ్యం మెరుగుపడుతుంది. వాయుమార్గాల్లో శ్లేష్మాన్ని తొలగించడంలో కూడా ఈ నీరు మనకు సహాయపడుతుంది. రక్తప్రసరణను మెరుగుపరచడంలో, కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో కూడా తులసి ఆకుల నీరు మనకు ఉపయోగపడుతుంది. తులసి నీరు గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. రక్తపోటును తగ్గించడంలో, రక్తనాళాల్లో రక్తం గడ్డకట్టకుండా నివారించడంలో కూడా తులసి నీరు మనకు సహాయపడుతుంది. తులసి నీటిలో ఫైటోకెమికల్స్ ఉంటాయి. ఇవి ఇన్సులిన్ ఎక్కువగా ఉత్పత్తి అయ్యేలా చేయడంలో సహాయపడతాయి. దీంతో రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. తులసి నీటిని తీసుకోవడం వల్ల చక్కెర స్థాయిలు ఒకేసారి పెరగడం లేదా తగ్గడం వంటివి జరగకుండా ఉంటుంది.

**చర్మ ఆరోగ్యానికి..**
తులసి నీటిని తాగడం వల్ల చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఈ నీరు శరీరంలో వ్యర్థాలను తొలగిస్తుంది. దీంతో కాంతివంతమైన చర్మాన్ని మనం పొందవచ్చు. వీటిలో ఉండే యాంటీమైక్రోబయాల్ లక్షణాలు మొటిమలు రాకుండా కాపాడడంలో సహాయపడతాయి. అంతేకాకుండా ఈ నీటిని తీసుకోవడం వల్ల చర్మపు మంట, ఎరుపు వంటి సమస్యలు కూడా తగ్గుతాయి. తులసి నీరు మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తాయి. మూత్రపిండాల్లో డిటాక్సిఫికేషన్ ప్రక్రియ సాఫీగా సాగేలా చేయడంలో దోహదపడతాయి. దీంతో మూత్రపిండాల్లో విష పదార్థాలు పేరుకుపోకుండా ఉంటాయి. తద్వారా మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పకుండా ఉంటాయి. తులసి నీరు శరీరంలో జీవక్రియలను పెంచుతుంది. దీంతో శరీరంలో పేరుకుపోయిన కొవ్వు వేగంగా కరుగుతుంది. క్యాలరీలు కూడా ఎక్కువగా ఖర్చు చేయబడతాయి.

# కోడిగుడ్లను అసలు ఎలా తింటే మంచిది..?

**గుండె సమస్యలు ఉంటే వీటిని తినకూడదా..**

మన శరీరానికి అవసరమయ్యే పోషకాలను అతి తక్కువ ధరలో అందించే ఆహారాల్లో కోడిగుడ్లు కూడా ఒకటి. వీటిని ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల మన ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. కోడిగుడ్లల్లో మనకు కావల్సిన విటమిన్లు, ఖనిజ లవణాలు అనేకం ఉంటాయి. పొటాషియం, నియాసిన్, రైబోఫ్లేవిన్, మెగ్నిషియం, సోడియం, ఐరన్, జింక్, విటమిన్ ఎ, విటమిన్ డి, విటమిన్ బి6, బి12, ఫోలిక్ ఆమ్లం, పాంతోథెనిక్ ఆమ్లం, ప్రోటీన్స్ వంటి ఎన్నో పోషకాలను గుడ్లు కలిగి ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల మెదడు అభివృద్ధి చక్కగా ఉంటుంది.



కండరాల బలోపేతానికి, కంటిచూపును పెంచడంలో, రోగనిరోధక శక్తిని మెరుగుపరచడంలో, శరీరానికి కావల్సిన శక్తిని అందించడంలో ఇలా అనేక రకాలుగా గుడ్లు మన ఆరోగ్యానికి తోడ్పడతాయి. ఇక గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కూడా గుడ్లు మనకు తోడ్పడతాయి.

**గుడ్డులోని కొలెస్ట్రాల్..**
గుండె ఆరోగ్యానికి గుడ్లు మేలు చేసేవే అయినప్పటికీ వీటిని అధికంగా తీసుకోవడం వల్ల గుండె జబ్బులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. కోడిగుడ్లను అధికంగా తీసుకోవడం వల్ల కలిగే నష్టాలు, వారానికి ఎన్ని గుడ్లను తీసుకోవాలి.. వంటి వివరాలను వారు వెల్లడిస్తున్నారు. కోడిగుడ్డులో కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటుంది. కోడిగుడ్డులో దాదాపు 180 నుండి 300 మిల్లీ గ్రాముల కొలెస్ట్రాల్ ఉంటుంది. ఇది అంతా కూడా పచ్చసొనలోనే ఉంటుంది. గుడ్డు తెల్లసొనలో కొలెస్ట్రాల్ ఉండదు. గుడ్డు గుండె ఆరోగ్యానికి మేలు చేసేదే అయినప్పటికీ వీటిని అధికంగా తీసుకోవడం వల్ల గుండె జబ్బులు, స్ట్రోక్, అధిక రక్తపోటు వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది.

**ఇలా తింటే..**
ఇక ఈ గుడ్లను చక్కెర, ట్రాన్స్ ఫ్యాట్స్, శుద్ధి చేసిన పిండి వంటి వాటితో కలిపి కేక్స్, కుకీస్ వంటి ఆహారాలను కూడా తయారు చేస్తూ ఉంటారు. స్నాక్స్ రూపంలో కూడా వీటిని తీసుకుంటూ ఉంటారు. దీంతో ఈ క్యాలరీల రేటు మరింత పెరిగి ఆరోగ్యానికి కూడా హాని కలుగుతుంది. గుండెకు మేలు జరగడం పోయి గుండె జబ్బులు, అధిక బరువు, మధుమేహం, శరీరంలో కొలెస్ట్రాల్, ట్రై గ్లిజరాయిడ్ స్థాయిలు పెరగడం వంటి సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. కనుక గుడ్లను తగిన మోతాదులో తీసుకోవడం కూడా చాలా అవసరం.

**వారానికి ఎన్ని..?**
ఇక ఐసీఎంఆర్, ఎన్ఐఎన్ చెబుతున్న ప్రకారం మనం రోజుకు 300 మిల్లీ గ్రాముల కొలెస్ట్రాల్ కలిగిన ఆహారాలను తీసుకోవచ్చు. ఒక గుడ్డులో దాదాపు 180 నుండి 300 మిల్లీ గ్రాముల కొలెస్ట్రాల్ ఉంటుంది. కనుక మనం వారానికి 3 నుండి 4 గుడ్లను తీసుకోవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అలాగే గుండె జబ్బులు, అధిక కొలెస్ట్రాల్ స్థాయిలు ఉన్న వారు వారానికి 3 గుడ్లను తీసుకోవచ్చు. ఇక ఈ గుడ్లను వివిధ వంటకాల్లో భాగం చేయడానికి బదులుగా వీటిని నేరుగా ఉడికించి తీసుకున్నప్పుడే మన ఆరోగ్యానికి మేలు కలుగుతుంది. గుడ్డులోని పోషకాలు మన శరీరానికి చక్కగా అందుతాయి. ఇలా తగిన మోతాదులో ఉడికించి తీసుకున్నప్పుడే గుడ్లు మన ఆరోగ్యానికి మేలు చేస్తాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

# వినియోగదారులకు అలర్ట్..

## కొత్త ఏడాదిలో మారనున్న 10 కీలక మార్పులు!

2026 సంవత్సరం జనవరిలో కేవలం తేదీ మార్పుకే పరిమితం కాదు. కొత్త సంవత్సరంతో బ్యాంకింగ్, జీతాలు, డిజిటల్ చెల్లింపులు, రైతులు, సాధారణ వినియోగదారులకు సంబంధించిన అనేక ముఖ్యమైన నియమాలు మారబోతున్నాయి. ఇవి మీ దైనందిన జీవితాన్ని, ఖర్చు ప్రణాళికను ప్రత్యక్షంగా ప్రభావితం చేస్తాయి. ప్రభుత్వం, నియంత్రణ సంస్థలు ఈ మార్పులను అమలు చేయడానికి సిద్ధమవుతున్నాయి. 2026 కొత్త సంవత్సరంలో కనిపించే 10 ప్రధాన మార్పులను అర్థం చేసుకుందాం.

**1. రుణ ఉపశమనం, నియమాలలో మార్పులు:**
కొత్త సంవత్సరం ప్రారంభంతో అనేక ప్రధాన బ్యాంకులు రుణ వడ్డీ రేట్లను తగ్గించాలని సూచించాయి. దీనివల్ల గృహ, వ్యక్తిగత రుణాలు సాపేక్షంగా చౌకగా మారవచ్చు. ఇంకా స్థిర డిపాజిట్ (%ఖీణ%) వడ్డీ రేట్లు కూడా మారతాయి. కొన్ని బ్యాంకులు మెరుగైన రాబడిని అందించవచ్చు. మరికొన్ని స్వల్ప తగ్గింపును అందించవచ్చు.

**2. 8వ వేతన సంఘం: ఉద్యోగులు, పెన్షనర్లకు ఆశ:**
2026 ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త తెస్తుంది. 8వ వేతన సంఘం జనవరి 1, 2026 నుండి అమలు చేయబడుతుందని భావిస్తున్నారు. దీనివల్ల జీతాలు, పెన్షన్లు, అలవెన్సులలో గణనీయమైన సవరణలు రావచ్చు. 8వ వేతన సంఘం కింద జీతాల పెంపుదల కోసం అధికారిక సంఖ్య ఇంకా ఖరారు కాలేదు. అయితే ప్రాథమిక అంచనాల ప్రకారం పెరుగుదల సాధ్యమే. 7వ వేతన సంఘంలో ఫిట్‌మెంట్ కారకం 2.57 కాగా, 8వ వేతన సంఘంలో ఇది 2.4, 3.0 మధ్య ఉంటుందని అంచనా. 2026-27 ఆర్థిక సంవత్సరంలో కూడా బకాయిలు అందుతాయని భావిస్తున్నారు.



**3. ఇప్పుడు పాన్-ఆధార్ లింక్ చేయడం తప్పనిసరి:**
జనవరి 1, 2026 నుండి చాలా బ్యాంకింగ్, ప్రభుత్వ సేవలకు పాన్, ఆధార్ లింక్ చేయడం తప్పనిసరి అవుతుంది. అలా చేయడంలో విఫలమైతే ఖాతా సంబంధిత సేవలు పరిమితం కావచ్చు లేదా నిలిపివేయవచ్చు.

**4. క్రెడిట్ స్కోర్ అప్‌డేట్‌లు ఇప్పుడు వేగం:**
క్రెడిట్ స్కోర్ అప్‌డేట్‌ల వేగాన్ని పెంచుతున్నారు. గతంలో స్కోర్ ప్రతి 15 రోజులకు అప్‌డేట్ అవుతుంది. ఇప్పుడు అది వారానికోసారి అప్‌డేట్ చేయవచ్చు. సకాలంలో చెల్లించడం వల్ల కలిగే ప్రయోజనాలు వేగంగా కనిపిస్తాయి. అలాగే రుణ ఆమోదం ప్రక్రియ మరింత ఖచ్చితమైనదిగా ఉంటుంది.

**5. ధరలు చౌకగా మారే అవకాశం:**
ఏకీకృత టారిఫ్ వ్యవస్థలో మార్పు గ్యాస్ ధరలపై ప్రభావం చూపవచ్చు. మీడియా నివేదికల ప్రకారం, %జచీ+% కిలోపై భారీగానే తగ్గే అవకాశం ఉంది. కూడా తగ్గవచ్చు. ఇది వాహన యజమానులు, %ూ+% వినియోగదారులకు ప్రయోజనం చేకూరుస్తుంది.

**6. డిజిటల్ చెల్లింపులపై కఠినమైన నియమాలు:**
డిజిటల్ మోసాలను అరికట్టడానికి, మొబైల్ నంబర్లు, బ్యాంక్ ఖాతాలకు సంబంధించిన నియమాలను కఠినతరం చేస్తారు. సిమ్ ధృవీకరణ, డిజిటల్ గుర్తింపుపై ప్రత్యేక దృష్టి ఉంటుంది. ఇది ఆన్‌లైన్ మోసాల కేసులను తగ్గిస్తుంది.

**7. సోషల్ మీడియాలో వయోపరిమితులకు సన్నాహాలు:**
16 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియా వాడకంపై వచ్చే ఏడాది ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలను ప్రవేశపెట్టవచ్చని మీడియా నివేదికలు సూచిస్తున్నాయి.




పిల్లల ఆన్‌లైన్ భద్రతను పెంచడానికి వయస్సు ధృవీకరణ, తల్లిదండ్రుల నియంత్రణలు వంటి లక్షణాలను తప్పనిసరి చేయవచ్చు.

**8. పెట్రోల్-డీజిల్ వాహనాలపై కొత్త పరిమితులు:**
కాలుష్యాన్ని నియంత్రించడానికి ప్రధాన నగరాల్లో పాత లేదా వాణిజ్య పెట్రోల్-డీజిల్ వాహనాలపై ఆంక్షలు పెరగవచ్చు. ఇది క్యాబ్‌లు, డెలివరీ సేవలు, లాజిస్టిక్స్ సేవలపై కూడా ప్రభావం చూపుతుంది.

9. రైతుల కోసం అప్‌డేట్ నియమాలు:
కొన్ని రాష్ట్రాల్లో వంటి పథకాల ప్రయోజనాలను పొందడానికి ఒక ప్రత్యేకమైన రైతు అవసరం కావచ్చు. పంట బీమా పథకంలో కూడా మార్పులు సాధ్యమే. అడవి జంతువుల వల్ల కలిగే నష్టాన్ని సకాలంలో నివేదించడం వల్ల కవరేజ్ లభిస్తుంది.

నినాదం మార్కెట్

## వెండి ధరలు ఒక్కసారిగా భగ్గుమంటున్నాయి



బంగారం, వెండి ధరలు గత కొద్ది రోజులుగా భారీగా పెరుగుతూ వస్తోన్నాయి. ఊహించనంత స్థాయిలో పెరుగుతూ సామాన్యులకు షాక్ ఇస్తున్నాయి. పండుగల సీజన్ కావడంతో పసిడికి డిమాండ్ పెరిగింది. రానున్న రోజుల్లో సంక్రాంతి ఉండటంతో బంగారం ధరలు పెరిగే అవకాశముందని వ్యాపార వర్గాలు అంచనా వేస్తున్నాయి. అయితే బంగారంకు పోటీగా తగ్గేదేలే అన్నట్లు వెండి ధరలు అమాంతం పెరుగుతున్నాయి.
కొద్దిరోజుల క్రితం కేజీ వెండి మూడు లక్షల మార్క్ వరకు చేరుకుని ఆల్ టైం రికార్డును వెండి నమోదు చేసింది. ప్రస్తుతం రూ.2 లక్షల 80 వేల దగ్గర ఊగిసలాడుతోంది. వెండి ధరలు రానున్న రోజుల్లో ఇంకెంత పెరుగుతాయోననే ఆసక్తి అందరిలోనూ వ్యక్తమవుతోంది. ఈ క్రమంలో దీనిపై రిచ్ డాడ్ పూర్ డాడా రచయిత, ప్రముఖ ఇన్వెస్టర్ రాబర్ట్ కియోసాకి కీలక వ్యాఖ్యలు చేశారు. సిల్వర్ ధర ఎంత పెరుగుతుందనేది ఓ అంచనా వేశారు వెండి త్వరలోనే 200 డాలర్లకు చేరుతుందని కియోసాకి తన ఎక్స్‌లో పేర్కొన్నారు. ఇప్పటికే 80 డాలర్లకు చేరుకుందన్న ఆయన.. త్వరలోనే 200 డాలర్లకు చేరుకునే అవకాశముందని అంచనా వేశారు. ప్రస్తుతం వెండి ధరలు ఆకాశాన్ని అంటుతుండటం చూస్తే కియోసాకి మాటలు నిజమయ్యేలా కనిపిస్తున్నాయని వ్యాపార వర్గాలు పేర్కొంటున్నాయి. బంగారం, వెండి అసలైన ఆస్తులని కియోసాకి ఇప్పటికే పలుమార్లు చెప్పుకొచ్చారు. వాటిపై పెట్టుబడులు పెడితే మంచి రాబడి వస్తుందని కూడా సూచించారు. తాను కూడా వాటిపై ఇన్వెస్టమెంట్స్ భారీగా చేస్తున్నట్లు గతంలో తెలిపారు. ఇప్పుడు వెండి ధరలు అమాంతం రికార్డ్ స్థాయిలో పెరుగుతున్న క్రమంలో కియోసాకి మరోసారి స్పందించడం గమనార్హం. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో కేజీ వెండి రూ.2.81 లక్షల దగ్గర కొనసాగుతోంది. ఇక ఢిల్లీ, ముంబైలో మాత్రం రూ.2.58 లక్షల దగ్గర ఉంది. ఈ రోజు ట్రేడింగ్‌లో ఏకంగా రూ.21 వేల వరకు పడిపోగా.. రేపటి నుంచి తగ్గని ధరలు అమల్లోకి రానున్నాయి. అటు బంగారం ధరలు రూ.లక్షా 40 వేల వద్ద కొనసాగుతున్నాయి.

# 2026 బ్యాంక్ సెలవుల జాబితా వచ్చేసింది..



ఆర్బీఐ కొత్త ఏడాదికి ముందే ప్రతీసారి బ్యాంక్ సెలవులను ప్రకటిస్తూ ఉంటుంది. బ్యాంక్ ఉద్యోగులు, కస్టమర్ల అనుమానాలను తొలగించేందుకు ముందే సెలవుల జాబితా అధికారింగా విడుదల చేస్తూ ఉంటుంది. దీని వల్ల కస్టమర్లు బ్యాంకులు ఎప్పుడు మూతపడతాయనేది ముందే తెలుసుకుని జాగ్రత్త పడతారు. అలాగే ఉద్యోగులు కూడా తాము చేయాల్సిన పెండింగ్ పనులను ఏమైనా ఉంటే సెలవుల కంటే ముందే పూర్తి చేస్తారు. మరో రెండు రోజుల్లో కొత్త ఏడాదికి దేశ ప్రజలందరూ గ్రాండ్ వెల్‌కమ్ చెప్పబోతున్నారు. ఈ క్రమంలో ఎప్పటిలాగే బ్యాంకుల సెలవు తేదీలను ఆర్బీఐ విడుదల చేసింది. ఈ జాబితా ప్రకారంలో బ్యాంకులు ఎప్పుడెప్పుడు మూతపడతాయనేది తెలుసుకుందాం.

**తెలుగు రాష్ట్రాల్లో బ్యాంక్ సెలవులు**
ఆర్బీఐ ప్రకటించే బ్యాంక్ సెలవులు రాష్ట్రాలను బట్టి మారుతూ ఉంటాయి. స్థానిక పండుగలను పరిగణలోకి తీసుకుని ఆర్బీఐ బ్యాంకులకు సెలవులు ప్రకటిస్తూ ఉంటుంది. తెలుగు రాష్ట్రాల విషయానికొస్తే. జనవరిలో సంక్రాంతి(15వ లేదీ), రిపబ్లిక్ డే రోజు(రిపబ్లిక్ డే) రోజు బ్యాంకులు పనిచేయవు. ఇక ఫిబ్రవరిలో ఎలాంటి సెలవులు లేకపోగా.. మార్చిలో హోలీ(3వ తేదీ), ఉగాది(19వ తేదీ), రంజాన్(ఏపీలో 20) తెలంగాణలో(21వ తేదీ), శ్రీరామనవమి(27వ తేదీ) సెలవులు ప్రకటించారు. ఇక ఏప్రిల్‌లో ఆర్థిక సంవత్సరం ప్రారంభం 1వ తేదీ, గుడ్ ఫ్రైడ్(3వతేదీ), అంబేద్కర్ జయంతి(14వ తేదీ) బ్యాంకులు క్లోజ్ కానుండగా.. మేడే(1), బ్రకీద్(మే27)న సెలవులు ప్రకటించారు
జూన్ నుంచి డిసెంబర్ వరకు
- జూన్‌లో మొహర్రం(ఏపీలో 25వ తేదీ, తెలంగాణలో 26వ తేదీ) సెలవులు ఇచ్చారు
ఇక జులైలో బ్యాంకులకు ఎలాంటి సెలవులు లేకపోగా.. ఆగస్టులో స్వాతంత్ర్య దినోత్సవం(15), మిలాద్ ఉన్ నబీ(ఏపీలో 25, తెలంగణలో 26వ తేదీ) బ్యాంకులకు సెలవులు ఇచ్చారు.
-ఇక సెప్టెంబర్‌లో శ్రీకృష? జన్మాష్టమి(4వ తేదీ), వినాయక చవితి(14వ తేదీ) మూతపడనున్నాయి.

# మీ బ్యాంక్ అకౌంట్ ఇనాక్టివ్ అయిందా..?

### ఈ సింపుల్ పని చేస్తే క్షణాల్లోనే యాక్టివ్‌లోకి..

వేర్వేరు అవసరాల దృష్ట్యా ప్రస్తుత కాలంలో ఒకటి కంటే ఎక్కువ బ్యాంక్ అకౌంట్లను వాడుతున్నారు. శాలరీ రీత్యా ఒక అకౌంట్, వ్యక్తిగత అవసరాల కోసం మరో అకౌంట్ వాడుతూ ఉంటారు. ఇక స్టాక్ మార్కెట్లు, మ్యూచువల్ ఫండ్స్ లాంటి వాటిల్లో పెట్టుబడి పెట్టేవారు అందుకోసం మరో ప్రత్యేక అకౌంట్ ఉపయోగిస్తూ ఉంటారు. ఇక వ్యాపారులు బిజినెస్ లావాదేవీల కోసం కరెంట్ అకౌంట్ లాంటివి ఉపయోగిస్తూ ఉంటారు. ఇలా వేర్వేరు అవసరాల కోసం రెండు లేదా అంతకంటే ఎక్కువ బ్యాంక్ ఖాతాలను వాడేవారి సంఖ్య ఎక్కువగా ఉంది. అవసరం లేని పరిస్థితుల్లో కొన్నిసార్లు ఒకే అకౌంట్‌ను వాడుతూ మిగతా అకౌంట్లను పట్టించుకోవడం మానేస్తారు.

**రెండేళ్లు ఉపయోగించకుండా ఉంటే..?**
రెండేళ్ల పాటు బ్యాంక్ అకౌంట్‌ను ఉపయోగించకుండా లేదా ఎలాంటి ట్రాన్సాక్షన్లు చేయకుండా ఉంటే ఆటోమేటిక్‌గా సిస్టమ్ ఇనాక్టివ్ చేస్తోంది. కొన్ని బ్యాంకులు అయితే ఒక సంవత్సరం ఎలంటి లావాదేవీలు నిర్వహించకపోతే ఇనాక్టివ్‌గా చేస్తున్నాయి. ఆ గడువులోగా అకౌంట్‌లో డబ్బులు డిపాజిట్



చేయడమో లేదా విత్ డ్రా చేయడమో, ఏటీఎం ఉపయోగించడమో లాంటి ఏదోక లావాదేవీ నిర్వహించాలి. లేకపోతే బ్యాంకులు అకౌంట్ పనిచేయకుండా ఇనాక్టివ్ లేదా డార్మాంట్ చేస్తూ ఉంటాయి. ఇలా చేస్తే మీరు అకౌంట్ నుంచి ఎలాంటి ట్రాన్సాక్షన్స్ చేయలేరు. అలాగే డెబిట్ కార్డు కూడా పనిచేయదు. ఆన్‌లైన్ లావాదేవీలు నిలిపివేయడంతో పాటు మినిమం బ్యాలెన్స్ ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది.

**అకౌంట్ ఇనాక్టివ్ అయితే ఏం చేయాలి..?**
అకౌంట్ ఇనాక్టివ్ అయినంత మాత్రాన మీ అకౌంట్ ఎక్కడికి పోదు. మీ అకౌంట్లోని డబ్బులు కూడా అలాగే ఉంటాయి.

## నూతన కమిషనర్‌ను సన్మానించిన నార్ల సురేష్



**అల్వాల్, డిసెంబర్ 29( నినాదం):** అల్వాల్ సర్కిల్ కార్యాలయంలో నూతన కమిషనర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన భోగేశ్వర్లు ను డాక్టర్ నార్ల సురేష్ మచ్చ బొల్లారం డివిజన్ బి ఆర్ ఎస్ నాయకులు ఘనంగా సత్కరించారు. సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్ గ్రహీత బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు నర్ల సురేష్ మాట్లాడుతూ మచ్చ బొల్లారం డివిజన్ లో సమస్యలు మౌలిక వసతుల కల్పించాలని నూతన డిసి ని డాక్టర్ నార్ల సురేష్ కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రశాంత్ రెడ్డి, మహేష్, జావిద్, సాయికుమార్, వంశీ, శ్రీనివాస్, సులోచన, వర్ష, శారద, బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు

## విద్యుత్ బకాయి సమస్యపై కూన శ్రీశైలం గౌడ్‌ను కలిసిన అసోసియేషన్ సభ్యులు



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 29( నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట రాజీవ్ గృహకల్ప లో నీటి సరఫరాకు వాడుతున్న మోటార్ల బిల్లు బకాయి ఉన్నందున విద్యుత్ అధికారులు మోటర్ కనెక్షన్ కట్ చేస్తామని కాలనీ వాసులకు తెలిపారు. ఈ విషయం కాలనీవాసులు అందరూ కలిసి సోమవారం షాపూర్ నగర్ లోని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే శ్రీ కూన శ్రీశైలం గౌడ్ ను కలిసి విద్యుత్ బకాయిల సమస్యను పరిష్కరించాలని కోరారు. గతంలో ఉన్న కమిటీ ప్రతి ఇంటి నుండి విద్యుత్ సరఫరా చార్జీల నిమిత్తం వసూలు చేసిన డబ్బులను విద్యుత్ డిపార్ట్మెంట్ వారికి చెల్లించలేదన్నారు. పాత కమిటీ వారి నిర్వాకం పుణ్యమా అని నీటిని సరఫరా చేసే మోటారు విద్యుత్ బిల్లు భారీగా పెరిగి బకాయి పడి ఉన్నదన్నారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ దీనిపై విద్యుత్ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ గృహకల్ప అధ్యక్షుడు అంజయ్య, ప్రధాన కార్యదర్శి భూపతిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటస్వామి గౌడ్, పరశురాములు, వైకుంఠం, సంధ్య, మాధవి రెడ్డి, ఎండి రంజాన్, అనూష, అనిత, మమత, జిలాని, ఇస్మాయిల్, జహీర్, రాజేశం, కమిటీ వారు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## జలమండలి అధికారులను కలిసిన బీఆర్ఎస్ నాయకులు



**రాజేంద్రనగర్, డిసెంబర్ 29(నినాదం) :** జలమండలి అధికారులను బిఆర్ఎస్ నాయ కులు సోమవారం కలిశారు. ఈ సందర్భంగా సీతారాం దూళిపాళ్ల మాట్లాడుతూ మున్సిపల్ పరిధి లోని పుప్పాలగుడ పాత గ్రామం లోని దుర్గా నగర్ కాలనీలో గత వారం రోజులుగా త్రాగు నీళ్లు రాకపోవడంతో ప్రజలు ఇబ్బంది ఎదుర్కొంటున్నారని హెచ్ఎం డబ్ల్యూఎస్ అధికారులను కలిసి సమస్యను తెలియజేశామన్నారు. అధికారులు సానుకూలంగా స్పందించి సాధ్యమైనంత త్వరగా నీటి సరఫరా చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుట్టమీది నరేందర్, గోరుకంటి విఠల్, బండమీది మల్లేష్, సంతోష్ ,రాజ్ కుమార్, మాజీ కౌన్సిలర్ పద్మారావు, ఉపేందర్నాథ్ రెడ్డి, సముద్రాల రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ రూ.5000 ఆర్థిక సాయం

### ఉదరి శ్రీను యాదవ్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థన




**మహేశ్వరం డిసెంబర్ 29 (నినాదం) :** కడ్తాల్ మండలం సలార్పూర్ గ్రామానికి చెందిన ఉదరి శ్రీను యాదవ్ అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న జర్పుల రాధాకృష? చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి ఉదరి శీను యాదవ్ కుటుంబ సభ్యులను పమర్శించారు. అనంతరం శీను యాదవ్ కుటుంబానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. సలార్పూర్ సర్పంచ్ ప్రియా రమేష్ 3000 రూపాయలు అందించారు కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సువాలి పంతు ఉప సర్పంచ్ మహేశ్వరి కుమార్ వార్డు సభ్యులు జైపాల్ మల్లేష్ రాజేశ్వరి రమేష్ జిజాలి రాములు నాయకులు బాబా పాండు రాజేందర్ నరేష్ రవికుమార్ దశరథ్ జంగయ్య శ్రీధర్ నాయకులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ అక్రిడిటేషన్ ఇవ్వాలి

### గ్రేటర్ పరిధిలోని మండలల్లో అక్రిడిటేషన్ల సంఖ్య పెంచాలి

### ఐఅండ్‌పిఆర్ కమిషనర్‌కు విజ్ఞప్తి చేసిన టియుడబ్ల్యూ (ఐజెయు) బృందం



**అల్వాల్, డిసెంబర్29 (నినాదం) :** గ్రేటర్ హైదరాబాద్ పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు వచ్చే విధంగా జీవోలో సవరింపులు చేపట్టాలని కోరుతూ టి యు డబ్ల్యూ జే (ఐజయు) బృందం సమాచార శాఖ కమిషనర్ కు విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సోమవారం సచివాలయం లోని ఐ అండ్ పిఆర్ కార్యాలయంలో ప్రత్యేక కమిషనర్ ప్రియాంకను కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా టియుడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి కే శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేష్, హెచ్ యు జె అధ్యక్షులు శిగా శంకర్, మేడ్చల్ అధ్యక్షులు గడ్డమీది బాలరాజు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సలీం పాషా, మేడ్చల్ కార్యదర్శి వెంకట్ రాం రెడ్డి, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మేకల సత్యనారాయణలు సమస్యను ఆమెకు వివరించారు. గ్రేటర్ పరిధిలోని అర్బన్ మండలాలలో ప్రధాన పత్రికలలో నలుగురు నుంచి ఐదుగురు జర్నలిస్టులు విధులు నిర్వహిస్తున్నారని ఆమెకు తెలిపారు. నూతన జీవో 252 ద్వారా ఒక పత్రికకు మండలానికి ఒకే అక్రిడిటేషన్ పొందే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. మిగిలిన ముగ్గురు నలుగురికి అక్రిడిటేషన్ అవకాశం కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు. రూరల్ మండలాలతో కాకుండా అర్బన్ మండలాలను ప్రత్యేకంగా చూడాలని ఆమెకు విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల ఆవేదనలు దృష్టిలో ఉంచుకొని జీవోలో సవరణలు చేసి న్యాయం చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్ గ్రేటర్ పరిధిలోని మండలాల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్య పై పౌర సంబంధాలు అండ్ సమాచార శాఖ కమిషనర్ ప్రియాంక సానుకూలంగా స్పందించారు. అర్బన్ మండలాలలో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ లు ఇవ్వడం న్యాయ బద్ధమైనదని తెలిపారు. త్వరలోనే మంత్రితో చర్చించి తగు నిర?యం తీసుకుంటామని హామీని ఇచ్చారు.

## సమృద్ధిగా జిల్లాకు అవసరమైన యూరియా ఎరువుల నిల్వలు

### రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

### మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి



మేడ్చల్ మల్కాజ్గిరి కలెక్టరేట్, డిసెంబర్ 29 (నినాదం):మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలోని రైతులకు సమృద్ధిగా యూరియా ఎరువులు నిల్వ ఉన్నాయని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో ఈ రోజు వరకు 773 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. రైతులకు ఇబ్బంది లేకుండా ప్రతి సేల్ కౌంటర్ వద్ద షామియానా మరియు త్రాగు నీటి సౌకర్యం కల్పించాలన్నారు. ఉదయం 6.00 గంటల నుండి కౌంటర్ వద్ద యూరియా సేల్స్ ప్రారంభించాలని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో ఉన్న యూరియా నిల్వలు సాగుకు సరిపోతాయని, అవసరాన్ని బట్టి మరిన్ని సరఫరాలు కూడా క్రమం తప్పకుండా అందుతున్నాయని కలెక్టర్ రైతులకు భరోసానిచ్చారు. యూరియా పంపిణీపై సంబంధిత అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నారని తెలిపారు.క ృత్రిమ కొరత స ృష్టించడం, అధిక ధరలకు విక్రయించడం వంటి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. రైతులు ఎవరైనా యూరియా సరఫరాలో సమస్యలు ఎదుర్కొంటే సమీప వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు. అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయకుండా, శాస్త్రీయ పద్ధతిలో వినియోగించాలని రైతులను కలెక్టర్ కోరారు.

## అదనపు కలెక్టర్‌గా భాధ్యతలు చేపట్టిన రాజేశ్వరి



**వికారాబాద్, డిసెంబర్ 29(నినాదం) :** వికా రాబాద్ జిల్లా లో ఇంచార్జ్ అదనపు కలెక్టర్ రెవిన్యూగా రాజేశ్వరి సోమవారం పదవి బాధ్యతలు చేప ట్టారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ను కలిసి పూల మొక్క అందజేసి ధన్య వాదములు తెలిపారు.

## చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు

### ఎస్పీ స్నేహ మెహ్రా ఐపీఎస్



**వికారాబాద్, డిసెంబర్ 29(నినాదం):** గాలిపటాలు ఎగురవేయడానికి చైనిస్ మాంజాను ఉపయోగించవద్దని అని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐ పి ఎస్ సోమవారం తెలిపినారు. చైనీస్ మాంజా నైలాన్, సింథటిక్ దారం విక్రయించడం, నిల్వ చేయడం మరియు వాడటంపై ప్రభుత్వం నిషేధం విధించిందని చెప్పారు. పర్యావరణానికి, పక్షులకు ముఖ్యంగా ద్విచక్ర వాహనదారుల ప్రాణాలకు ముప్పు కలిగిస్తున్న ఈ ప్రమాదకరమైన మాంజాను విక్రయించడం చట్టరీత్యా నేరమని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ దారం గాలిపటాలు ఎగురవేసే సమయంలో మెడకు లేదా శరీర భాగాలకు తగిలితే తీవ్రమైన గాయాలు కావడమే కాకుండా ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉందని, గతంలో ఇలాంటి ఘటనలు ఎన్నో చోటుచేసుకున్నాయని ఆమె గుర్తు చేశారు. జిల్లాలోని ఫ్యాన్సీ షాపులు, గాలిపటాల విక్రయ కేంద్రాలపై పోలీసులు నిరంతరం నిఘా ఉంచుతారని, ఎక్కడైనా నిషేధిత చైనీస్ మాంజా కనిపిస్తే వెంటనే వాటిని సీజ్ చేయడమే కాకుండా సంబంధిత విక్రేతలపై కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తామని అన్నారు. కేవలం వ్యాపార లాభాల కోసం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడవద్దని ఆమె వ్యాపారులకు సూచించారు. పర్యావరణ హితమైన, సురక్షితమైన నూలు కాటన్ దారాలను మాత్రమే విక్రయించాలని కొనుగోలు చేయాలని కోరారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల పట్ల ఈ విషయం పట్ల అప్రమత్తంగా ఉండాలని,ఎక్కడైనా ఎవరైనా రహస్యంగా చైనీస్ మాంజా విక్రయిస్తున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డైల్ 100 కు సమాచారం అందించాలని ఆమె జిల్లా ప్రజలను కోరారు.

## అల్వాల్ డిప్యూటీ కమిషనర్‌గా పీ.భోగేశ్వర్లు



**అల్వాల్, డిసెంబర్ 29 (నినాదం):** అల్వాల్ డిప్యూటీ కమిషనర్ గా పి భోగేశ్వర్లు పదవి బాధ్యతలు తీసుకు న్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తన పరిధిలో ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానని వెల్లడించారు.

## జిల్లాలో యూరియా కొరత లేదు

### కలెక్టర్ నారాయణరెడ్డి



**రంగారెడ్డి బ్యూరో, డిసెంబర్ 29 (నినాదం) :** రంగారెడ్డి జిల్లాలో యూరియా కొరత లేదని జిల్లా కలెక్టర్ సి నారా యణ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని జిల్లావ్యాప్తంగా యూరియా సరఫరా పూర్తిస్థాయి లో కొనసాగుతోందని తెలిపారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో పనిచేస్తున్న అన్ని యూరియా పంపిణీ కేంద్రాలకు అవసరమైనంత స్టాక్ అందుబాటులో ఉందని పేర్కొన్నారు. రైతులకు సౌకర్య వంతంగా, క్రమబద్ధంగా యూరియా పంపిణీ జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. అలాగే రైతులకు స్పష్టంగా కనిపించే విధంగా స్టాక్ బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. విక్రయ కేంద్రాలకు యూరియా సరఫరా తగినంతగా ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ఎక్కడా అంతరాయం లేకుండా స్టాక్‌ను అందుబాటులో ఉంచాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, అవసరమైన యూరియా పూర్తిగా అందుబాటులో ఉందని జిల్లా కలెక్టర్ భరోసా ఇచ్చారు. యూరియా పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరగకుండా పర్యవేక్షణ మరింత కట్టుదిట్టంగా చేపడతామని తెలిపారు.

## సర్కిల్ పరిధిలోని ప్రాంతాల అభివృద్ధి, పారిశుద్ధ్యమే మా ప్రధమ కర్తవ్యం

### కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఎన్.వసంత



**జవహర్ నగర్, డిసెంబర్ 29 (నినాదం):** కీసర సర్కిల్ పరిధిలోని దమ్మాయిగూడ, కీసర, జవహర్ నగర్, శామీర్పేట, యాప్రాల్ తదితర మున్సిపల్ ప్రాంతాల అభివ ృద్ధియే తమ ప్రధమ కర్తవ్యం అని కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఎన్. వసంత పేర్కొన్నారు. హైదరాబాద్ బ ృహత్ మహానగర పాలక సంస్థ మల్కాజ్గిరి జోన్ పరిధిలోని కీసర సర్కిల్లో జిహెచ్ఎంసి కమిషనర్ ఆదేశం మేరకు సోమవారం దమ్మాయిగూడ, కీసర, జవహర్ నగర్, శామీర్పేట, యాప్రాల్ కార్యాలయాల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ వారితో మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో ఉన్నటువంటి ప్రాంతాలలో శానిటేషన్ కు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని తద్వారా స్వఛ్ హైదరాబాదే లక్ష్యంగా పనిచేయాలని దేశంలోని ఉన్నతమైన కార్పొరేషన్ గా హైదరాబాద్ నగరం పేరు ప్రఖ్యాతలు పొందిందని హైదరాబాద్ నగర ప్రాంత అభివ ృద్ధియే ధ్యేయంగా పనిచేస్తున్నామని, కీసర సర్కిల్ అభివ ృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఈనెల 29 నుండి 31 వ తేదీ వరకు నిర్వహించే స్పెషల్ సానిటేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, సర్కిల్ పరిధిలో ఉన్నటువంటి ప్రాంతాల ప్రజలు ఇంటి పన్నులు సకాలంలో చెల్లించాలని తద్వారా నగర అభివ ృద్ధికి తోడ్పడాలన్నారు. ఈ సందర్భంగా వసంత మాట్లాడుతూ జవహర్ నగర్ కీసర దమ్మాయిగూడ శామీర్పేట యాప్రాల్ తదితర ప్రదేశాలలోని ప్రజల వద్ద నుండి ఇంటి పన్నులు వసూలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్‌లో వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తాం : మెతుకు ఆనంద్



**వికారాబాద్, డిసెంబర్ 29(నినాదం):** వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ను సోమవారం వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి బ ృందం వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్టీ నాయకులపైన వరుసగా జరుగుతున్న దాడులను ఎస్పీ ద ృష్టికి తీసుకెళ్లడం జరిగింది. సానుకూలంగా స్పందించిన ఎస్పీ ఎక్కడ తప్పు జరగకుండా చూసుకుంటామని, ఎవరైనా తప్పుగా వ్యవహరిస్తే వారిపై శాఖాపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు అత్యుత్సాహం ప్రదర్శింస్తూ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలపైన కేసులు పెట్టడం ఆపివేయాలని కోరారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ఈలాంటివి జరగలేదన్నారు. వికారాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భూకబ్జాలకు పాల్పడుతున్నారని తమ వద్ద ఆధారాలు ఉన్నాయని అన్నారు. రాబోవు రోజుల్లో ఖచ్చితమైన సమయంలో ఆధారాలతో సహా అన్ని బయటపెడతమని అన్నారు. శివారెడ్డి పేట చెరువు కబ్జాకు గురి కాబోతుందన్న సమాచారం ఉందని త్వరలో శివారెడ్డి పేట చెరువును కూడా సందర్శిస్తామని అన్నారు. అదేవిధంగా కబ్జా వెనుకాల ఎవరి హస్తాలున్నాయి అనేది ఆధారాలతో సహా బయట పెడతామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒకటి గుర్తుంచుకోవాలి రాజకీయంలో స్నేహపూర్వక, సోదరభావాన్ని పెంపొందించుకొని వ్యవహరించాలని అన్నారు. కాదు, కూడదు అని అతి చేస్తే భవిష్యత్తులో రాబోయేది బి ఆర్ ఎస్ దే ప్రభుత్వమేనని గుర్తుపెట్టుకోవాలని అన్నారు. వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తామని హెచ్చరించారు కొంతమంది పోలీసులు కాంగ్రెస్ నాయకుల్లాగ వ్యవహరిస్తున్నారని వారి తీరు మార్చుకోవాలని అన్నారు.

## దైవ యాత్రలే ముక్తిఫలానికి సత్ప్రవర్తనకు రాజ మార్గాలు

### పల్లి కట్టు శబరిమలక్కు... కళ్ళుం ముల్లుం కాలికి మెత్తై

### డిఎస్ఎస్ అధ్యక్షుడు ఎర్ర గుడ్ల వెంకటేశ్వర్లు



**జవహర్ నగర్, డిసెంబర్ 29 (నినాదం):** దైవ యాత్రలే భక్తికి, ముక్తి ఫలానికి, సత్ప్రవర్తనకు రాజ మార్గాలని, ప్రతి ఒక్కరూ దైవభక్తిని కలిగి ఉండాలని తద్వారా సమాజంలో మంచి మార్గాలతో ప్రేమతో ఇతరుల మన్నన పొందుతారని డిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎర్ర గుడ్ల వెంకటేశ్వర్లు తెలిపారు. జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ స్వామి తన శబరిమల యాత్ర సందర్భంగా డిఎస్ఎస్ అధ్యక్షుడు ఎర్ర గుడ్ల వెంకటేశ్వర్లు తదితరులు సోమవారం శ్రీకాంత్ స్వామి శబరిమల దైవ యాత్ర సందర్భంగా వీడ్కోలు పలికి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆశీస్సులతో మణికంఠుని కరుణాకటాక్షాలతో దీవెనలతో శ్రీకాంత్ దైవ యాత్ర దిగ్విజయంగా పూర్తి చేసుకోవాలని తద్వారా యాత్ర ఫలాలు జవహర్ నగర్ ప్రజలందరికీ దక్కేలా అయ్యప్ప ఆశీస్సులు ఇవ్వాలని కోరుకున్నారు. మణికంఠుని దివ్య ఆశీస్సులు, శబరీ గిరీసునీ దివ్య మహిమలతో యాత్ర దిగ్విజయంగా జరగాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప , ఎరుమేలి వాసుడు మహిమగల మణికంఠ స్వామి శబరి యాత్ర సర్వ శుభాలకు నిలయమని, పందల వాసుని కరుణాకటాక్షాలతో జవహర్ నగర్ ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆ మణికంఠుని కోరుకున్నట్టు తెలిపారు. అనంతరం శ్రీకాంత్ స్వామికి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ యూత్ అధ్యక్షుడు మాట్ల వినయ్ కుమార్, డిఎస్ఎస్ జవహర్ నగర్ అధ్యక్షులు అందే నరేందర్, బొల్లా పద్మారావు, నాగేష్ రజక , మిట్టు నాగేష్ యాదవ్, పాత్రికేయులు నరసింహ, తూటి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

### తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ



**కొడంగల్, డిసెంబర్ 29(నినాదం) :** తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని,ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల ప్రఫుల్ రాంరెడ్డి,జర్నలిస్ట్ ఫ్రంట్ మోహన్ బైరాగి,డాక్టర్ వెంకటేశ్వర్లు, తెలంగాణ ఉద్యమకారులు ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్ లు అన్నారు, కోడంగల్ లోని అంబేద్కర్ కూడలిలో సోమవారం తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ఆధ్వర్యంలో కరపత్రం విడుదల చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి ఉద్యమ కారులకు వెంటనే గుర్తింపు కార్డులు జారీ చేయాలన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం తో పాటు నాలుగు గదుల ఇల్లను, నెలకు 30000 రూపాయలు గౌరవ వేతనం ఇవ్వాలన్నారు, మలి దశ తెలంగాణ ఉద్యమంలో అమరులైన 1200 మంది అమరుల కుటుంబాలకు 10 లక్షల నగదును ఇచ్చి కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలన్నారు, తొలి దశ అమరుల కుటుంబాలకు సైతం ఆర్థిక, ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఇవ్వాలన్నారు, తెలంగాణ ఉద్యమకారులపై మోపిన అక్రమ కేసులు, కెసిఆర్ దశబ్ద పాలనలో పెట్టిన ఉప సహా అన్ని అక్రమ కేసులను భేషరతుగాఎత్తివేయాలన్నారు, అమరవీరుల స్మ ృతి వనం 100 ఎకరాల్లో ఏర్పాటు చేయాలన్నారు, సచివాలయం ముందున్న అమర జ్యోతి మ్యూజియంను అధికారికంగా ప్రారంభించి సందర్శకులకు అనుమతి ఇవ్వాలన్నారు, తెలంగాణ ప్రతి జిల్లా కేంద్రంలో ఉద్యమ అమరుల స్మారక భవనంనిర్మించాలన్నారు, ఉద్యమకారుల అమరుల కుటుంబాలకు బీమా సౌకర్యం కల్పించాలన్నారు, హెల్త్ కార్డులను జారీ చేసి, ఈఎస్ఐ సౌకర్యంతో పాటు ఉచిత బస్సు పాసులు అందజేయాలన్నారు, ఉద్యమకారుల కుటుంబాలకు ప్రభుత్వ పథకాలలో విద్యా ఉద్యోగాలలో రాజకీయాలలో మొదటి ప్రాధాన్యతని రెండు శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు, ఉద్యమ సమయంలో ఉద్యమకారులు ఆర్థికంగా మానసికంగా అన్ని రకాలుగా నష్టపోయారన్నారు, ఉద్యమకారులకు 50% సబ్సిడీతో కూడిన కోటి రూపాయల రుణాలు వ్యాపార నిమిత్తం ఆర్థిక సహాయం ప్రభుత్వమే నేరుగా అందించాలన్నారు, తెలంగాణ అమరవీరుల చరిత్రను తెలంగాణ విద్యార్థి ఉద్యమ చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలన్నారు, ఈ కార్యక్రమంలోరాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రన్న ప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఓగిరాల సుజి, కళాకారుల వేదిక వీరేష్, కిరణ్, నరేందర్ సింగ్, బసప్ప, సాయిలు తదితరులు పాల్గొన్నారు.



చిన్న తుప్పరలో ఘనంగా శ్రీ అయ్యప్ప స్వామి ఇరుముడి పూజ జరిగింది ఈ కార్యక్రమంలో మహేష్ గురు స్వామి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగిన ఈ కార్యక్రమం అధ్యంతం భక్తిశ్రద్ధలతో జరుపుకున్న ప్రజలు పడి వెలిగించిన కన్నె సామి గొల్లూరి వినయ్ భక్తిశ్రద్ధలతో పూజించుకున్న చిన్న తుప్రా అయ్యప్ప స్వాములు ఈ కార్యక్రమంలో పాల్గొన్న గురు స్వామి జంగయ్య గురు స్వామి ప్రవీణ్ గురు స్వామి ప్రశాంత్ గురు స్వామి రఘు రెడ్డి శ్రీకాంత్ గురు స్వామి మరియు స్వాములు శేఖర్ రాజు శివ భాను తరుణ్ అనిల్ సాయిబాబా వరప్రసాద్ గ్రామ సర్పంచ్ రాజు గొల్లూరి ఉప సర్పంచ్ దేశాల శేఖర్ వార్డ్ మెంబర్లు శ్రీకాంత్ రమేష్ గ్రామ పెద్దలు వోల్టా శ్రీనివాస్ స్వామి వాలుదాస్ రాఘవేందర్ చిటికల యాదగిరి గొల్లపల్లి నవీన్ రాఘవేందర్ ఆర్ రఘుపతి సందీప్ వోల్దాస్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

**మహేశ్వరం డిసెంబర్ 29 (నినాదం)**

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**లక్ష్మీదేవి పల్లి సర్పంచ్ గురగాళ్ల బంగారయ్య**



గ్రామస్తులు సర్పంచ్ బంగారయ్యను అభినందించారు

**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 29 (నినాదం):** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ఎటువంటి వ్యాధులు రావని లక్ష్మీదేవి పల్లి సర్పంచ్ గురగాళ్ల బంగారయ్య అన్నారు. గోపాల్ పేట మండలం లక్ష్మీదేవి పల్లి సర్పంచిగా గురగాళ్ల బంగారయ్యను ప్రజలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం గ్రామంలోని డ్రైనేజీల్లో, సిసి రోడ్లపై ఉన్న చెత్తాచెదారాన్ని ఆయన దగ్గరుండి శుభ్రం చేయించారు. ఇంటర్నల్ రోడ్ల పక్కన ఉన్న చెట్లను తొలగించి విష సర్పాల బారిన ప్రజలు పడకుండా చేశారు. ఈ సందర్భంగా బంగారయ్య మాట్లాడుతూ గ్రామపంచాయతీ నుండి వీధులను, డ్రైనేజీలను శుభ్రం చేస్తామని, కానీ మన ఇండ్లలో ఉండే చెత్తను ప్రజలు పోగుచేసి పంచాయతీ ట్రాక్టర్ లో వేయాలని కోరారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల ఎటువంటి వ్యాధులు రావని, విష సర్పాలు కూడా ఇండ్ల మధ్యలోకి రావని చెప్పారు. గ్రామంలోని వీధులు, డ్రైనేజీలు శుభ్రం చేయించడంతో

# చెకుముకి పోటీల్లో అల్ఫోర్స్ విద్యార్థులకు ప్రథమ స్థానం



**కరీంనగర్, డిసెంబర్ 29(నినాదం):** విద్యార్థులకు వైజ్ఞానిక శాస్త్రం పట్ల చక్కటి అవగాహన కల్పించాలని, వైజ్ఞానిక శాస్త్రంలో పలు నమూనాలు రూపొందించేందుకు ప్రోత్సాహంతో పాటు కావలసిన టువంటి వనరులను కల్పించినట్లయితే అదుతేలు స ృష్టించ గలుగుతారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో పాఠశాలకు చెందినటువంటి విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరచ డమే కాకుండా కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించి నటువంటి చెకుముకి రాష్ట్రస్థాయి పోటీలలో ప్రథమ స్థానం కైవసం చేసుకోవడం పట్ల ఏర్పాటు చేసినటు వంటి అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరై మా ట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థులు నేటి పోటీ ప్రపంచంలో అదుతే మైనటువంటి ప్రణా ళికలతో ఆసక్తికరమైన నమూనాలను రూపొందించి వైజ్ఞానిక శాస్త్రంలో ఖ్యాతి గడించడమే కాకుండా కీలకమైన స్థానాన్ని కైవసం చేసుకోవాలని చెప్పారు. మన భారత దేశంలోని ప్రధాన శాస్త్రవేత్తలైన సివి రామన్, జెసి బోస్, హరి గోవిందు, ఖురాన నుండి సూర్తీని తీసుకొని ప్రాజెక్టులను తయారు చేయాలని చెప్పారు. పాఠశాలలో నిపుణులైన వైజ్ఞానిక శాస్త్ర ఉపాధ్యాయులు విద్యార్థులకు శిక్షణ ఇప్పిస్తూ వివిధ స్థాయిలలో నిర్వహింపబడేటువంటి పోటీలకు ఎంపిక చేస్తున్నమని వారు చెప్పారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలో జన విజ్ఞాన వేదిక వారి ఆధ్వర్యంలో నిర్వహించి నటువంటి రాష్ట్రస్థాయి చెకుముకి పోటీలలో పాఠశాలకు చెందినటువంటి కే. ఓం కార్తికేయ, 10వ తరగతి, ఎస్. రీషాల్, 9వ తరగతి, ఓ. శివ స్మరణ్ రెడ్డి,ఎనిమిదో తరగతి అసమాన ప్రతి భను కనబరచడమే కాకుండా రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారని హర్షం వ్యక్తం చేశారు. విజేతలకు పుష్పగుచ్ఛాలను అందజేసి జాతీయస్థాయి లోనూ ప్రతిభ చాటాలని వారు కోరారు. ప్రిన్సిపాల్, వైజ్ఞానిక శాస్త్రం ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

# అపర భద్రాద్రిలో... ముక్కోటి ఏకాదశి

**వైకుంఠ ద్వార దర్శనానికి సర్వం సిద్ధం**

**దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు**



**జమ్మికుంట, డిసెంబర్ 29 (నినాదం)** అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ధనుర్మాస - ముక్కోటి ఉత్సవాల్లో భాగంగా ఈనెల 30వ తేదీన ముక్కోటి ఏకాదశి పర్వదినాన వైకుంఠ ద్వారము నా శ్రీరాముడు భక్తులకు దర్శనం ఇవ్వనున్నాడు, 29న ఉత్సవ మూర్తులు బాహ్య మందిర ప్రవేశం చేయగా, 30వ తేదీ మంగళవారం ఉదయం 5:30 ని!: ఉత్తర ద్వార దర్శనం ద్వారా శ్రీరాముడు భక్తులకు దర్శనం ఇవ్వనున్నాడు, అనంతరం ఉత్తర ద్వార దర్శనం పిదప శ్రీ స్వామి వారిని గరుడసేవ లో దేవాలయ ప్రాంగణం నుండి తిరిగి ఆలయ ప్రవేశం చేయనున్నట్లు ఆలయ అర్చకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసే భక్తులకు సకల సౌకర్యాలు ఏర్పాట్లు చేసినట్లు ఆ దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామా రావు, ఆలయనిర్వాహన అధికారికి కందుల సుధాకర్ పేర్కొన్నారు.

**ఈ క్షేత్రంలో ముక్కోటి ఏకాదశి ప్రత్యేకత :** ఏ ఆలయాలలోనైనా ముక్కోటినాడు స్వామి ఉత్తరద్వార దర్శనాన్ని ఆ ఒక్కరోజు మాత్రమే అనుగ్రహిస్తాడు. కాని ఈక్షేత్రంలో మోక్షరాముడిగా పవళించి నిత్యం ఉత్తర ముఖ దర్శనమును భక్తకో టికి అనుగ్రహిస్తూ ఉండటం ఇక్కడి విశేషం, శ్రీరామచంద్ర స్వామిగా ఉత్తర ముఖంగా చూస్తూ సీతమ్మ పాదసేవని పొందుతూ లక్షణస్వామి యొక్క సర్వకైంకర్య ములు స్వీకరిస్తూ సుస్థిరముగా వెలసియున్నాడు. బ్రహ్మ, రుద్రా దులకు, యోగులకుస్వామి ప్రత్య క్షం, బ్రహ్మదేవుడు పరమ శివుడు నిత్యం స్వామి యొక్క దివ్యదర్శ నాన్ని అనుభవిస్తున్నారు. శ్రీరామ చంద్రస్వామి మూలమూర్తి, ఉత్సవ మూర్తులుగా సాక్షాత్తు స్వయం భువులై వేంచేసి యున్నటువంటి దక్షిణ "అయోధ్య" దక్షిణ "గయ" గా పేరుగాంచిన ఈ ఇల్లంద పురక్షేత్రంలో ముక్కోటి ఏకాదశి నాడు బ్రహ్మదేవుడు, పరమశివుడు, ముక్కోటి దేవతలందరూ దర్శిం చుకునే ఈస్వామి యొక్క దివ్య మంగళ రూపాన్ని సమస్త భక్తకోటి దర్శించినట్లయితే అనంతమైన ఫలములు, అంత్యకాలమున మోక్ష ము తప్పక సిద్ధించును. ఇందులో భాగంగానే ముక్కోటి నుండి మూడు రోజులు స్వామి సన్నిధిలో అధ్యయనోత్సవములు వైభవంగా జరుగును. ఆళ్వారులు అనుగ్ర హించిన దివ్య ప్రబంధములను అధ్యయన పూర్వకంగా గానం చేస్తూ చివరి రోజు నమ్మాళ్వారుల పరమపదు ఉత్సవం నిర్వహించబ డును. అలాగే వచ్చే నెల 13వ తేదీన గోదా రంగనాదుల కళ్యాణము,(ఆండాళ్ కళ్యాణం) జరగనున్నట్లు పేర్కొ న్నారు.

# ఎంఈఓపై ఫిర్యాదుకు స్పందించిన హెచ్ఆర్సీ



**జమ్మికుంట డిసెంబర్ 29 (నినాదం):** హుజురాబాద్ మండల విద్యాధికారి పై చేసిన ఫిర్యాదుకు మానవ హక్కుల కమిషన్ స్పందించింది అని ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ మెంబర్ కొలుగూరి సూర్య కిరణ్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతూ తమ ఇష్టాను సారంగా వ్యవహ రిస్తూ తన కార్యాల య అవసరా లకు నాణ్యమైన విద్యను విద్యార్థు లకు అందించాలని ప్రభు త్వం ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తే ప్రభుత్వ ఆశయాన్ని తుంగలో తొక్కుతూ అధికార దుర్వినియోగం చేస్తూ హుజ రాబాద్ మండల విద్యాధి కారి విద్యార్థుల హక్కులను హ రించి విద్యార్థులకు ఎంతో కీలక మైన గణితం బోధించ వలసిన ఉపాధ్యాయుడిని తన కార్యాలయ పనుల కోసం వాడు కోవడం పైన సదురు హుజురాబాద్ మండల విద్యాధికారిపై మరియు గోపాల్ రెడ్డి అనే ఉపాధ్యాయుడి పై గత కొన్ని రోజులుగా పోరాటం చేస్తున్నానని వివిధ దశలలో హుజురాబాద్ మండల విద్యాధి కారి గోపాల్ రెడ్డి అనే ఉపాధ్యా యుడి పై ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కి ప్రాంతీయ సంయుక్త సంచాలకులు వరంగల్ కమిషనర్ సంచాలకులు పాఠశాల విద్యా తెలంగాణ డైరెక్టర్ కి ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎటు వంటి చర్యలు తీసుకోకపోవడం దారుణం అన్నారు. అందుకే ఈ విషయమై విద్యార్థుల విద్యా హక్కును హరిస్తున్న మండల విద్యాధికారిపై మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు స్పందించిన మానవ హక్కుల కమిషన్ ఎస్ హెచ్ ఆర్ సీ డైరీ నంబర్ 7146/సీ ఆర్/2025 కేసు నంబర్ 3874/36/2/2025 కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు ఈ విషయాన్ని అంత తేలికగా వదిలేసే ప్రసక్తి లేదని రెండు సంవత్సరా లుగా విద్యార్థుల కు గణిత విద్య అందకుండా చేసిన ఇరువురిపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానని లోకాయుక్త లో కూడా ఫిర్యాదు చేస్తానని సదరు అధికారి ఉద్యోగిపై చర్యలు తీసుకునేంత వరకు వదిలిపెట్టే ప్రసక్తి లేదని తెలిపారు.

# తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు



**జమ్మికుంట, డిసెంబర్ 29 (నినాదం) :** ఓ కుమార్తె తన తండ్రికి తలకొరివి పెట్టిన సంఘటన సోమ వారం జమ్మికుంట మునిసిపాలిటీ పరిధిలో అంబేద్కర్ కాలనీ 22వ వార్డులో జరిగింది, జమ్మికుం ట పట్టణంలోని అంబేద్కర్ కాలనీలో నివసిస్తున్న ఇల్లందుల భద్రయ్య(65) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమ వారం ఉదయం మరణిం చాడు ఇతనికి సంతానం లేకపోవ డంతో తన సడ్డకుని కూతురు ఇల్లం దుల రమ ను తన కూతురుగా పెంచుకొని చదివించాడు తన కూతురు కొడుకుగా తన బాధ్యతలను నిర్వ హిస్తూ తండ్రిని పాలన పాలన చూస్తూ కాపాడు కుంటూ వచ్చింది, సోమ వారం ఉదయం తన తండ్రి ఇల్లందుల భద్రయ్య మరణిం చడంతో కొడుకు లేని లోటు ను తన బాధ్యతగా నిర్వర్తించి తండ్రికి కొరివి పెట్టి రుణం తీర్చుకుందాం, దీంతో వచ్చిన బంధువు లంతా సంఘటన చూసి కన్నీరు మున్నీరయ్యారు.

# మాట సేవలు అభినందనీయం

**రెండు లక్షల వ్యయంతో విద్యార్థులకు వాష్ రూమ్స్ నిర్మాణం**

**ప్రారంభించిన మండల విద్యాధికారి రాములు నాయక్**



**జమ్మికుంట, డిసెంబర్ 29 (నినాదం):** ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామంలో మిన్నెసోటా ఏరియా తెలంగాణ అసోసియేషన్ (ఎం ఏ టి ఏ) సౌజన్యంతో ప్రభుత్వ పాఠశాలకు 2 లక్షల వ్యయంతో విద్యార్థుల సౌకర్యార్థం బాత్రూమ్స్ ను కటంగురి అంజలిదేవి, రెడ్డి,సర్పంచ్ శ్యామల కుమార్ ఎంఈఓ రాములు నాయక్ లు ప్రారంభించారు ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఈ సౌక ర్యాన్ని వినియోగించుకోవాలని పాఠశాల అభివృద్ధి కోసం మరి న్ని కార్యక్రమాలకు ఎంఏటిఏ సహకారం అందిస్తుందని అన్నా రు. ఎంఏటి ఏ సహకారంతో నిర్మించిన విద్యార్థుల బాత్రూమ్ పనులను ఎంతో శ్రద్ధతో దగ్గర ఉండి చేయించిన స్కూల్ జగదీశ్వర్, ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగ రామకృష్ణలకు మా తరుపున ప్రత్యేక ధన్యవాలు తెలుపుతున్నాం అన్నారు విద్యార్థులు చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట అసోసి యేషన్ ఉప అధ్యక్షులు కటంగూరి విక్రాంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు బొమ్మెడి తిరు పతి, చింటూ,రాజయ్య, రేణుకుంట్ల రాములు, ఎజ్జు శ్రీను, కార్యదర్శి శ్రీనివాస్,గొట్టె శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర కాలనీలో స్మశాన వాటిక నిర్మించండి

**కలెక్టర్ కు శ్రీవెంకటేశ్వర కాలనీ బాధ్యులు చిందం నరసయ్య, బొంతల కళ్యాణ్ చంద్రల వినతి**



**కరీంనగర్, డిసెంబర్ 29(నినాదం):** కరీంనగర్ నగర పాలక సంస్థ 8వ డివిజన్ అలుగునూరు పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీ ఏర్పడి దా దాపు 30 సంవత్సరాలు కావస్తున్న నేటికీ ఇక్కడి ప్రాంతంలో చనిపో యిన వ్యక్తుల అంతిమ దహన సంస్కారాలు చేపట్టడానికి స్మశాన వాటిక లేని దయనీయ పరిస్థితి ఉందని, వెంటనే స్మశాన వాటిక నిర్మాణం కోసం చర్యలు తీసుకోవా లని కోరుతూ సోమవారం రోజున, శ్రీ వెంకటేశ్వర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యద ర్శులు చిందం నరసయ్య, బొంతల కళ్యాణ్ చంద్ర లు ప్రజా వాణి లో ఫిర్యాదు చేశారు. అలాగే మున్సి పల్ కమిషనర్, ఎస్సారెస్పీ ఎస్ఈ , ఈ.ఈ, మానకొండూరు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో వినతి పత్రం సమర్పించారు.. ముఖ్యం గా శ్రీ వెంకటేశ్వర కాలనీ లో ఎవరైనా చనిపోతే దహన సంస్కారాలు చేప ట్టడానికి స్మశాన వాటిక విషయం లో అనేక ఇబ్బందులు పడుతున్నా మని , సమస్య పరిష్కారం కోసం 10 సంవత్సరాల గా ప్రజా ప్రతినిధులకు, అధికారులకు మొర పెట్టుకొని, అనేక విజ్ఞప్తులు చేసిన పట్టించు కోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత 30 ఏళ్లుగా తమ కాలనీలో చనిపోయిన వారి దహన సంస్కారాలను మా ఏరి యాకు సమీపంలో ఉండే ఎల్ ఎండి కాకతీయ కాలువ ఒడ్డున నిర్వహిస్తున్నామనీ, ముఖ్యంగా స్మశాన వాటికగా తాము ఉపయో గిస్తున్న ఇక్కడి ప్రాంతానికి నేటికీ సరైన వసతులు, సదుపాయాలు లేని కారణంగా అంతిమ దహన సంస్కారాలు చేపట్టే విషయంలో చనిపోయిన వ్యక్తుల బాధిత కు టుంబాలు అనేక ఇబ్బందులు పడా ల్సి వస్తుందని తెలిపారు. తమ శ్మ శాన వాటికకు సమీపంలోనే కాక తీయ కాల్వ ఒడ్డు పక్కనే ఇతర మతాలకు సంబంధించిన స్మశాన వాటికలు, ఈద్గా కూడా ఉన్నా యని పేర్కొన్నారు. దహన సంస్కా రాల కోసం తాము కాలనీ ప్రజలు కాకతీయ కాలువ ఒడ్డున వినియో గిస్తున్న స్థలాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి , అవసరమైన సదు పాయాలు కల్పించాలని, స్మశాన వాటిక కు అవసరమైనంత స్థలాన్ని కేటాయించాలని ఈ సందర్భంగా కోరారు.

# స్వచ్ఛ పాఠశాల అవార్డును అందుకున్న కేజీ బీవీ స్పెషల్ ఆఫీసర్ స్వప్న

**-కలెక్టర్ కోయ శ్రీహర్ష అవార్డు ప్రధానం**



**సుల్తానాబాద్, డిసెంబర్ 29(నినాదం):** కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ ఎం స్వప్న స్వఛ్ పాఠశాల అవార్డును జి ల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష చేతుల మీదుగా అందు కున్నారు. సోమవారం సుల్తానాబాద్ మండలం భూపతిపూర్ గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలి కల విద్యాలయం జిల్లా స్థాయి స్వఛ్ పాఠశాల అవార్డును దక్కడం సంతోషంగా ఉందని స్పెషల్ ఆఫీసర్ స్వప్న అన్నారు. స్వఛ్ పాఠశాల కార్య క్రమం మార్గదర్శలకు అనుగుణంగా పాఠశాల ప్ర తిభను కనబరిచిన సందర్భంగా ఈ అవార్డు ద క్కిందని పేర్కొన్నారు. అలాగే త్రాగునీటి వసతి, మరుగుదొడ్ల మూత్రశాలల నిర్వహణ, పాఠశాల పరిశు భ్రత, పరిసరాల పరిశుభ్రత నిర్వహణ మ రింత మెరుగు పడిందన్నారు.

# నర్సరీ నిర్వహణపై కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లకు శిక్షణ



**సుల్తానాబాద్, డిసెంబర్ 29(నినాదం):** నర్సరీ నిర్వహణపై గ్రామ కార్యదర్శులకు, ఫీల్డ్ అ సిస్టెంట్లకు శిక్షణ శిబిరాన్ని సోమవారం సుల్తానా బాద్మండల కేంద్రంలోనిఎంపీడీవో కార్యాలయం లో నిర్వహించారు. 2026-27 ఆర్థిక సంవత్స రా నికి గాను గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో నర్స రీల నిర్వహణ కొరకు అటవీ శాఖ ఆధ్వ ర్యంలో మండల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చే శారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డి.ఆర్.డి.ఓ కలిందిని, మండల పరిషత్ అభివ ృద్ధి అధికారి నీలగిరి దివ్యదర్శన రావు , అటవీ శాఖ అధికారి మంగీలాల్, ఎంపీ ఓ సమ్మిరెడ్డి తదితరు లు హాజరైనారు.

# గ్రామ మిత్ర యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక



**కరీంనగర్, డిసెంబర్ 29(నినాదం):** కమన్ పూర్ గ్రామ మిత్ర యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని వ్యవస్థాపక అధ్యక్షులు గౌరవ చైర్మన్ అరె సుమన్ గౌడ్ నేత ృత్వంలో ఏకగ్రీవంగా నూతన కార్యవర్గన్ని ఎన్నుకొన్నారు. అధ్యక్షులుగా బూస అరవింద్, ప్రధాన కార్య దర్శి గా,మేడి రాజుకుమార్, ఉపాధ్యక్షులు బోనాల మహేష్ , సంయుక్త కార్యదర్శి జినుక కుమార్ , కోశాధికారి కుంట లక్ష్మణ్, కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. వ్యవస్థా పక అధ్యక్షులు ఆరె సుమన్ గౌడ్ చేతుల మీదగా నియామక పత్రం అధ్యక్షులు బుస అరవింద్ కు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జినుక సంపత్, బూస సంతోష్ , యువ శక్తి యూత్ అధ్యక్షులు ఎనుమట్ల బాబు, మెరుగు మల్లేశం, పంజాల సంతోష్, జిత్తవేణి సంతోష్, కోడిమాల సాగర్, అరిగెల రాకేష్, రుద్ర సాయి, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి కరాటే పోటీలకు కృష్ణవేణి స్టూడెంట్ ఎంపిక



**గోదావరిఖని, డిసెంబర్ 29 (నినాదం):** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో క ృష?వేణి టాలెంట్ స్కూల్ విద్యార్థి టింగు జయ సాయి చరణ్ గోల్డ్ మెడల్ సాధించి జాతీయ స్థాయి కరాటే పోటీలకు ఎంపికయ్యాడు. ఆదివారం రాత్రి స్థానిక ఆర్.సీ.ఓ.ఏ క్లబ్ వేదికగా నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీలో రాష్ట్రంలోని 33జిల్లాలకు చెందిన వివిధ స్కూల్స్ స్టూడెంట్స్ టోర్నమెంట్ లో పాల్గొనగా అండర్ 17 బాలుర మైనస్ 45 విభాగంలో స్థానిక క ృష?వేణి టాలెంట్ స్కూల్ 8వ తరగతి విద్యార్థి టింగు జయ సాయి చరణ్ తన ప్రతిభను కనబరిచి ప్రథమ స్థానలో నిలవడంతో పాటు గోల్డ్ మెడల్ సాధించాడు. గోదావరిఖని తిలక్ నగర్ కు చెందిన డ్రాగన్ షాటో కాన్ కరాటే క్లబ్ మాస్టర్ పసునూటి చందు శిక్షణలో కరాటేలో శిక్షణ పొంది కరాటే లో రేటుదేలాడు. జనవరి 30,31న పూణే లో జరుగు జాతీయస్థాయి కరాటే పోటీలలో జయ సాయి చరణ్ పాల్గొననున్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి జాతీయస్థాయి కరాటే పోటీలకు సెలెక్ట్ అయిన జయ సాయి చరణ్ ను స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, శోభారాణి, కరాటే మాస్టర్ పసునూటి చందు, క ృష?వేణి స్కూల్ నిర్వాహకులు ప్రత్యేకంగా అభినందించారు.

# ఖోఖో రాష్ట్ర పోటీలకు పారమిత పాఠశాల విద్యార్థి ఎంపిక



**కరీంనగర్, డిసెంబర్ 29(నినాదం):** డిసెంబర్ 30 నుంచి జనవరి 1 వరకు మూడు రోజులపాటు వికారాబాద్ జిల్లా తాండూర్ లో తెలంగాణ రాష్ట్ర పాఠశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో జరుగనున్న 69 వ తెలంగాణ రాష్ట్ర స్థాయి అండర్-14 బాల బాలికల ఖోఖో చాంపియన్ షిప్ పోటీలలో స్థానిక పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో 7వ తరగతి చదువుచున్న ఒజ్జల శివ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యా యులు గోపిక్రిష్ణ తెలిపారు. అదేవిధంగా ఇటీవల నవంబర్ లో జగిత్యాల జిల్లా కథలాపూర్ లో జరిగిన ఉమ్మడి జిల్లాస్థాయి ఖోఖో అండర్-14 బాలుర ఎంపిక పోటీలలో శివ అత్యంత ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనాడు. ఈ సందర్భంగా విద్యార్థి శివను పారమిత పాఠశాలల చైర్మన్ డా. ఇ. ప్రసాదరావు, డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వినోద్ రావు, రాకేష్ వియుయం.ప్రసాద్, కె. హన్మంతరావు లు ప్రత్యేకంగా అభినం దించారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయుడు గోపిక్రిష?, సమన్వయకర్త నాగరాజు, రాము, వ్యాయామ ఉపాధ్యా యులు యం రాజబాబు, పి.సంతోష్ లు పాల్గొన్నారు.

# రామగుండం ఎమ్మెల్యే చిత్రపటానికి క్షీరాభిషేకం



**గోదావరిఖని, డిసెంబర్ 29 (నినాదం):** గోదావరిఖని స్వతంత్ర చౌక్ లో రామగుండం కార్పొరేషన్ ఏరియా స్వర?కార సంఘం ఆధ్వర్యంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఎమెల్యే మక్కాన్ సింగ్ అసెంబ్లీలో స్వర?కారుల సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రతిపాదించారు. పుస్తె, మట్టెలు కేవలం స్వర?కారులు తయారు చేసి విక్రయించాలి. 50 ఏళ్ల పైబడిన స్వర?కారులకు ప్రభుత్వ పెన్షన్ అమలు చేయాలనీ అసెంబ్లీలో ప్రస్తావించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కొండపర్తి నరహరి, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు రంగు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కట్ట నగేష్ కుమార్, కోశాధికారి కట్టా శ్రీధరాచారి, శ్రీరామోజు సత్యనారాయణ, శ్రీరామోజు జగన్, గాలిపెల్లి రమేష్, బొజ్జ పురుషోత్తం, గడ్డం వెంకటేశ్వర్లు, కందుకూరి అశోక్ తదితరు లు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఐపిఎస్ విద్యార్థులు




**సుల్తానాబాద్, డిసెంబర్ 29(నినాదం):** రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు స్థానిక ఇం డియన్ పబ్లిక్ పాఠశాలకు చెందిన 9 మంది విద్యార్థులు ఎంపికయ్యా రని ప్రిన్సిపల్ క ృష?ప్రియ తెలిపారు. పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కు మార్ ప్రిన్సిపల్ క ృష?ప్రియ విద్యార్థుల ను అభినం దించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కరీంనగర్లో షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి సీనియర్ స్త్రీ,పురుషుల షూటింగ్ బాల్ పోటీలలో తమ విద్యార్థులు పాల్గొన్నారని, వీరిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీ లకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ పోటీలు ఈనెల 30,31, జనవరి 1వ తేదీలలో వరంగల్ జిల్లా అ న్నారం షరీఫ్లో రాష్ట్రస్థాయి పోటీలు జరగనున్నా యి. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిం చాలని,క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యా యులు సత్యం, శివ, సతీష్,మమత విద్యార్థిని వి ద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**నిర్మల్ ప్రతినిధి,డిసెంబరు 29. (నినాదం) :** ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొని, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను అదనపు కలెక్టర్ కు సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం అదనపు కలెక్టర్, అధికారులు గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 2026- 27 విద్యా సంవత్సరానికి సం బంధించి, ఉమ్మడి ప్రవేశ పరీక్షల నిర్వహణ గోడ ప్రతు లను ఆవిష్కరించారు. 'మీ డబ్బు మీ హక్కు' కార్యక్ర మంలో భాగంగా వివిధ జిల్లా శాఖలకు సంబంధించి నూతనంగా కేవైసీ ప్రక్రియ పూర్తి చేసి, ఆక్టివేట్ చేసిన నూతన బ్యాంకు ఖాతాలను ఎల్డిఎం రామ్ గోపాల్ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులకు అందజేశా రు. ఆర్డీవో రత్నకళ్యాణి, అధికారులు,పాల్గొన్నారు.

# సమ్మక్క జాతర దుకాణాల నిర్వహణకు వేలం పాటలు

**-ఈవో ముద్దసాని శంకరయ్య**



**సుల్తానాబాద్, డిసెంబర్ 29(నినాదం):** 2026 జనవరి 28 నుండి 31 వరకు జరిగే నీరు కుల్ల, వెగురుపల్లి శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరను పురస్కరించుకొని వివిధ దుకాణాల నిర్వహణకు వేలం నిర్వ హించామని కార్య నిర్వహణ అధికారి ముద్దసాని శంకరయ్య తెలిపారు. సోమవారం సు ల్తానాబాద్ మండలం నీరుకుల్ల రంగనాయక స్వా మి ఆలయంలో నీరుకుల్ల సర్పంచ్ కాంపల్లి సతీష్ కుమార్, ఉప సర్పంచ్ దాసరి సతీష్ వారి సమక్షం లో వేలం పాటలు నిర్వహించగాకొబ్బరికాయలు, బెల్లం అమ్ముటకు 1. లక్ష 80వేల999 రూపాయ లు, తలనీ లాలు 82, వేలు, తల్లి ఆరాధన, కోళ్ల అమ్మకం 1 లక్ష 80 వేల 333 వందల రూపాయ లు, కొబ్బరి ముక్కలు ప్రోగు చేయుట 71 వేలు రూపాయలు వేలం పాట పాడి దక్కించుకున్నా రని,5 లక్షల 14 వేల 332 వందల రూపాయలు ఆదాయం వచ్చిందని ఈవోశంకర్ తెలిపారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో





**మహబూబాబాద్, డిసెంబర్ 29(నినాదం):** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు. సోమవారం రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్, అన్ని విభాగాల జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రజలు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో సంబంధిత విభాగాల కు పంపి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సోమవారం వివిధ విభాగాలకు చెందిన మొత్తం (86) ప్రజావాణి దరఖాస్తులు వచ్చాయన్నారు. డోర్నకల్ మండలం అమ్మపాలెం గ్రామానికి చెందిన తోట బిందు తనకు ఎలాంటి ఆస్తిపాస్తులు లేవని ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరారు. మహబూబాబాద్ కు చెందిన ఏం. రాజేష్, జిల్లాలో ఎస్సారెస్పీ కెనాల్, కాలువల ప్రక్కన ప్రభుత్వ భూములు కబ్జాకు గురి అవుతున్నాయని అట్టి భూములను సంరక్షించాలని దరఖాస్తు చేశారు. నెల్లికుదురు మండలం రాజులకొత్తపల్లి గ్రామానికి చెందిన తూళ్ళ సురేష్ తన తండ్రి పేరు మీద గల ఒక ఎకరం భూమిని అక్రమంగా టి.రవి కుమార్ అను వ్యక్తి రిజిస్ట్రేషన్ చేసుకొని వారి తండ్రి పేరు మీద వచ్చిన ఇందిరమ్మ ఇల్లుని అట్టి స్థలంలో అక్రమంగా నిర్మించుకున్నందున అట్టి నిర్మాణాన్ని నిలుపాలని కోరారు. కేసముద్రం మండలం రంగాపురం గ్రామపంచాయతీ సింగిలాల్ తండాకు చెందిన దారావత్ బాల్ సింగ్ తనకున్న 9 ఎకరాలలో మొక్క జొన్న పంట వేసియున్నానని అందుకు సరిపడా యూరియా ఇప్పించాలని కోరారు.

మహబూబాబాద్ పట్టణానికి చెందిన పోతుగంటి వెంకటేశ్వర్లు గుండ్రాతి మడుగు గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్లలో తనకున్న ఎకరం 25 గుంటలకు సర్వే కోసం రెవెన్యూ అధికారికి పలు పర్యాయాలు దరఖాస్తు పెట్టుకున్న పట్టిచ్చుకోవట్లేదని అట్టి భూమిని సర్వే చేపించి ఇవ్వగలరని కోరారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పి సీఈవో పురుషోత్తం, జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్, సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జి.మరియన్న,ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు, దేశి రామ్ నాయక్, శ్రీనివాసరావు, శ్రీనివాస్, డిపిఓ హరిప్రసాద్, ఎల్డిఎం యాదగిరి, వెల్ఫేర్ అధికారిని సబిత, గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్, జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్, మెప్మా ప్రాజెక్ట్ అధికారిని విజయ, పరిశ్రమల శాఖ అధికారి శ్రీమన్నారాయణ రెడ్డి, సివిల్ సప్లై కృష్ణవేణి, డీఎస్ఓ రమేష్, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ పట్టణ పద్మశాలి సంఘం
# నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**మిర్యాలగూడ, డిసెంబర్ 29(నినాదం) :** మిర్యాలగూడ పట్టణ పద్మశాలి సంఘం లో 2026 నూతన సంవత్సరమునకు సంబంధించి క్యాలెండర్ ఆవిష్కరణ అంగరంగ వైభవంగా జరిగింది. స్థానిక ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కుల పెద్దలు డాక్టర్ మిరియాల కృష్ణయ్య. బావండ్ల పాండు పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షులు జల్లా రాంబాబు డాక్టర్ మనోహర్ కలిసి నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు ఎమ్మెల్సీ శంకర్ నాయక్ , బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి సాధినేని శ్రీనివాస్ , సిపిఎం రాష్ట్ర నాయకులు డబ్బికారు మల్లేష్ , టిడిపి పట్టణ అధ్యక్షులు వడ్డేబోయిన శ్రీనివాస్ బిజెపి నాయకులు బంటు సైదులు , రాపోలు వెంకటేశ్వర్లు , కేమ వెంకటేశం , కోడి జనార్దన్ చిలుకూరి బాలకృష్ణ బోల్ల లక్ష్మీనారాయణ స్టీరింగ్ కమిటీ సభ్యులు పట్టణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్‌వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి



**సూర్యాపేట ప్రతినిధి, సెప్టెంబర్ 29 (నినాదం):** ఎయిడ్స్ వ్యాధిపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ వెంకట రమణ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన డిస్టిక్ లెవెల్ రెడ్ సహకారంతో కళాశాల సెమినార్ హాల్లో విద్యార్థులకు అవగాహన కల్పించారు. అంతకుముందు కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ డాక్టర్ వి.వెంకటేశులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎయిడ్స్ అంటువ్యాధి కాదని చేతులు కలపడం ,కలిసి తినడం వలన ఇతరులకు సోకదని అన్నారు. అసురక్షిత లైంగిక సంబంధాలు ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల రక్తాన్ని ఎక్కించడం ద్వారా వ్యాధి సంక్రమిస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు మంచి దృక్పథాన్ని కలిగి ఉండాలని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఎయిడ్స్ వ్యాధి పై అవగాహన కల్పించే బాధ్యతను తీసుకోవాలని సూచించారు. మోటివేషనల్ స్పీకర్ భవాని మాట్లాడుతూ ఎయిడ్స్‌కు గురైన వ్యాధిగ్రస్తులను మనలో కలుపుకొని ఆత్మీయతతో చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ యువజన అవార్డు గ్రహీత కాకతీయ యూనివర్సిటీ న్యాయ శాస్త్ర ప్రొఫెసర్ డాక్టర్ ఏ. మధు ,పి పి టి సి టి డివిజన్ కౌన్సిలర్ ఎన్.లక్ష్మి వైస్ . ప్రిన్సిపాల్ శాస్త్రి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు సింగ్ మధు, సృజన ,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా బాంధవుడు రాగ్యనాయక్

### ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్



**మిర్యాలగూడ, డిసెంబర్ 29 (నినాదం):** ప్రజలతో నిత్యం మమేకమైన,ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేసిన ప్రజాబంధువుడు దీరవత్ రాగ్యా నాయక్ అని ఎంఎల్ఏ బత్తుల లక్ష్మారెడ్డి, ఎంఎల్సీ కేతవత్ శంకర్ నాయక్ ,మాజీ చీఫ్ విప్ దీరవత్ భారతి రాగ్యనాయక్ అన్నారు. సోమవారం రాగ్యానాయక్ 29వ వర్ధంతి సందర్భంగా మిర్యాలగూడలోని సాగర్ రోడ్డులో గల విగ్రహానికి పూలదండ వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాగ్యానాయక్ లేని లోటు గిరిజన సమాజానికి తీరలేనిదని అన్నారు. ప్రజలతో మమేకై ప్రజల ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసే వారిని చెప్పారు. ఆయన లేని లోటును ఎవరు పూడ్చలేరన్నారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు దీరవత్ స్కైలాబ్ నాయక్, బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ మాన్య నాయక్,నాగు నాయక్,రవితేజ నాయక్,శ్రీహరి నాయక్, దాస్య నాయక్, నానిక్య నాయక్,భాష్యా నాయక్,భీమ్లా నాయక్,మక్లా నాయక్,బాలాజీ నాయక్,ఠాగూర్ నాయక్,శ్రీను నాయక్,విజయ్ నాయక్, నరీ నాయక్, లక్ష్మన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా పొట్టయ్య



**మహదేవపూర్ డిసెంబర్ 29, (నినాదం):** కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షుడిగా పలిమెల మండలం పంకెన కు చెందిన పాగే పొట్టయ్య, సహాయ కార్యదర్శిగా పాగే సంతోష్ లు నియమితులయ్యారు. జిల్లా కేంద్రంలోని కారల్ మార్క్స్ కాలనీలోని శ్రామిక భవన్ లో జరిగిన జిల్లా స్థాయి సమావేశంలో వీరిని సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల వివక్ష పై జరిగే అన్యాయాలపై పోరాటం చేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఆయా గ్రామాల నుండి పలువురు పాల్గొన్నారు.

# నిరాశ్రయుల వసతి కేంద్రాన్ని.. ఉపయోగించుకోవాలి

### ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలోని పట్టణ నిరాశ్రయుల వసతి కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్లగొండ ప్రతినిధి డిసెంబర్ 29 (నినాదం):** నిరాశ్రయులు, బిచ్చగాళ్లు, ఫుట్ పాత్ లపై పడుకునేవారు చలి తీవ్రతకు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో ఉన్న నిరాశ్రయుల వసతి కేంద్రాన్ని ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. సోమవారం ఉదయం 5 గంటలకే ఆమె నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో ఉన్న పట్టణ నిరాశ్రయుల వసతి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి నిరాశ్రయులకు ఏర్పాటు చేసిన వసతి, డార్మెటరీలు, మంచాలు, దుప్పట్లు తదితర సౌకర్యాలను పరిశీలించారు. అంతేకాక నిరాశ్రయుల వసతి కేంద్రంలో ఉన్న వారితో మాట్లాడి సౌకర్యాల పై ఆరా తీశారు. నల్గొండ పట్టణంలో అనేకమంది నిరాశ్రయులు, బిచ్చగాళ్లు, ఫుట్ పాత్ పై పడుకునేవారు ఉన్నారని, ప్రస్తుతం చలికాలం కారణంగా చలి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని వీరందరూ నిరాశ్రయుల వసతికేంద్రాన్ని వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని,ఇందుకు గాను అక్కడక్కడ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డిని, మున్సిపల్ కమిషనర్ ఆదేశించారు. గడిచిన రెండు, మూడేళ్ల నుండి నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో నిరాశ్రయుల వసతి గృహాన్ని నిర్వహించడం జరుగుతున్నదని, దీన్ని వినియోగించుకునాలనుకునేవారు ఆధార్ కార్డు,చిరునామా ,ఫోన్ నంబర్ సమర్పిస్తే చేయాలన్నారు. ప్రస్తుతం నిరాశ్రయుల వసతి కేంద్రంలో 17 మంది ఉన్నారని, 60 మందికి వసతి కల్పించేందుకు ఇక్కడ అవకాశం ఉందని, మహిళలు, పురుషులకు వేరువేరుగా డార్మెటరీలతో పాటు, టాయిలెట్ సౌకర్యం ఉన్నాయని తెలిపారు. ఎలాంటి ఆధారం లేని వారు, ఆశ్రయం లేనివారు, వివిధ కారణాలవల్ల ఇంటి నుండి బయటకు వచ్చిన నిరాశ్రయులు ఈ నిరాశ్రయుల వసతి కేంద్రంలో ఉండవచ్చని, జిల్లా ప్రధాన ఆస్పత్రిలో ఉన్న నిరాశ్రయుల వసతి కేంద్రం పూర్తి భద్రతతో ఉందని తెలిపారు. రోడ్డు ప్రమాదాలలో గాయపడి ఆసుపత్రిలో చికిత్సకు వచ్చిన వారి సహాయకులు, అత్యవసర చికిత్సల కు వచ్చిన వారి సహాయకులు ఈ నిరాశ్రయుల వసతి కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. నిరాశ్రయుల వసతి గృహంలో ఉన్న వారికి వివిధ ఎన్జీవోలు భోజన సదుపాయాలు కల్పిస్తున్నాయని తెలిపారు. పట్టణంలో ఫుట్ పాత్ లపై, జంక్షన్‌ల వద్ద, రాత్రిపూట నిద్రించే వారిని గుర్తించి సర్వే నిర్వహించి అందరిని వసతి కేంద్రానికి తీసుకువచ్చేలా చూడాలని అధికారులను ఆదేశించారు. నిరాశ్రయుల వసతి గృహంలో ఉండే వారు ఎవరైనా జ్వరము, ఇతర వ్యాధులతో బాధపడుతున్నట్లయితే వైద్య చికిత్స అందించాలని జి జి హెచ్ డిప్యూటీ ఆర్ ఎం ఓ డాక్టర్ నగేష్ ను ఆదేశించారు. డాక్టర్లు వారానికి ఒకసారి వసతి కేంద్రాన్ని సందర్శించి వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ఆస్పత్రి ఆవరణలో నిరాశ్రయుల వసతి గృహానికి సంబంధించి ఫ్లెక్సీ, బోర్డ్ ఏర్పాటు చేసి అందరూ వినియోగించుకునేలా పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించాలన్నారు. నిరాశ్రయుల వసతి గృహంలో ఎవరైనా సీనియర్ సిటిజన్లు ఉన్నట్లయితే వారిని గుర్తించి వారికి పెన్షన్ తో పాటు, ఇతర సౌకర్యాలు కల్పించేలా చూడాలన్నారు. అర్హత ఉన్న వారికి ఇందిరమ్మ ఇంటిని ఇచ్చేందుకు గుర్తించాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ ఆసుపత్రి ఆవరణలో ఉన్న యేసు అనే కుష్టి రోగితో మాట్లాడగా తనకు బ్యాటరీ ఆపరేటెడ్ వెహికల్ కావాలని కోరగా మంజూరు చేశారు. ఆస్పత్రి ఆవరణలో ఉన్న చెత్త,ముళ్ళ పొదలు తొలగించాలని, ఓపెన్ మాన్యువల్స్ వెంటనే మూసివేయాలని, వారం రోజుల్లో పరిసరాలన్నీ శుభ్రంగా ఉంచాలని ఆసుపత్రి వర్గాలను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎన్జీ కళాశాల వద్ద ఉన్న వీధి వ్యాపారుల షెల్టర్లలో రెండింటిలో ర్యాకులు ఏర్పాటు చేసి వినియోగించని దుస్తులు, చెప్పులు,బూట్ల వంటివి అవసరమైన వారు వినియోగించుకునేందుకు ఒక కేంద్రం ఏర్పాటు చేయాలని ఆర్డీవో తో పాటు, మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ఎవరైనా వినియోగించని దుస్తులు అలాగే దాతల ద్వారా సమర్పించే దుస్తులను ఏర్పాటు చేయాలని, అవి అవసరం ఉన్నవారు తీసుకునే విధంగా వారి ఫోన్ నెంబర్, ఆధార్ ఆధారంగా వారికి ఇచ్చే విధంగా చూడాలని చెప్పారు. ఆర్డీవో వై. అశోక్ రెడ్డి ,మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, జిజిహెచ్ డిప్యూటీ ఆర్ ఎం ఓ డాక్టర్ నగేష్, తహసిల్దార్ పరశురాం, తదితరులు ఉన్నారు.

## మారింది పేరు మాత్రమే..
# పథకం కాదు

### బిజెపి మండల అధ్యక్షుడు మనోజ్



**మహదేవపూర్ డిసెంబర్ 29, (నినాదం):** జాతీయ ఉపాధి హామీ పథకానికి పేరు మాత్రమే మారిందని పథకాములో ఎలాంటి మార్పులు జరగలేదని ఉపాధి హామీ పథకం పై కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారాలు మానుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ బిజెపి మండల అధ్యక్షుడు రాంశెట్టి మనోజ్ ఒక ప్రకటనలో తెలిపారు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉపాధి హామీ పని దినాలను 100 నుండి 125 రోజులకు పెంచారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఉపాధి హామీ పథకం కింద పని చేసే కూలీలకు వేతనం 100 నుంచి 150 రూపాయలు మాత్రమే ఇచ్చేదని, దేశంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడ్డాక దాన్ని రెట్టింపు చేసి 300 రూపాయలకు పెంచిందని తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పై పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక కాంగ్రెస్ నాయకులు అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు.

# చైనా మంజా వినియోగిస్తే చర్యలు తప్పవు

### ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** సంక్రాంతి పండుగ నేపథ్యంలో నిబంధనలకు విరుద్ధంగా చైనా మంజా విక్రయించినా, వినియోగించినా కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, హెచ్చరించారు. జిల్లా పరిధిలో చైనా మంజాను పూర్తిగా నిషేధించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. చైనా మంజాతో ఎవరికైనా ప్రమాదం సంభవించినట్లయితే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రాబోయే సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకుని, చైనా మంజా విక్రయించే దుకాణాలపై సీసీఎస్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. నైలాన్, సింథటిక్ దారాలతో తయారుచేసే చైనా మంజా పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగించడంతో పాటు, సాధారణ ప్రజలు, వాహనదారులు పక్షులు ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు అధికంగా ఉన్నాయని పేర్కొన్నారు. చైనా మంజాతో గాలిపటాలు ఎగురవేసే సమయంలో గతంలో అనేక ప్రమాదాలు చోటు చేసుకున్నాయని, గాలిపటాలు ఎగురవేసే వ్యక్తులు సైతం గాయపడిన సంఘటనలు ఉన్నాయని తెలిపారు. ఈ కారణాల వల్లనే చైనా మంజాపై నిషేధం విధించబడిందని వివరించారు. చైనా మంజా విక్రయాలు, వినియోగంపై పర్యావరణ పరిరక్షణ చట్టం %-% 1986 ప్రకారం కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు. జిల్లా పరిధిలో ఎక్కడా చైనా మంజా విక్రయాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలు చైనా మంజాను ఉపయోగించకుండా, ఎవరికీ హాని కలగని సాధారణ దారాలతో గాలిపటాలు ఎగురవేయాలని విజ్ఞప్తి చేశారు. ఎవరైనా చైనా మంజా విక్రయిస్తున్నా లేదా వినియోగిస్తున్నట్లు గమనించినట్లయితే వెంటనే డయల్ 100 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ ప్రజలను కోరారు.

# తాగునీటి సమస్య పరిష్కారానికే నూతన బోరు



**కోదాడ/అనంతగిరి(నినాదం):** అనంతగిరి మండలం ఖానాపురం గ్రామంలోని బీసీ కాలనీలో త్రాగునీటి శాశ్వత పరిష్కారం కోసం సోమవారం గ్రామ సర్పంచ్ కంటూ లాజర్, ఉప సర్పంచ్ గింజుపల్లి జగ్గయ్య బోరు ఏర్పాటు చేశారు. మూడవ వార్డులో అనుకూలమైన స్థలం వద్ద బోరు వేస్తున్నట్లు ఈ బోర్ వల్ల మూడో వార్డు తో పాటు 2,4,5 వార్డులకు నీటి సమస్య పరిష్కారం లభిస్తుందన్నారు... రాబోయే వేసవికాలంలో ప్రజలకు ఎక్కడ ఇబ్బంది కలగకుండా ఎప్పటికప్పుడు బోర్ మరమ్మత్తులు చేస్తున్నామన్నారు.. పూర్తిస్థాయిలో గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని సమస్య ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకొని వస్తే తక్షణ పరిష్కారం చూపిస్తామన్నారు... ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్, సీనియర్ నాయకులు గింజుపల్లి రఘు,కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఉయ్యాల వీరయ్య గౌడ్, వార్డు మెంబర్లు శీలం శ్రావణి నాగేంద్రబాబు, గాదె మాధవి గోపి, గాదే కల్పన శివ, పెద్దలు గింజుపల్లి మురళి, కొలిచలం వెంకన్న, సోమపంగు తిరపయ్య,సోమపంగు సహదేవా, ఉపేందర్, బాబు, తదితరులు ఉన్నారు.

# పోలీస్ ఠాణాను తనిఖీచేసిన డీఎస్పీ



**నూతనకల్,డిసెంబర్ 29(నినాదం):** మండల కేంద్రంలో పోలీస్ ఠాణాను సోమవారం డీఎస్పీ ప్రసన్న కుమార్ తనిఖీ చేశారు. ఈ సందరరేగా పోలీస్ ఠాణా పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు సిబ్బందికి పలు సూచనలు చేశారు పోలీస్ ఠాణా పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పోలీస్ ఠాణాకు వచ్చే బాధితులకు న్యాయం చేసే విధంగా బాధ్యతగా ఉండాలన్నారు. అనంతరం పోలీస్ ఠాణా పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ ఠాణా పరిధిలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. రిసెప్షన్ కంప్యూటర్ సిబ్బంది పనితీరు రికార్డులను పరిశీలించారు. సైబర్ నేరాలపై నిత్యం పోలీస్ ఠాణా పరిధిలోని గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గ్రామాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టాలని సూచించారు. ప్రతిఒక్కరూ విధుల పట్ల నిష్పాక్షపాతంగా వ్యవహరిస్తూ ప్రజలకు సేవలందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నాగరాజు, జమీందార్ అరవింద్ పాల్గొన్నారు.

# బీటీ రోడ్డు పనులు ప్రారంభం



**నల్లబెల్లి, డిసెంబర్ 29(నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం లో మాన్సింగ్ తండా క్రాస్ రోడ్ నుంచి మూడుచెక్కలపల్లి వరకు చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులను మూడుచెక్కలపల్లి గ్రామ సర్పంచ్ సపావట్ కవిత దేవు నాయక్ సోమవారం ప్రారంభించారు. సీఆర్ఆర్ నిధుల ద్వారా చేపడుతున్న ఈ రోడ్డు పనుల అంచనా వ్యయం రూ. 1.60 లక్షలుగా ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి మౌలిక వసతులు ఎంతో అవసరమని, రోడ్డు నిర్మాణంతో ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నెహ్రూజి, వార్డు సభ్యులు శ్రీను నాయక్, ప్రేమ్ కుమార్, రవీందర్, లక్ష్మణ్, రమేష్ పాల్గొన్నారు. అలాగే నాయకులు సురేష్, శివారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, నరసింహ చారి, బొజ్య నాయక్, సతీష్ బక్ష, వెంకన్న, మంజిలాల్, శేఖర్, మైనుద్దీన్, యకాంతం కార్తీక్, బాల నాయక్, మైబు సింగ్, బాలరాజ్ తదితరులు హాజరయ్యారు. కాంట్రాక్టర్లు రామకృష్ణారెడ్డి, రాము నాయక్ పాల్గొన్నారు.

## సర్పంచ్, ఉప సర్పంచ్‌లను సన్మానించిన ప్రభుత్వ ఉపాధ్యాయులు



**నల్లబెల్లి, డిసెంబర్ 29 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం ఇటీవల గ్రామ నూతన సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి నాగేల్లి జ్యోతి ప్రకాష్, ఉపసర్పంచ్ గుమ్మడి వేణు, పంచాయతీ కార్యదర్శి ధర్మేందర్‌లకు ప్రభుత్వ ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు. నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఉడుత రాజేందర్ ఆధ్వర్యంలో భోజన విరామ సమయంలో మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు బడుగు, బలహీన వర్గాలకు చేరేలా కృషి చేసి, నల్లబెల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కర్ణకంటి రామ్మూర్తి, చందా రాజేందర్, శనిగరం శ్రీనివాస్, సతీష్, జన్ను శ్రీనివాసులు, బలరాం నాయక్, లక్కార్స్ ఈశ్వర్, మనోహర్ స్వామి, కుమారస్వామి పాల్గొన్నారు. గ్రామస్తులు బూస లక్ష్మణమూర్తి, సాల్మన్, నన్నసాహెబ్, చక్రపాణి తదితరులు హాజరయ్యారు.

## జమాల్పురి సజ్జన్ లాల్ సేవలు మరువలేనివి

### జమాల్ పూరి పండరీనాథ్



**సూర్యాపేట ప్రతినిధి, డిసెంబర్ 29 (నినాదం):** కీర్తిశేషులు స్వర్గీయ శ్రీ జమాల్ పూరి సజ్జన్ లాల్ అరె కటిక సంఘానికి చేసిన సేవలు మరువలేనివి ఆ సంఘం అధ్యక్షుడు జమాల్ పూరి పండరినాథ్ అన్నారు. సోమవారం పట్టణంలోని సూర్యాపేట ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి హాజరై నివాళులర్పించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ.. ఆరెకటిక సంఘం అభివృద్ధి కొరకు ఆయన చేసిన కృషి మరువలేనిదని ఆయన ఆశయ సాధన కోసం కార్యవర్గం పూర్తిస్థాయిలో కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుమారుడు జమాల్పురి బాలాజీ, జమల్పురి సంతు, సెక్రటరీ జమల్పురి రవీందర్, సభ్యులు శ్రీకాంత్ కృష్ణ కుమార్ విజయ్ కుమార్ ఆనంద్ రఘు సురేష్ శేఖర్ విటల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కోతుల నివారణకు చర్యలు



**ఖానాపురం, డిసెంబర్ 29 (నినాదం):** ఖానాపురం మేజర్ గ్రామపంచాయతీలో కోతుల నివారణ ప్రధాన లక్ష్యంగా సోమవారం గ్రామ సర్పంచ్ దాసరి రమేష్ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కోతులను గ్రామం నుండి తరలించడం కోసం గ్రామస్తులు మాజీ ప్రజాప్రతినిధులు ఇచ్చిన సూచనలను విధివిధానాలను అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సందరరేగా సర్పంచ్ దాసరి రమేష్ మాట్లాడుతూ గ్రామంలో మన గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యలను గుర్తించి తొలగించుకోవడం కోసం అందరం ఐక్యమత్యంగా ముందుకు సాగి గ్రామస్తుల విజయంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. గ్రామంలో ప్రధాన సమస్య అయినటువంటి కోతుల నుండి విముక్తి కోసం ప్రతి ఒక్కరూ తనకు నచ్చిన విరాళాన్ని ప్రకటించాలని కోరారు. అనంతరం గ్రామంలో కోతుల నుండి విముక్తి కోసం ఏర్పాటు చేసిన నూతన కమిటీ అధ్యక్షుడిగా డెంకల వెంకటేశ్వర్లు గ్రామస్తులతో కూడిన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉప్పు రాజువార్డు సభ్యులు వేములపల్లి వెంకట ప్రసాద్ రావు, అజహార్ చలిగంటి మల్లికార్జున్ గుండ్లపల్లి విజయ్, గుండ్లపల్లి మంజుల, తోటకూరి సంధ్య రాజు, భూక్య స్రవంతినవీన్, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మాజీ సర్పంచులు పరుచూరి సుబ్బారావు, తక్కలపల్లి రమేష్, మాజీ ఎంపీటీసీలు బోడ పూలు నాయక్, మర్రి రామస్వామి గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## లంబాడీ హక్కుల పోరాట సంఘం జిల్లా అధ్యక్షుడిగా భూక్యా రామ్మూర్తి నాయక్

### ప్రకటించిన రాష్ట్ర అధ్యక్షుడు గుగులోతు భీమా నాయక్



**డోర్నకల్/మరిపెడ, డిసెంబర్ 29 (నినాదం):** లంబాడీల హక్కుల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తున్న లంబాడీ హక్కుల పోరాట సంఘం రాష్ట్రవ్యాప్తంగా మరింత బలోపేతం అవుతోంది. ఇందులో భాగంగా, బెల్లయ్య నాయక్ వర్గానికి చెందిన లంబాడీ హక్కుల పోరాట సమితి మహబూబాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భుక్య రామ్మూర్తి నాయక్, ఆ సంఘం విధానాలు నచ్చక శనివారం లంబాడీ హక్కుల పోరాట సంఘంలో చేరారు. రాష్ట్ర అధ్యక్షులు గూగులోతు భీమా నాయక్,రామ్మూర్తి నాయక్‌కు సంఘం కండువా కప్పి సాదరంగా సంఘంలోకి ఆహ్వానించారు.

## అండర్ - 17, ఎస్.జి.ఎఫ్.ఐ

# కరాటే పోటీలకు ఎంపికైన మంథని విద్యార్థి



**మంథని టౌన్ డిసెంబర్ 29 (నినాదం):** గోదావరిఖని ఆర్.సి.ఒ.ఏ క్లబ్ లో పెద్దపల్లి జిల్లా ఎస్.జి.ఎఫ్.ఐ సెక్రటరీ లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఈనెల 27,28 తేదీలలో జరిగిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో మంథని జె.కె.ఏ షోటోఖాన్ కరాటే విద్యార్థి డి. దేవాన్ష్, అండర్- 17, -62 కెజీ విభాగంలో అత్యధిక ప్రతిభను కనబరచి గోల్డ్ మెడల్ గెలుపొంది, తెలంగాణ తరపున జనవరి నెలలో పూణే లో జరగపోయే ఎస్.జి.ఎఫ్.ఐ జాతీయ స్థాయి కరాటే పోటీలకు ఎంపికైనట్లు జె కె ఏ షోటో ఖాన్ కరాటే మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఇన్స్ట్రక్టర్ కోండ్ర నాగరాజ్ సోమవా రం ఒక ప్రకటనలో తెలిపారు. సెలక్ట్ అయినా క్రీడాకారుణి? జె. కె. ఏ సౌత్ జోన్ ఇంచార్జ్ రాపోలు సుదర్శన్, తెలంగాణ స్టేట్ ఉపాధ్యక్షుడు నూకల బానయ్య, తెలంగాణ పేటా ఉపాధ్యక్షులు కొమురోజు శ్రీనివాస్, పెద్దపల్లి జిల్లా కరాటే మాస్టర్స్అభినందించారు.

# జిఎం దంపతులకు ఆత్మీయ సన్మానం



**యైటింక్లయిన్ కాలనీ, డిసెంబర్ 29,(నినాదం):** ఈ 31న ఉద్యోగం విరమణ పొందనున్న అర్జీ-3 డివిజన్ జీఎం నరేంద్ర సుధాకర్, ఏరియా సేవా అధ్యక్షులు నరేంద్ర అలివేణిలను సోమవారం ఉద్యోగాలు, అధికారులు సన్మానించారు. డివిజన్ పరిధిలోని ఓసీపీ-1 సి.హెచ్.పి ఆవరణలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో సి హెచ్ పి డిజియం కాశీ విశ్వేశ్వర రావు, ఇతర అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, అన్ని విభాగాల ఉద్యోగులు, కాంట్రాక్టు ఉద్యోగులు పూల మాలలతో సత్కారించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జి.ఎం మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి ఎంత ముఖ్యమో దానిని రవాణా చేయడం అంతకంటే ముఖ్యమని, ఉద్యోగులందరూ మంచి క్రమ శిక్షణ, మంచి నైపుణ్యం కలిగిన వారని, అందరు కలిసి కట్టుగా పనిచేసి నిర్దేశించిన బొగ్గు రవాణా లక్ష్యాలను భద్రతతో సాధించుకోవాలని, సంస్థకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి కృషి చేయాలని అన్నారు. నాకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఏరియా ఇంజినీర్ వి.వి.సుధాకర్ రెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రవీణ్ వి ఫాంటింగ్, మేనేజర్ రావుల పాపయ్య,కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు గంధం శ్రీనివాస్, కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల పై తిరిగే కేజీవీల్స్ ట్రాక్టర్ల వాడకం నిషేదం

## కేజీ వీల్స్ వాహనం వినియోగిస్తే మొదటిసారి రూ.5 వేలు,2వ సారి 10 వేల జరిమానా

## కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి ప్రతినిధి,డిసెంబర్- 29 (నినాదం):** రోడ్ల పై తిరిగే ట్రాక్టర్లు కేజీ వీల్స్ వాడకం నిషేదించామని, ఎవరు కూడా కేజీ వీల్స్ తో ట్రాక్టర్లను రోడ్లపై నడపరాదని, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కేజీ వీల్స్ ట్రాక్టర్లతో రోడ్డు పై నడపడం వల్ల రోడ్లు శాశ్వతంగా పాడవుతున్నాయని, గుంతలు అధికంగా ఏర్పడటం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. రోడ్ల పై కేజీ వీల్స్ వాడకాన్ని పూర్తి స్థాయిలో నిషేధించామని కలెక్టర్ తెలిపారు. రోడ్ల పై కేజీ వీల్స్ ట్రాక్టర్ తో ప్రయాణిస్తూ దొరికితే మొదటిసారి జరిమానా రూ,5 వేలు రెండ వసారి రూ,10 వేల జరిమానా విధించడం జరుగుతుందని, మూడవసారి దొరికితే సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి వాహనం సీజ్ చేయడం జరుగుతుందని,దీని పై రెవెన్యూ, పంచాయతీ రాజ్,వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉంటూ రోడ్ల పైకి వచ్చిన కేజీ వీల్స్ ను వెంటనే జరిమానా విధిస్తూ,సంబంధిత చట్టం కింద కేసులు నమోదు చేయాలని, కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

**గ్రీవెన్స్ డే ద్వారా ప్రజా సమస్యలకు పారదర్శకంగా తక్షణ పరిష్కారం**

**జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల**



**నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్ 29(నినాదం):** సోమవారం జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నందు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి నిర్మల్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఆర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి వెంటనే పిర్యాదు దారుల ముందే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాద పూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందు పరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో అని ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజ లు నేరుగా వారి సమస్యలను మా దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు. గ్రీవెన్స్ డేలో వచ్చిన ప్రతి ఫిర్యాదు పైన సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేసి, ఫాలోఅప్ చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా పర్యవేక్షణ చేస్తామని హామీ ఇచ్చారు బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పారదర్శక విధానంలో చర్యలు తీసుకోవడమే మా ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు.

## 31రాత్రి పోలీసుల ఆంక్షలు పాటించాల్సిందే : ఎస్పై



**నిర్మల్ ప్రతినిధి,(ముధోల్)డిసెంబర్ 29(నినాదం):** డిసెంబర్ 31 రాత్రిన ప్రజలు పోలీసులఆంక్షలు పాటించాలని ముధోల్ ఎస్సై బిట్ల పెర్సిస్ అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బుధవారం రాత్రి నూతన సంవత్సర వేడుకల సందర్భంగా పోలీసులు సూచించిన నిబంధనలను పాటించాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించరాదని మద్యం సేవించి వాహనాలు నడప వద్దని సూచించారు. మద్యం తాగి వాహ నాలు నడిపితే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు చేసి వాహనాలను సీజ్ చేస్తామన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. పోలీసుల నిబంధనలు ఉల్లంఘించరాదని ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. స్నేహపూర్వక వాతావరణంలో సన్నిహితులతో కుటుంబ సభ్యులతో న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలన్నారు.

## కాలువ పూడికతీత

# పనులు వెంటనే చేపట్టాలని వినతి



**మంథని డిసెంబర్ 29 (నినాదం):** కాలువ పూడిక తీత లేకపోవడంతో నీరు అందక రైతుల ఇబ్బంది పడుతున్నారని వెంటనే కాలువ పూడికతీత తీయాలని నాయకులు జిల్లా అదనపు కలెక్టర్ వేణుకు సోమవారం వినతిపత్రం సమర్పించారు. కన్నాల మల్లేపల్లి నుండి మంథని పోచమ్మ వాడ వరకు వచ్చే కాలువ పూడికతీత పనులు రైతుల ఇబ్బంది దృష్టిలో పెట్టుకొని వెంటనే చేపట్టాలని, దాదాపు 1800 ఎకరాలకు సాగునీరు అందించే కాలువ పునరుద్దరణ కోసం కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పిల్లి సత్తయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సురేష్, నరేడ్ల చందు తదితరులు పాల్గొన్నారు.

## మారుపేర్ల సమస్య, విజిలెన్స్ బాధితులపై

# అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**యువతకు ఉపాధి, గౌడ కులస్తులకు జీవనోపాధి**

**రాజ్ ఠాకూర్ ప్రతిపాదనలు**

**అసెంబ్లీలో విశ్వబ్రాహ్మణులకు పెన్షన్, పారిశ్రామిక అవకాశాలు**



**గోదావరిఖని, డిసెంబర్ 29 ,(నినాదం):** రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సోమవారం అసెంబ్లీలో పలు ప్రాంతీయ సమస్యలను ప్రస్తావించారు. రామగుండంలో 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కోసం కేబినెట్ నిర?యం తీసుకోవడాన్ని అభినందిస్తూ, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క్ వెంటనే శంకుస్థాపన త్వరగా చేయాలని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. పారిశ్రామిక అభివృద్ధి కారణంగా గౌడ కులస్తులు ఉపాధి కోల్పోతున్నారని, సింగరేణి ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ సమీప ఖాళీ భూభాగాల్లో తాటి, ఈత చెట్లను ఏర్పాటు చేస్తే జీవనోపాధి లభించవచ్చని ఆయన తెలిపారు. సింగరేణిలో మారుపేర్ల సమస్యలు, విజిలెన్స్ బాధితుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని, కార్మికుల వారసుల ఆర్థిక ఇబ్బందులు నివారించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 50 ఏళ్లు నిండిన వారికి పెన్షన్ ఇవ్వాలన్నారు.

# రజక పాత్రికేయులకు ఘన సన్మానం



**గోదావరిఖని, డిసెంబర్ 29 ,(నినాదం):** గోదావరిఖని ప్రెస్ క్లబ్ సంయుక్త కార్యదర్శులుగా రజక జాతికి చెందిన మామిడి అశోక్,పైడాకుల బిక్షపతిలు ఇటీవల ఎన్నికైన నేపథ్యంలో రజక సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా సోమవారం తిలక్‌నగర్‌లోని విశ్వం ఫంక్షన్ హాల్ లో గోదావరిఖని రజక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రజక జాతికి చెందిన జర్నలిస్టులకు ఆత్మీయ సన్మాన కార్యక్రమంను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ నేతలు మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ సమాజాభివృద్ధికి ముఖ్యపాత్ర పోషిస్తున్నారని అభిప్రాయపడ్డారు. రజక జాతికి చెందిన పాత్రికేయులు పదవులు దక్కించుకోవడం గర్వకారణమని పేర్కొన్నారు. తదనంతరం నూతనంగా ఎన్నికైన పైడాకుల బిక్షపతి, మామిడి అశోక్‌లకు శాలువాలు కప్పి సన్మానం చేశారు. విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన ప్రెస్‌క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ, సమాజం, ప్రజల కోసం మరింత నిబద్ధతో పనిచేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సంక్షేమ సంఘం అధ్యక్షులు బండి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి రాగుల రవిందర్, వడ్లూరి దేవయ్య, ములుకుంట్ల రాజేశం, దామనపల్లి రాజేశం, పైడి రాజయ్య ,ముక్కెర శ్రీనివాస్, తిరుపతి ,ఎలబోతారం సదానందం, బిజ్జిగిరి వెంకటరాజం, మామిడి మహేందర్, తోటపల్లి శ్రీనివాస్,పసునూటి రాజేందర్,నగునూరి రాజేశం, పైతరి సురేష్, కొల్లూరి గోపాల్, నడిగొట్టు పోశం,సూరి శంకర్, కంచర్ల సారయ్య, పోలంపల్లి సారయ్య,గుండ్రాతి నారాయణ, కాసర్ల సురేష్,పైండ్ల భిక్షపతి తదితరులు పాల్గొన్నారు

# పెండింగ్ బిల్లులు అడిగితే అక్రమ అరెస్టులా

## ప్రజా ప్రభుత్వానికి ప్రజలే బుద్ది చెప్తరు

## మాజీ సర్పంచ్ జేపీసీ జిల్లా అధ్యక్షులు కనవేన శ్రీనివాస్



**మంథని డిసెంబర్ 29( నినాదం):** గతంలో తాము చేసిన పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరితే అక్రమ అరెస్ట్‌లకు పాల్పడటం విడ్డూరంగా ఉందని మాజీ సర్పంచ్ జేపీసీ జిల్లా అధ్యక్షులు కనవేన శ్రీనివాస్ విమర్శించారు. పెండింగ్ బిల్లుల కోసం చేపట్టిన ఛలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమ నేపథ్యంలో మంథని పోలీసులు పలువురు సర్పంచ్‌లను ముందస్తు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలను పట్టించుకోకుండా ఎలాంటి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. సామాన్య ప్రజలను అక్రమ కట్టడాల పేరుతో ఇండ్లు కూల్చివేస్తూ కాలం వెల్లదీస్తోందని ఆయన దుయ్యబట్టారు. తమకు రావాల్సిన బిల్లుల కోసం ఎన్నిసార్లు ప్రభుత్వానికి మొరపెట్టుకున్నా పట్టించుకోలేదని, చివరకు ఛలో అసెంబ్లీ ముట్టడికి శ్రీకారం చుడితే అక్రమంగా అరెస్ట్‌లకు పాల్పడతోందని ఆయన అన్నారు. అభివృద్ధి, సంక్షేమంపై నిర్లక్ష్యం చేస్తున్న ప్రజాప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్పే రోజులు వస్తాయని ఆయన అన్నారు. పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో గాజులపల్లి సర్పంచ్ కరెంగుల సుధాకర్. మల్లేపల్లి మాజీ సర్పంచ్ ఎరుకల తిరుపతమ్మ రవి ఉన్నారు.

# కస్తూర్బా కళాశాలకు మహర్దశ

## 35లక్షలతో అభివృద్ధి పనులు

## సర్పంచ్ సుదాటి రవీందర్ రావు



**మంథని డిసెంబర్ 29( నినాదం):** ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యత ప్రమాణాలతో పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందిస్తున్న మండలంలోని కస్తూర్బా కళాశాలకు మహర్దశ రానుందని ముత్తారం సర్పంచ్ సుదాటి రవీందర్ రావు తెలిపారు. సోమవారం ముత్తారం మండల కేంద్రంలోని కస్తూర్బా కళాశాలను అంగన్వాడి సెంటర్ లను ఆకస్మిక తనిఖీ చేశారు. కళాశాలలోని రికార్డులను మౌలిక వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కస్తూర్బా కళాశాల అభివృద్ధి పనులకు డిఎంఎఫ్టి ద్వారా 35 లక్షల నిధులు మంజూరు అయ్యాయని అన్నారు. కళాశాలలోని మౌలిక సదుపాయాలు ప్రహరీ గోడ ఇతర అభివృద్ధి పనుల కొరకు నిధులను వెచ్చించడం జరుగుతుందని అన్నారు. కళాశాలలో అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు తెలిపామని అన్నారు. మోను ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని సూచించారు. అంగన్వాడి సెంటర్ల నిర్వాహకులు ప్రభుత్వం నిబంధనలు పాటించాలని గర్భిణీలు బాలింతలకు పోషకాహార పంపిణీలు లోపం జరగకుండా చూడాలని అన్నారు. గ్రామాలను రెండు అంగన్వాడి సెంటర్లకు రెండు లక్షల చొప్పున నాలుగు లక్షల మంజూరయ్యాయని త్వరలోనే అధికారులు అంగన్వాడి అభివృద్ధి పనులు చేస్తారని అన్నారు. అంగన్వాడి సెంటర్లో ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు .అనంతరం నూతనంగా సర్పంచ్ గా ఎన్నికై తొలిసారి కస్తూర్బా కళాశాలకు వచ్చిన సుధాటి రవీందర్ రావును కస్తూర్బా కళాశాల ప్రత్యేక అధికారిని స్వప్న ఉపాధ్యాయులు శాలువాతో ఘనంగా సన్మానించారు. వేరువేరుగా జరిగిన ఈ కార్యక్రమంలో కస్తూర్బా కళాశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు అంగన్వాడి సెంటర్ నిర్వాహకులు పాల్గొన్నారు.



# రజక సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నిక

**అధ్యక్షులుగా బండి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి రాగుల రవిందర్, కోశాధికారి వడ్లూరి దేవయ్య**



**గోదావరిఖని, డిసెంబర్ 29, (నినాదం):** రామగుండం కార్పొరేషన్ గోదావరిఖని రజక సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని సోమ వారం తిలక్ నగర్‌లోని విశ్వం ఫంక్షన్ హాల్‌లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గోదావరిఖని రజక సంక్షేమ సంఘంఅధ్యక్షులు బండి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి రాగుల రవీందర్, కార్యనిర్వహణ అధ్యక్షులు , కోశాధికారి వడ్లూరి దేవయ్య, సలహాదారు లుగా ములుకుంట్ల రాజేశం, దామనపల్లి రాజే శం, ఉపాధ్యక్షులు పైడి రాజయ్య ,ముక్కెర శ్రీనివాస్, తిరుపతి,సహాయ కార్యదర్శి ఎలబోతారం సదా నందం,ప్రధాన ప్రచార కార్యదర్శి బిజ్జిగిరి వెంకటరాజం, ప్రచార కార్యదర్శి మామిడి మహేందర్, కార్యవర్గ సభ్యులు తోటపల్లి శ్రీని వాస్, పసునూటి రాజేందర్, నగునూరి రాజేశం, పైతరి సురేష్, బస్తీ పెద్దమనుషులు కొల్లూరి గోపాల్, నడిగొట్టు పోశం,సూరి శంకర్, కంచర్ల సారయ్య, పోలంపల్లి సారయ్య, గుండ్రాతి నారా యణ, కాసర్ల సురేష్,పైండ్ల భిక్షపతి తదిత రులను ఎన్నుకున్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ రజక సంక్షేమం కోసం నిరంతరం పోరాటం చేస్తామని రజకుల హక్కుల కోసం కృషి చేస్తామని అన్నారు.

## జనవరి 10 లోపు స్వయం ఉపాధి కోసం

# ట్రాన్స్ జెండర్లు దరఖాస్తు చేసుకోవాలి

## -కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి,డిసెంబర్-29 (నినాదం) :** జనవరి 10 లోపు స్వయం ఉపాధి కొరకు ట్రాన్స్ జెండర్లు దరఖాస్తు చేసుకోవాలి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపెల్లి జిల్లాలో నివసిస్తున్న ట్రాన్స్ జెండర్ లకు స్వయం ఉపాధి, పునరావాసం కొరకు రాష్ట్ర ప్రభుత్వం చే వికలాంగులు వయోవృద్దులు ట్రాన్స్ జెండర్ సంక్షేమ శాఖ ద్వారా మన జిల్లాకు 2 యూనిట్ల ద్వారా లక్ష యాభై వేల రూపాయలు మంజూరు కావడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. గుర్తింపు కార్డు ఉన్న 18 నుంచి 55 సంవత్సరాల వయసు గల ట్రాన్స్ జెండర్ లు స్వయం ఉపాధి యూనిట్ల కొరకు జనవరి 10 లోపు ఐడిఓసి రూమ్ నెంబర్ 114 లో గల జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో దరఖాస్తుల సమర్పించాలని, ఇతర వివరాలకు 994949461, 9440852495 నెంబర్ నందు సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# వన్‌టౌన్ పోలీసుల నాకాబంది

## నూతన సంవత్సరం వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలి

## ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు : డీసీపీ రామ్‌రెడ్డి



**గోదావరిఖని, డిసెంబర్ 29(నినాదం):** నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఇతరులకు ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా శాంతియుతంగా జరుపుకోవాలని పెద్దపల్లి డీసీపీ బి. రామ్‌రెడ్డి సూచించారు. మద్యం సేవించి రోడ్లపై అల్లర్లు చేయడం, సెలబ్రేషన్స్ పేరుతో ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ప్రవర్తిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోమవారం గోదావరిఖని వన్ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో పోలీసులు విస్తృత స్థాయిలో నాకాబందీ నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే ప్రధాన చౌరస్తా, విటల్‌నగర్, తిలక్‌నగర్, రమేష్‌నగర్, జవహర్‌నగర్, 5ఇంక్లైన్ చౌరస్తా ప్రాంతాలలో వాహనాలను ఆపి క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. ద్విచక్రవాహనాలు, కార్లు, భారీ వాహనాలను పరిశీలిస్తూ అనుమానిత వ్యక్తుల వివరాలు నమోదు చేశారు. సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. నూతన సంవత్సరం సమీపిస్తున్న నేపథ్యంలో నేర నియంత్రణ, మత్తు పదార్థాల రవాణా అరికట్టడం వంటి ముందస్తు చర్యల్లో భాగంగా ఈ సోదాలు చేపట్టినట్లు డీసీపీ రామ్‌రెడ్డి తెలిపారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సహకరించాలని సూచించారు. ఈ తనిఖీల్లో గోదావరిఖని ఏసిపి మడత రమేష్, సీఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్ఐ రమేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయస్థాయి పోటీలకు 13 మంది క్రీడాకారులు ఎంపిక





**ఖనిలో ఘనంగా ముగిసిన అండర్-17 కరాటే రాష్ట్ర పోటీలు**

**ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు దక్కిన 13 బంగారు పతకాలు**

**గోదావరిఖని, డిసెంబర్ 29, (నినాదం):** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్ జి ఎఫ్) పేరిట తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది నిర్వహిస్తున్న కరాటే సెలక్షన్స్, పోటీలకు గోదావరిఖని వేదిక అయింది. రెండు రోజులపాటు నగరంలోని సింగరేణి ఆర్ సి ఓ ఏ క్లబ్లో నిర్వహించిన అండర్ 17 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి టోర్నీ,సెలక్షన్స్ ఆదివారం రాత్రి ముగిసాయి. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉమ్మడి పది జిల్లాల నుండి వందలాదిమంది కరాటే క్రీడాకారులు పాల్గొన్న పోటీలు అట్ట హాసంగా నిర్వహించారు. పెద్దపెల్లి జిల్లా ఎస్జీఎఫ్ కార్యనిర్వాహక కార్యదర్శి కనుకుంట్ల లక్ష్మణ్ నేతృత్వంలో పోటీలు పూర్తి పారదర్శకంగా చేపట్టారు. అబ్జర్వర్‌గా డాక్టర్ దాసరి మల్లేష్ వ్యవహరించారు. పోటీల్లో రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన బాల బాలికలు పాల్గొన్నారు. ముందుగా జిల్లా ఇన్చార్జి విద్యాధికారి హనుమంతు పోటీలను ప్రారంభిం చారు. ఆదివారం రాత్రి సింగరేణి క్లబ్లో జరిగిన టోర్నీ ముగింపు సందర్భంగా విజేతలకు ఎస్జీఎఫ్ సెక్రటరీ లక్ష్మణ్ చేతుల మీదుగా క్రీడాకారులకు పథకాలను అందజేశారు. జాతీయ స్థాయిలో గతం కంటే మరిన్ని ఎక్కువ పథకాలు రాష్ట్రానికి సాధించి పెట్టేలా క్రీడాకారులు రాణించాలన్నారు. బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో రాష్ట్రపేట అసోసియేషన్ ఉపాధ్యక్షులు కొమురోజు శ్రీనివాస్, శోభారాణి, ఫిజికల్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యదర్శి తగరపు శంకర్, గోదావరి ఖని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మాధవ రావు, ప్రధాన కార్యదర్శి గడ్డం శ్యామ్ కుమార్, కోశాధికారి రాజ్ కుమార్, ఉపాధ్యక్షుడు కేఎస్ వాసు, జిల్లా కరాటే అసోసియేషన్ ప్రతినిధులు కరాటే శ్రీనివాస్, వద్దేపల్లి సురేష్, పసునూటి శంకర్ నాగరాజు, పసునూటి చందు, శ్రావణ్ కుమార్, సుంకే రాజు ,బండి పరమేష్, పవన్, బోయపోతు రాము అన్వేష్, పీటీలు జావిద్, విజయ్ ,ఖాజాభీ రమేష్, కనకేష్, పెద్దపల్లి వెంకటేష్ పాల్గొన్నారు. కాగా కరీంనగర్ అదిలాబాద్ నిజామాబాద్ మెదక్ రంగారెడ్డి హైదరాబాదు మహబుబ్ నగర్ నల్గొండ వరంగల్ ఖమ్మం ఉమ్మడి జిల్లాల నుండి 240 మంది విద్యార్థులు ఈ సెలెక్షన్ పోటీల్లో తలపడగా 24 మంది జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

**జాతీయస్థాయి పోటీలకు ఉమ్మడి జిల్లా నుండి 13 మంది ఎన్నిక**

రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీల్లో కరీంనగర్ ఉమ్మడి జిల్లాకు చెందిన 13 మంది కరాటే క్రీడాకారులు బంగారు పతకాలను సాధించారు. అదేవిధంగా జనవరిలో పూణేలో నిర్వహించే జాతీయస్థాయి ఎస్ జి ఎఫ్ ఐ పోటీలో ఉమ్మడి జిల్లాకు చెందిన 13 మంది కరాటే క్రీడాకారులు పోటీలో పాల్గొనేందుకు ఎంపికయ్యారు. కరీంనగర్ నగర్ ఉమ్మడి జిల్లా నుండి సృష్టి టుమానే, శ్రీవార్ష, శ్రీవల్లి పి.శ్రీజ, బి.సహస్ర ,పి.సహస్ర, శ్రీరాజ్ విఘ్నేష్, టి జయసాయిచరణ్ అకాష్ డి.శివ హర్షవర్ధన్ డి.దేవాన్ష్ బంగారు పతకాలు సాధించారు.

# జిల్లాలో యూరియా కొరత లేదు

## రైతులు ఎవరు ఆందోళన చెందవద్దు: జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి




**నల్లగొండ ప్రతినిధి డిసెంబర్ 29 (నినాదం):** నల్గొండ జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరత లేదని ,అందువల్ల రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. సోమవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, వ్యవసాయ అధికారులతో రబీ సీజన్లో యూరియా పంపిణీ పై వీడియో కానారేన్స్ నిర్వహించారు . వీడియో కానారేన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లాలో యూరియా పరిస్థితిపై అధికారులతో సమీక్షించారు. ఈ రబీ సీజన్లో నల్గొండ జిల్లాకు 74,955 మెట్రిక్ టన్నుల యూరియా అవసరాం కాగా, ఇప్పటివరకు రైతులు 35378 మెట్రిక్ టన్నుల యూరియాను కొనుగోలు చేశారని తెలిపారు. మండలాలలో ప్రస్తుతం 2730.9 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, అంతేకాక 10,527 మెట్రిక్ టన్నుల బఫర్ స్టాకు కూడా అందుబాటులో ఉందని ,మొత్తం 13936 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని,ఇంకా అవసరమైన యూరియా ను ఇండెంట్ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు జిల్లాకు పంపిస్తున్నదని కలెక్టర్ వెల్లడించారు.యూరియా సరఫరాను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతున్నదని, ఎవరైనా ప్రైవేటు డీలర్లు , ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ఆగ్రో రైతు సేవా కేంద్రాలు, నిర్దేశించిన పరిమాణం కన్నా ఎక్కువ యూరియాను అమ్మినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా 5 సంవత్సరాల పాటు వారి లైసెన్సులను రద్దు చేయడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. యూరియాకు సంబంధించి సమస్యలను పరిష్కరించేందుకు జిల్లాస్థాయిలో ఏర్పాటుచేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1800425142 కు లేదా రాష్ట్రస్థాయిలోని హెల్ప్ లైన్ నెంబర్ 1800 5995779 ను సంప్రదించవచ్చని చెప్పారు. యూరియా పంపిణీ కేంద్రాల వద్ద షామియానా తో పాటు, తాగునీటిని ఏర్పాటు చేయాలని,ప్రతి అమ్మకం కేంద్రంలో కనీసం 3 కు తక్కువ కాకుండా కౌంటర్లు ఏర్పాటు చేయాలని, యూరియా అమ్మకాలను ఉదయం 6 గంటల నుండి ప్రారంభించాలని ఆమె ఆదేశించారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్ జిల్లా మార్కెటింగ్ అధికారి ఛాయా దేవి,జిల్లా సహకార అధికారి పత్యా నాయక్, జిల్లా ఉద్యాన శాఖ డిడి కే .సుభాషిని తదితరులు హాజరయ్యారు.

# టిబి రహిత జిల్లా లక్ష్యంగా పనిచేయాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**

టిబి రహిత జిల్లా లక్ష్యంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో వైద్య శాఖ ఆధ్వర్యంలో అల్ట్రా పోర్టబుల్ ఎక్స్రే మెషీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమానిత టిబి కేసుల స్క్రీనింగ్ చేసేందుకు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సెంట్రల్ టిబి డివిజన్ నుంచి జిల్లాకు అల్ట్రా పోర్టబుల్ ఎక్స్రే మెషీన్ మంజూరు చేశారని తెలిపారు. ఈ ఎక్స్రే మెషీన్ ప్రధాన ఉద్దేశం జిల్లాలో గ్రామ స్థాయిలోనే అనుమానిత టిబి గ్రస్తులకు ఎక్స్రే పరీక్షలు నిర్వహించడం ద్వారా టిబి వ్యాధిని తొందరగా గుర్తించి చికిత్స అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ముఖ్యంగా 60 సంవత్సరాలు దాటిన వ్యక్తులు, షుగర్ వ్యాధి గ్రస్తులు, మద్యం పొగతాగే వారు, గత ఐదు సంవత్సరాల్లో టిబి బారిన పడి నయమైన వారు, ప్రస్తుతం టిబి చికిత్స పొందుతున్న రోగుల కుటుంబ సభ్యులు, ఎత్తుకు సరిపడ బరువు లేని వారు ఇతర దీరకాలిక వ్యాధులతో




బాధపడేవారిని లక్ష్యంగా పెట్టుకుని స్క్రీనింగ్ చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా రెండు వారాలకు మించి దగ్గు, తెమడలో రక్తం పడటం, అలసట,నీరసం, రాత్రిపూట చెమటలు, బరువు తగ్గడం, శారీరక ఆరోగ్యంలో ఆకస్మిక మార్పులు, శరీర భాగాల్లో గుల్లలు లేదా వాపు, ఛాతిలో నొప్పి, జ్వరం వంటి లక్షణాలు ఉన్నవారు టిబి అనుమానితులుగా భావించి ఇక నుంచి గ్రామ స్థాయిలోనే ఎక్స్రే పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. మధుసూదన్, క్షయ వ్యాధి ప్రోగ్రామ్ అధికారి డా. ఉమాదేవి, డా. దేవేందర్, డా. రాజేష్, డీపీవో చిరంజీవి, టిబి సూపర్వైజర్ శ్రీకాంత్, ఇన్చార్జ్ డీపీసీ గణేష్, రేడియోగ్రాఫర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# నేరస్తులకు శిక్షలు పడాలి

## కాటారం డిఎస్పి సూర్యనారాయణ

**మహాదేవపూర్ డిసెంబర్ 29, (నినాదం):** నేరస్తులకు శిక్షలు పడేలా ఇన్వెస్టిగేషన్ చేయాలని జయశంకర్ భూపాల పల్లి జిల్లా కాటారం డిఎస్పి సూర్యనారాయణ అన్నారు. సోమవారం వార్షిక తనిఖీల్లో భాగంగా మహాదేవపూర్ పోలీస్ స్టేషన్లో తనిఖీ నిర్వహించారు. ఆఫీసులో ఉన్న టువంటి పలు రికార్డులను, కేసు ఫైల్స్ ను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందరరేగా ఆయన నేర నియంత్రణలో విచారణ ప్రక్రియకు సంబంధించి పోలీసులకు పలు సూచనలు సలహాలు ఇచ్చి నేరస్తులకు శిక్షలు పడేవిధంగా ఇన్వెస్టిగేషన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహదేవపూర్ ఎస్సైలు పవన్ కుమార్, సాయి శశాంక్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చైనా మాంజా విక్రయించినా,

# వినియోగించినా జైలు తప్పదు

## మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా.శబరీష్



**మహబూబాబాద్ డిసెంబర్ 29(నినాదం):** జిల్లా పరిధిలో నిషేధిత చైనా మాంజా విక్రయం, వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ డా. శబరీష్ స్పష్టం చేశారు. సంక్రాంతి పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో గాలిపటాల ఎగరవేతకు యువత సిద్ధమవుతున్న తరుణంలో, ప్రమాదకరమైన చైనా మాంజా వినియోగం పెరిగే అవకాశాలు ఉన్నాయని, అందుకే ముందస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.చైనా మాంజా (సింథటిక్ దారం, గాజు పొడి కలిపిన దారం) వినియోగం వల్ల పక్షుల మెడలు, రెక్కలు కోసుకుపోవడం, ద్విచక్ర వాహనదారులు తీవ్రంగా గాయపడటం, ప్రాణనష్టం సంభవించే ప్రమాదం ఉందని ఎస్పీ వివరించారు. ప్రజల ప్రాణాలకు తీవ్ర ముప్పుగా మారిన ఈ నిషేధిత మాంజాను ఎవరైనా విక్రయించినా లేదా వినియోగించినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. చైనా మాంజా విక్రయం లేదా వినియోగంలో పాల్గొన్న వారికి ఏడేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉందని, ఇది పూర్తిగా చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. నిషేధిత మాంజా నిల్వలు, విక్రయాలపై జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు చైనా మాంజాను పూర్తిగా నివారించి, ప్రభుత్వ అనుమతితో ఉన్న కాటన్ దారాలతో మాత్రమే గాలిపటాలు ఎగరవేయాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఎవరైనా చైనా మాంజా విక్రయిస్తున్నట్లు లేదా వినియోగిస్తున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై శ్రద్ధ పెట్టాలి


## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారం మోస్ట్ అర్జెంట్ వర్క్ ఆఫ్ ది పీపుల్ అని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో అన్ని శాఖల అధికారులతో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల దరఖాస్తులను స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు ఎంతో ఆశతో తమ సమస్యలను దరఖాస్తుల రూపంలో అందజేస్తారని, వాటిని అత్యంత ప్రాధాన్యతతో తీసుకొని సత్వర పరిష్కారం చూపడం అధికారుల బాధ్యతని స్పష్టం చేశారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖలు నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చాలా దూర ప్రాంతాల నుంచి ప్రజలు వచ్చి తమ సమస్యలు వినిపిస్తున్నారని, వారి నమ్మకానికి తగ్గట్లుగా అధికారులు పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజావాణి అనేది కేవలం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం కాకుండా, ప్రజల సమస్యలకు పరిష్కారం చూపే ముఖ్యమైన వేదికగా భావించాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా స్వీకరించిన 48 దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని, ప్రతి సోమవారం సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారంలో జాప్యం ఉండకూడదని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్పష్టం చేశారు. ప్రజావాణికి మొత్తం 56 దరఖాస్తులు దరఖాస్తులు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజాసాబ్ నుంచి మరో ట్రైలర్ విడుదల



ది రాజాసాబ్' విడుదలకు సమయం దగ్గరపడుతోంది. ఈ క్రమంలో చిత్ర బృందం ప్రచారాన్ని వేగవంతం చేస్తోంది. ఇప్పటికే పాటలు, ఓ ట్రైలర్‌ను రిలీజ్ చేసిన టీమ్ తాజాగా మరో ట్రైలర్‌ను విడుదల చేసింది. ప్రభాస్ హీరోగా మారుతి రూపొందించిన ఈ మూవీజనవరి 9న బాక్సాఫీసు ముందుకు రానున్న సంగతి తెలిసిందే. రొమాంటిక్ కామెడీ హారర్ నేపథ్యంతో తెరకెక్కిన ఈ సినిమాలో నిధి అగర్వాల్, మాళవికా మోహనన్, రిద్ధి కుమార్ హీరోయిన్లు.'పదిహేనేళ్ల తర్వాత మళ్లీ పూర్తిస్థాయి వినోదంతో 'ది రాజాసాబ్' చేశాం. ఈ సినిమా విషయంలో చాలా ఆత్రుతగా ఉన్నా. అది కూడా సంక్రాంతికి వస్తోంది. సంక్రాంతి సినిమాలన్నీ బ్లాక్‌బస్టర్ అవ్వాలి. మాది కూడా అయిపోతే మరింత సంతోషం అన్నారు ప్రభాస్. ఆయన కథానాయకుడిగా నటించిన 'ది రాజాసాబ్' విడుదలకు ముందస్తు వేడుక హైదరాబాద్‌లో జరిగింది. మారుతి దర్శకత్వంలో రూపొందిన చిత్రమిది. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధికుమార్ కథానాయికలు. సంజయ్‌దత్, జరీనా వహాబ్ ముఖ్యపాత్రలు పోషించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టి.జి.విశ్వప్రసాద్ నిర్మించిన ఈ చిత్రం జనవరి 9న ప్రేక్షకుల ముందుకొస్తోంది.ఈ సందర్భంగా ప్రభాస్ మాట్లాడుతూ 'ఈ సినిమాలో సంజయ్‌దత్ కనిపించిన విధానం అద్భుతం. ఇది నానమ్మ మనవడి కథ. నానమ్మని చూస్తూ నా సన్నివేశాల్ని మరిచిపోయేవాణ్ని. అంతగా ఆ పాత్రలో ఒదిగిపోయారు జరీనా. ఇందులో నాతోపాటు మా నానమ్మకూడా ఓ హీరో. ముగ్గురు అందమైన హీరోయిన్లు ఇందులో ఉన్నారు.



## బడ్జెట్ పెరగడంతోనే

# టిక్కెట్ల రేట్లు పెరుగుదల

## నిర్మాత నాగవంశీ వెల్లడి

NINADAM CINEMA



సినిమా బడ్జెట్ ఆధారంగానే టికెట్ ధరలు పెంచుతున్నామని ఎవరినీ దోచేయడానికి కాదని నిర్మాత నాగవంశీ చెప్పారు. తాము బతికేదే ఇండస్ట్రీ మీద అని అలాంటప్పుడు టికెట్ ధరలు పెంచి ప్రేక్షకులు థియేటర్‌లకు రాకుండా ఎందుకు చేస్తామని అన్నారు. ప్రస్తుతం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారిన టికెట్ ధరల గురించి ఆయన ఒక ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఇటీవల కొన్ని సినిమాలకు టికెట్ ధర రూ.99 నిర్ణయించారు. ఆ చిత్రాలు చిన్నవి కాబట్టి వాటికి ఆ ధర పెట్టినా కూడా బ్జడెట్‌కు సరిపడా ఓపెనింగ్స్ వచ్చేస్తాయి. అలాగే రూ.100కోట్లు, రూ.500కోట్లు ఖర్చుపెట్టి తీస్తున్నప్పుడు దాని ప్రకారం టికెట్ రేట్లు పెంచుతాం. అంత భారీ చిత్రాలకు కూడా రూ.99 ఉంటే సంవత్సరం ఆడితేగానీ రికవరీ అవ్వదు. ఇది సింపుల్ టాపిక్ దాన్ని చాలా పెద్దది చేసి మాట్లాడుతున్నారు. జనాలను దోచేయాలని నిర్మాతలెవరూ అనుకోరు. బ్జడెట్ ఎక్కువ ఉన్నవాటికి మాత్రమే ధరలు పెంచుతున్నామని అందరూ అర్థం చేసుకోవాలని అన్నారు. సినిమా ప్రచారాల గురించి నాగవంశీ మాట్లాడుతూ.. 'సానుభూతి చూపిస్తే హిట్ అవుతుందనే అబద్ధం. అలాంటి జిమిక్కుల వల్ల ఒకటి, రెండు సినిమాలు హిట్ అవుతాయేమో కానీ ప్రతి దానికి అవి పనిచేయవు. ప్రచారంలో మాట్లాడిన మాటలు చూసి వచ్చేలా జనాలు లేరు. కథ బాగుంటే ప్రేక్షకులు ఎలాగైనా చూస్తారు. 'లిటిల్ హార్ట్స్' చిన్న చిత్రమే అయినా పెద్ద విజయం సాధించింది కదా.. ఒక మూవీని తొక్కేస్తున్నారు అనేది కూడా వాస్తవం కాదు. హిట్ చేయాలా లేదా అనేది పూర్తిగా ప్రేక్షకుల చేతుల్లోనే ఉంటుంది' అని నాగవంశీ చెప్పారు.

# మార్చి 6న అల్లు శిరీష్ వివాహం



నటుడు అల్లు శిరీష్ త్వరలో వివాహ బంధంలోకి అడుగుపెట్టనున్న విషయం తెలిసిందే. తన ప్రియురాలు నయనికతో అక్టోబర్‌లో నిశ్చితార్థం ఘనంగా జరిగింది. తాజాగా శిరీష్ తన పెళ్లి తేదీని వెల్లడించారు. వచ్చే ఏడాది మార్చి 6న వివాహం జరగనున్నట్లు తెలిపారు. ఇన్‌స్టాలో ట్రెండ్ అవుతోన్న ఓ పాటతో అల్లు అయాన్, అర్హలతో రీల్ చేస్తూ అధికారికంగా చెప్పారు. 'బాబాయ్ సంగీత్ ఎప్పుడు ఉంటుంది' అని వాళ్లు అడగ్గా.. 'మనం దక్షిణాది వాళ్లం.. అలాంటివి చేసుకోం' అని శిరీష్ అన్నారు. అయితే, పెళ్లి ఎక్కడ జరుగుతుంది అనే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. ఇక అల్లు అర్జున్ – స్నేహారెడ్డి వివాహం కూడా 2011లో మార్చి 6నే జరగడం విశేషం.శిరీష్–నయనికల ప్రేమ ప్రయాణం వరుణ్–లావణ్యల పెళ్లి సమయంలో ప్రారంభమైంది. వీరి పెళ్లికి నటుడు నితిన్ సతీమణి షాలినితో కలిసి హాజరయ్యారు. షాలినితో ఆమె స్నేహితురాలు నయనిక కూడా వచ్చారు. తొలిసారి ఆమెను అప్పుడే చూసినట్లు శిరీష్ తెలిపారు. ఆ పరిచయం స్నేహంగా మారి ఇద్దరి మధ్య ప్రేమ చిగురించినట్లు ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. 'మా పరిచయం ఎలా మొదలైందంటూ ఏదోఒక రోజు మా పిల్లలు అడిగితే ఇదే చెబుతా. నన్ను తమ సర్కిల్‌లో చేర్చుకున్న నయనిక స్నేహితులందరికీ థాంక్స్' అని చెప్పారు.



# తమన్నా స్థానంలో క్రిస్టల్ డిసౌజా..

ఈ ఏడాది భారీ విజయాలను సొంతం చేసుకున్న చిత్రాల్లో ముందు వరుసలో ఉంది 'ధురంధర్'. రణ్‌వీర్ సింగ్ హీరోగా వచ్చిన ఈ సినిమాలో క్రిస్టల్ డిసౌజా తన డ్యాన్స్‌తో మెప్పించిన 'శరరత్..' పాట ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ పాట కోసం మొదట తమన్నాను ఎంపిక చేశారని అయితే దర్శకుడి సూచన మేరకు ఆమె స్థానంలో క్రిస్టల్ డిసౌజాను తీసుకున్నట్లు కొరియోగ్రాఫర్ విజయ్ గంగూలీ ఇటీవల తెలిపారు. తాజాగా ఈ విషయంపై క్రిస్టల్ స్పందించారు. ఒకవేళ ఈ పాట తమన్నా చేసిఉంటే మరింత అందంగా ఉండేదన్నారు."శరరత్..' పాట ఎంపికలో తెర వెనక జరిగిన విషయాలు నాకు తెలీదు. ఈ పాటలో ఆయేషాఖాన్‌తో కలిసి డ్యాన్స్ చేసే అవకాశం నాకు లభించినందుకు ఆనందంగా ఉంది. మనకు రాసి ఉన్నదే మన సొంతమవుతుందని నేను నమ్ముతాను. ఈ పాట నాకు రాసిఉంది. తమన్నా గొప్ప నటి. చాలా బాగా డ్యాన్స్ చేస్తారు. ఒకవేళ ఈ పాట ఆమె చేసిఉంటే తన మ్యాజిక్‌తో మరింత అందాన్ని జోడించేవారు. అప్పుడు ఇంకా అదుతంగా ఉండేది. ఆమెను చూసి ఇండస్ట్రీలో ఎంతోమంది మహిళలుగర్వపడుతున్నారు. పరిశ్రమలోని హీరోయిన్స్ అందరూ ఒకరికొకరు సాయం చేసుకుంటూ ముందుకుపోవాలని నేను కోరుకుంటున్నా" అని క్రిస్టల్ డిసౌజా అన్నారు.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787